www.vishvambhara.com
తెలుగు దినపత్రిక
# విశ్వంభర
అక్షరం సాక్షిగా..
శుక్రవారం
04-04-2025
సంపుటి : 01 | సంచిక : 329 | పేజీలు : 13 | వెల : 5/-
తెలంగాణ / ఆంధ్రప్రదేశ్



డా॥ కాచం సత్యనారాయణ
CMD

## నగరవాసులను
# కరుణించిన వరుణుడు

- హైదరాబాద్‌లో పలు చోట్ల వర్షం
- పలు రహదారులు జలమయం
- అధికారులను అప్రమత్తం చేసిన సీఎం రేవంత్..


2

# రాజ్యసభ ముందుకు వక్ఫ్ బిల్లు..

- చర్చ చేపట్టిన ఎంపీలు
- ఎగువ సభలోనూ అధికార ఎన్డీయేకు స్వల్ప ఆధిక్యం
- బిల్లు గట్టెక్కడం లాంఛనమేనని వ్యక్తమవుతున్న అభిప్రాయాలు

**ఢిల్లీ:** సుదీర్ఘ చర్చ తర్వాత లోక్‌సభలో ఆమోదం పొందిన వివాదాస్పద వక్ఫ్ (సవరణ) బిల్లు.. ఇప్పుడు రాజ్యసభ ముందుకొచ్చింది. కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు గురువారం ఈ బిల్లు ను ఎగువ సభ లో ప్రవేశపెట్టారు. అనంతరం దీనిపై చర్చ ప్రారం-భించారు. మిగతా2లో...



## ఆస్తుల వెల్లడికి సుప్రీం జడ్జీలు ఓకే

- సుప్రీంకోర్టు న్యాయమూర్తులంతా ఏకగ్రీవ అంగీకారం
- ఇప్పటికే చీఫ్ జస్టిస్, 30మంది జడ్జీల ఆస్తుల డిక్లరేషన్ సమర్పణ
- త్వరలోనే సుప్రీంకోర్టు వెబ్‌సైట్‌లో పొందుపర్చే అవకాశం


2

## రామాయణ గాథలు
# థాయ్ ప్రజల జీవితాల్లో భాగం

- భారత్-థాయిలాండ్ మధ్య శతాబ్దాలుగా సంబంధాలు కొనసాగుతున్నాయి
- సాంస్కృతిక, ఆధ్యాత్మిక సంబంధాలతో బలమైన బంధం ఏర్పడింది
- బౌద్ధమతం వ్యాప్తి మన ప్రజలను అనుసంధానించింది
- అయుతయ నుంచి నలంద వరకు మేధావులు రాకపోకలు సాగించారు
- థాయ్‌లాండ్ పర్యటనలో మోడీ వ్యాఖ్యలు

2


# రైతును రాజును చేయడమే లక్ష్యం

- వరికి రూ.500 బోనస్ ఇచ్చిన రాష్ట్రం తెలంగాణ మాత్రమే
- 25లక్షల మంది రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేశాం
- గత పాలకులు వరివేస్తే ఉరే అన్నారు
- తెలంగాణ వరిధాన్యం విదేశాలకు ఎగుమతి చేస్తున్నాం
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

2





## తక్షణమే చర్యలు
# నిలుపుదల చేయాలి
## చట్టాన్ని ఎలా చేతిలోకి తీసుకుంటారు

- చెట్లు కొట్టేముందు సీఈసీ అనుమతి తీసుకున్నారా?
- ఒక్క రోజులో వంద ఎకరాల్లో చెట్లు కొట్టేయడం మామూలు విషయం కాదు
- మా ప్రశ్నలకు సీఎస్ సమాధానం చెప్పాలి
- తెలంగాణ ప్రభుత్వ తీరుపై అత్యున్నత న్యాయస్థానం ఆగ్రహం
- కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు
- తదుపరి విచారణ ఈనెల 16కు వాయిదా
- సుప్రీం తీర్పుతో హెచ్‌సీయూలో సంబురాలు..
- సుప్రీంకోర్టు ఆదేశాలను పాటిస్తాం: భట్టి విక్రమార్క
- సుప్రీం నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం : కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి
- కంచ గచ్చిబౌలి భూముల వివాదంలో మంత్రుల కమిటీ వేయాలని ప్రభుత్వం నిర్ణయం


**విశ్వంభర, తెలంగాణ బ్యూరో :**
కంచ గచ్చిబౌలిలోని భూముల వ్యవహారంలో ప్రభుత్వ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన సుప్రీంకోర్టు .. కీలక ఆదేశాలు జారీ చేసింది. తదుపరి ఉత్తర్వులు ఇచ్చేంత వరకు చర్యలు నిలిపివేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించింది. కంచ గచ్చిబౌలి భూముల అంశంపై సుప్రీంకోర్టులో గురువారం విచారణ జరిగింది. సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు గురువారం మధ్యాహ్నం తెలంగాణ హైకోర్టు రిజిస్ట్రార్ మధ్యంతర నివేదికను పంపారు. హైకోర్టు నివేదికను పరిశీలించిన జస్టిస్ గవాయ్ ధర్మాసనం.. చట్టాన్ని చేతుల్లోకి ఎలా తీసుకుంటారని ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ఇది చాలా తీవ్రమైన అంశమని పేర్కొంది. ఈ వ్యవహారానికి సంబంధించి వార్తా కథనాలను అమికస్ క్యూరీ.. జస్టిస్ గవాయ్ ధర్మాసనం ముందు మెన్షన్ చేసింది.

ఈ కేసులో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని అత్యున్నత న్యాయస్థానం ప్రతివాదిగా చేర్చింది. అత్యవసరంగా కార్యకలాపాలు చేపట్టాల్సిన అవసరమేంటని ప్రశ్నించింది. ఒకవేళ ఇది అటవీ ప్రాంతం కాకపోయినా, చెట్లు కొట్టే ముందు సీఈసీ అనుమతి తీసుకున్నారా అని నిలదీసింది. ఒక్క రోజులో వంద ఎకరాల్లో చెట్లు కొట్టేయడం మామూలు విషయం కాదని తెలిపింది. తమ ప్రశ్నలకు సీఎస్ సమాధానం చెప్పాలని సుప్రీం ఆదేశించింది. అఫిడవిట్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించిన సుప్రీం కోర్టు.. తదుపరి విచారణను ఈ నెల 16కి వాయిదా వేసింది.

ఇదే అంశంపై గురువారం ఉదయం అత్యున్నత న్యాయస్థానంలో విచారణ జరిగింది. మధ్యాహ్నం 3.30 గంటల్లోగా నివేదిక.. మిగతా2లో...


## మంత్రులు, ఎమ్మెల్యేలు
# 'పల్లె నిద్ర' చేయాలి

- నెలలో నాలుగురోజులపాటు ప్రజాప్రతినిధులు పాల్గొనాలి
- ప్రభుత్వం చేసిన మంచిని ప్రజలకు చెప్పాలి
- ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- సీఎం చంద్రబాబు దిశానిర్దేశం


2

## ప్రజల్లోనే ఉండాలి...ప్రజల పక్షాన
# పోరాడాలి

- మళ్లీ మనదే అధికారం
- ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవ్వండి..
- అందరూ గ్రోక్ వాడండి
- ఎప్పటికప్పుడు సాంకేతికంగా అప్‌డేట్ అవ్వాలి
- బిఆర్ఎస్ నేతలకు కేసీఆర్ దిశానిర్దేశం

2


## సచివాలయం ముట్టడికి వామపక్ష విద్యార్థి సంఘాల యత్నం..

- అడ్డుకున్న పోలీసులు

**విశ్వంభర, ఖైరతాబాద్:** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలం నిలిపివేయాలని, విద్యార్థులపై దాడులు, లాఠీచార్జీలు, అరెస్టులు ఆపాలని, ఉస్మానియా యూనివర్సిటీలో వీసీ ఇచ్చిన అప్రజాస్వామిక సర్క్యులర్‌ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాలు కదం తొక్కాయి. ఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ సంఘాల నాయకులు, కార్యకర్తలు ఒక్కసారిగా అమరవీరుల స్థూపం నుంచి సచివాలయం



వైపునకు భారీ ర్యాలీగా బయలుదేరారు. దీంతో పోలీసులు అడ్డుకునేందుకు ప్రయత్నించగా, వారిని తోసుకుంటూ సచివాలయం ముట్టడికి యత్నించగా, పోలీసులు, విద్యార్థుల మధ్య తీవ్ర తోపులాట జరిగింది. ఈ తోపులాటలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అశోక్ రెడ్డికి గాయాలయ్యాయి. అరెస్టు చేసిన విద్యార్థులను బేగంబజార్, కంచన్‌బాగ్, గోషామహల్, రాంగోపాల్‌పేట్ పోలీసు స్టేషన్లకు తరలించారు... మిగతా2లో...

# చెరువుల ఆక్రమణలను అరికట్టాలి

- లిఫ్ట్ ఇరిగేషన్ పనులను త్వరగా పూర్తి చేయాలి
- అర్హులైన వారికి వెంటనే రేషన్ కార్డులు జారీ చేయాలి
- సన్నబియ్యం పథకంపై ప్రజల్లో అవగాహన పెంచాలి
- అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లను అందించే విధంగా చర్యలు తీసుకోవాలి
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి


2



## రేషన్‌కార్డు ఉంటే ఆదాయ ధృవపత్రం అవసరం లేదు

- కుల ధ్రువీకరణ పత్రం 2016 తర్వాత ఉంటే చాలు
- బీసీ కార్పొరేషన్ ఎండీ మల్లయ్య బట్టు
- రాజీవ్ యువ వికాసంపై బీసీ కార్పొరేషన్ స్పష్టత

**విశ్వంభర, హైదరాబాద్:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా రూపొందించిన 'రాజీవ్ యువ వికాసం' పథకం దరఖాస్తులపై బీసీ కార్పొరేషన్ స్పష్టత ఇచ్చింది. ఈ పథకం పొందేందుకు రేషన్ కార్డు ఉంటే ఆదాయ ధ్రువపత్రం అవసరం లేదని బీసీ కార్పొరేషన్ ఎండీ మల్లయ్య బట్టు తెలిపారు. 2016 తర్వాత తీసుకున్న కుల ధ్రువీకరణ పత్రం ఉంటే చాలన్నారు. రాజీవ్ యువ వికాసం పథకానికి ఇప్పటి వరకు 7 లక్షల దరఖాస్తులు వచ్చినట్లు ఆయన తెలిపారు. అర్హులైన వారు దరఖాస్తులు నింపి మండల లేదా మున్సిపల్ కార్యాలయంలో ఇవ్వాలని కోరారు.



## సచివాలయం ముట్టడికి వామపక్ష విద్యార్థి సంఘాల యత్నం..

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు రజనీకాంత్, సహాయ కార్యదర్శులు ప్రశాంత్, అశోక్ రెడ్డి, పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు శ్రీకాంత్, మహేశ్, ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మణికంఠ మాట్లాడుతూ.. కాంగ్రెస్ కార్పొరేట్ వ్యవస్థలకు కొమ్ముకాస్తుందన్నారు. అందులో భాగంగానే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూములను వారికి కట్టబెట్టే కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. కంచ గచ్చిబౌలిలో అర్ధరాత్రి బుల్డోజర్లతో చెట్లను నరికివేస్తోందని, ఫలితంగా ఎన్నో వన్యప్రాణులు మరణిస్తున్నాయన్నారు. జేసీబీలు, బుల్డోజర్లను అడ్డుకుంటున్న విద్యార్థులపై అమానుషంగా లాఠీ చార్జీలు చేస్తున్నారని, అక్రమంగా అరెస్టులు చేస్తున్నారని అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీలో వీసీ చర్యలు దారుణమని, విద్యార్థులకు చదువులు చెప్పే విశ్వవిద్యాలయాలను పోలీసుల చేత నిర్బంధించడం అప్రజాస్వామికమన్నారు. తక్షణమే వీసీ జారీ చేసిన సర్క్యులర్‌ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. హెచ్‌సీయూలో ప్రభుత్వ దమనకాండ ఆపకపోతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు లెనిన్, తారాసింగ్, లిఖిత్, ఎఐఎస్ఎఫ్ నాయకులు గ్యార నరేశ్, చైతన్య, పీడీఎస్‌యూ విజృంభన నాయకులు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## నగరవాసులను కరుణించిన వరుణుడు

**విశ్వంభర, హైదరాబాద్ :** గత కొన్ని రోజులుగా ఉక్కపోతతో ఇబ్బంది పడుతున్న హైదరాబాద్ నగరవాసులను వరుణుడు పలకరించాడు. హైదరాబాద్‌లోని పలు ప్రాంతాలో వర్షం కురిసింది. దీంతో నగర వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. హిమయత్‌నగర్, కోఠి, అమీర్‌పేట, బోరబండ, జూబ్లీహిల్స్, ఎల్బీనగర్, హయత్‌నగర్, మేడ్చల్, విద్యానగర్, కోఠి, అబిడ్స్ తదితర ప్రాంతాల్లో ఓ మోస్తరు వర్షం కురిసింది. పలు చోట్ల ట్రాఫిక్ జామ్ అయ్యింది. ఖైరతాబాద్‌లోని మెర్క్యురీ హోటల్ వద్ద ఓ కారుపై చెట్టు కూలింది. ఈ ఘటనలో ఇద్దరు మహిళలు సురక్షితంగా బయటపడ్డారు.

**పలు రహదారులు జలమయం**

అకాల వర్షంతో హైదరాబాద్ మహానగరంలోని పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. రాష్ట్ర సచివాలయం ముందుభాగం చెరువును తలపిస్తోంది. ఛార్మినార్‌లోని ఓ మీనార్‌పై నుంచి కొంత మట్టి కిందపడింది. ఈ ఘటనలో ఎలాంటి నష్టం వాటిల్లలేదు. వివిధ చోట్ల రోడ్లపై వర్షపు నీరు ప్రవహిస్తోంది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మలక్‌పేట వంతెన వద్ద వరదనీరు నిలిచిపోయింది. రాజ్ భవన్ రోడ్డుపై వరద నీరు ప్రవహిస్తుండటంతో ట్రాఫిక్ నిలిచిపోయింది. తెలుగుతల్లి ఫ్లైఓవర్ కింద భారీగా నీరు చేరింది. పలుచోట్లు చెట్లు కూలిపోయాయి. స్తంభాలు ఒరిగిపోయాయి. ఖైరతాబాద్ పంజాగుట్ట మధ్య వాహనాల రాకపోకు నిలిచిపోయాయి.

నారాయణ్‌పూర్‌లో 9.7 సెం.మీ వర్షం

యాదాద్రి జిల్లా నారాయణపూర్‌లో అత్యధికంగా 9.7 సెం.మీల వర్షం కురిింది. హైదరాబాద్‌లోని హిమాయత్‌నగర్‌లో 8.8 సెం.మీ, సరూర్‌నగర్‌లో 8.7 సెం.మీ వర్షం కురిసినట్లు అధికారులు వెల్లడించారు.

**అధికారులను అప్రమత్తం చేసిన సీఎం రేవంత్..**

నగరంలోని పలు ప్రాంతాల్లో భారీగా వర్షం కురుస్తున్న నేపథ్యంలో అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి (Revanth Reddy) అప్రమత్తం చేశారు. భారీ వర్షాలు కురుస్తున్న ప్రాంతాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రజలు ఇబ్బంది పడకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రోడ్లపై నీరు నిలవకుండా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని కోరారు. విద్యుత్ సరఫరా నిలిచిపోతే వెంటనే పునరుద్ధరించాలని, ట్రాఫిక్ సమస్యను త్వరగా క్లియర్ చేయాలని అన్నారు. జిల్లాల్లోనూ అధికారులు, కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలన్నారు.

## రైతును రాజును చేయడమే లక్ష్యం

**విశ్వంభర, కూసుమంచి :** దేశ చరిత్రలోనే వరికి క్వింటాకు రూ.500 లు బోనస్ ఇచ్చిన, ఇస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం నాయకన్ గూడెం గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభ కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్ఎస్ పాలనపై విసుగు చెందిన జనం మార్పు కావాలని కోరి ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నారని, ఇందిరమ్మ రాజ్యంలో రైతును రాజును చేయడమే ప్రధాన అజెండాగా పని చేస్తున్నామని అన్నారు. అందులో భాగంగానే రాష్ట్ర వ్యాప్తంగా 25లక్షల 65వేల మంది రైతులకు రెండు లక్షల లోపు రుణమాఫీ చేశామన్నారు.అంతే కాకుండా రైతులకు వరికి గిట్టుబాటు ధర కల్పించడమే కాకుండా క్వింటాకు రూ. 5వందలు బోనస్ అందిస్తున్నామని తెలియజేశారు. గత పాలకులు వరి వేస్తే ఉరే అని అన్నారని, రెండవ పంటగా వరి వేయనీయ లేదని గుర్తు చేశారు. ప్రస్తుతం ప్రజాపాలన అధికారంలోకి వచ్చిన తరువాత తెలంగాణ రైతులు పండిస్తున్న వరి ధాన్యం విదేశాలకు ఎగుమతి చేస్తున్నామని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు రూ.5400 కోట్లు రైతు భరోసా నిధులు అందించామని, రైతులంతా పెట్టుబడి సాయం అందుకున్నారని తెలిపారు. మిగతా రావాల్సిన రైతులు కూడా ఆందోళన చెందనవసరం లేదని, రెచ్చగొట్టే నాయకుల మాటలను నమ్మకుండా విశ్వాసంతో ఉండాలని త్వరలోనే అందరికీ అందుతాయని తెలిపారు. మొన్న వానాకాలంలో పండిన వరి పంట గతంలో ఎప్పుడూ పండలేదని 1లక్ష 53 వేల టన్నుల ఉత్పత్తి వచ్చిందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటు ఒకవేళ లేటైనా ధాన్యం దళారులకు అమ్మి మోసపోవద్దని, రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. అనంతరం నాయకన్ గూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన గంగమ్మ తల్లి ఆలయాన్ని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు. ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు ఈ సందర్భంగా మంత్రి పొంగులేటిని ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించారు. ఆలయ అభివృద్ధికి రూ. 50వేలను విరాళంగా అందించారు. అనంతరం ఇటీవల మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముదిరెడ్డి గోపాల్ రెడ్డి కుటుంబాన్ని మంత్రి పొంగులేటి పరామర్శించి ఓదార్చారు.

# తక్షణమే చర్యలు నిలుపుదల చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

అందించాలని ఆదేశించింది. 30 ఏళ్లుగా ఆ భూమి వివాదంలో ఉందని ప్రభుత్వ తరఫు న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. అటవీ భూమి అని ఆధారాలు లేవని కోర్టుకు తెలిపారు. తాజాగా మరోసారి ఇరువైపు వాదనలు విన్న ధర్మాసనం ప్రభుత్వ చర్యలు అన్నీ నిలుపుదల చేయాలని ఆదేశించింది.

హెచ్‌సీయూలో సంబరాలు.. వర్షంలో పాటలు పాడుతూ చిందులేసిన విద్యార్థులు!

సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలపై హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీవిద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఇన్ని రోజులు విద్యార్థులు చేసిన నిరసనలకు అనుకూలంగా సుప్రీం తీర్పు ఇవ్వడంతో హెచ్‌సీయూలో సంబరాలు హోరెత్తాయి.విద్యార్థులంతా వర్షంలోనే పాటలు పాడుతూ, డాన్స్ లు వేస్తు సంబరాలు చేసుకున్నారు. సుప్రీం ఆదేశాలతో బీఆర్ఎస్ నేతలుసైతం సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ.. 'ఇది విద్యార్థుల విజయం' అంటూ పోస్టులు పెడుతున్నారు. ఈ నేపథ్యంలో పర్యావరణాన్ని, జీవవైవిధ్యాన్ని కాపాడుకునేందుకు పోరాటం కొనసాగిస్తామని హెచ్‌సీయూ విద్యార్థులు తేల్చి చెబుతున్నారు.

సుప్రీంకోర్టు ఆదేశాలను పాటిస్తాం: భట్టి విక్రమార్క

కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను పాటిస్తామని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. న్యాయస్థానాలపై తమకు పూర్తి



విశ్వాసం ఉందని.. న్యాయం తప్పకుండా గెలుస్తుందన్నారు. సుప్రీంకోర్టు అడిగిన సమాచారాన్ని గడువులోగా పంపిస్తామన్నారు. విద్యార్థుల పట్ల కఠినంగా వ్యవహరించవద్దని సైబరాబాద్ కమిషనర్, ఇంటెలిజెన్స్ అదనపు డీజీని ఆదేశించినట్లు భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు.

సుప్రీంకోర్టు నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి..

కంచ గచ్చిబౌలి భూమిలో పర్యావరణ విధ్వంసంపై 'స్టే' విధిస్తూ సుప్రీంకోర్టు తీసుకున్న నిర్ణయంపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి స్పందిచారు. 400 ఎకరాల్లో పర్యావరణం, జీవవైవిధ్యతను కాపాడాలంటూ అన్నివర్గాల నుంచి వస్తున్న ఆందోళనలను సుప్రీంకోర్టు పరిగణనలోకి తీసుకుందని ఆయన తెలిపారు. ఈ అంశాన్ని సుమోటోగా స్వీకరించి, ఘటనా స్థలాన్ని పరిశీలించి వెంటనే నివేదిక ఇవ్వాలని తెలంగాణ హైకోర్టు రిజిస్ట్రార్‌ను సైతం ఆదేశించిందని పేర్కొన్నారు. హైకోర్టు రిజిస్ట్రార్ ఇచ్చిన నివేదికలోని కీలక అంశాలను పరిగణనలోకి తీసుకుని వెంటనే ఈ భూముల్లో చెట్ల నరికివేతను ఆపేయాలని సుప్రీంకోర్టు ఆదేశించిందని తెలిపారు. ప్రభుత్వం నెలరోజుల్లో ఓ నిపుణుల కమిటీని ఏర్పాటుచేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించినట్లు పేర్కొన్నారు. 6 నెలల్లో కమిటీ నివేదిక ఇవ్వాలని చెప్పిందని, సుప్రీంకోర్టు నిర్ణయం.. విద్యార్థులు చేస్తున్న పోరాటానికి ప్రతిఫలం దక్కినట్లుగా భావిస్తున్నామని తెలిపారు. సుప్రీంకోర్టు అటవీసంపద విధ్వంసాన్ని సుమోటోగా తీసుకున్నప్పటికీ.. రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకుండా ఉదయం నుంచి చెట్ల నరికివేతను కొనసాగించడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం తమ ఆలోచనను మార్చుకుని.. వ్యక్తిగత అహాన్ని పక్కన పెట్టి.. సుప్రీంకోర్టు ఆదేశాలను అమలు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డికి సూచించారు. పర్యావరణాన్ని, జీవవైవిధ్యాన్ని కాపాడుకునే ప్రయత్నంలో భాగంగా అరెస్టు చేసిన విద్యార్థులను, బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

కంచ గచ్చిబౌలి భూముల వివాదం..
ప్రభుత్వం కీలక నిర్ణయం..

కంచ గచ్చిబౌలి భూముల వివాదం నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ అంశంపై మంత్రుల కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుంది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈ కమిటీలో సభ్యులుగా ఉంటారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ) విద్యార్థులు, ప్రజాసంఘాలతో ఈ కమిటీ సంప్రదింపులు జరపనుంది.

## రామాయణ గాథలు థాయ్ ప్రజల జీవితాల్లో భాగం

**విశ్వంభర, నేషనల్ బ్యూరో :** బిమ్‌స్టెక్ సదస్సులో భాగంగా ప్రధాని మోడీ థాయ్‌లాండ్‌లో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ఆ దేశ ప్రధాని పేటోంగ్‌టార్న్ షినవత్రాతో భేటీ అయ్యారు. థాయ్ ప్రజల జీవితాల్లో రామాయణ ఇతిహాసంలోని గాథలు భాగమని మోడీ అన్నారు.

దక్షిణాసియా, ఆగ్నేయాసియా ప్రాంతాలకు చెందిన 7 దేశాల సమాగమం అయిన బంగాళాఖాత ప్రాంత బహుళ రంగ, సాంకేతిక, ఆర్థిక సహకార (బిమ్‌స్టెక్) సదస్సు కోసం రెండు రోజుల పాటు గురువారం మోడీ థాయ్‌లాండ్ వెళ్లారు. ప్రధానుల భేటీ అనంతరం మోడీ మాట్లాడుతూ.. "భారత్ థాయిలాండ్ మధ్య శతాబ్దాలుగా సంబంధాలు కొనసాగుతున్నాయి. సాంస్కృతిక, ఆధ్యాత్మిక సంబంధాలతో బలమైన బంధం ఏర్పడింది. బౌద్ధమతం వ్యాప్తి మన ప్రజలను అనుసంధానించింది. అయుతయ నుంచి నలంద వరకు మేధావులు రాకపోకలు సాగించారు. రామాయణ గాథలు థాయ్ ప్రజల జీవితాల్లో ఒక భాగమయ్యాయి. సంస్కృతం, పాళీ భాషల ప్రభావం నేటికీ ఇరువురి సంప్రదాయాల్లో ప్రతిబింబిస్తుంది. నా పర్యటన సందర్భంగా 18వ శతాబ్దపు రామాయణ కుడ్య చిత్రాల ఆధారంగా ఒక స్మారక స్టాంపును విడుదల చేసిన థాయ్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను" అని హర్షం వ్యక్తంచేశారు.



భారత్ యాక్ట్ ఈస్ట్ పాలసీ, ఇండోపసిఫిక్ విజన్‌లో థాయ్‌లాండ్‌ది కీలక పాత్ర అని మోడీ అన్నారు. తమ రెండు దేశాలు అభివృద్ధి వాదాన్ని సమర్థిస్తాయని, విస్తరణ వాదాన్ని కాదని చైనాను ఉద్దేశించి పరోక్ష వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుత సంబంధాలను వ్యూహాత్మక భాగస్వామ్య స్థాయికి పెంచాలని నిర్ణయించుకున్నామని చెప్పారు. ఇటీవల సంభవించిన భూకంపంలో మృతి చెందిన వారికి భారత్ తరఫున సంతాపం తెలియజేశారు. ఈ సాయంత్రం ఆయన బిమ్‌స్టెక్ సదస్సులో పాల్గొంటారు. ఈ సదస్సులో భారత్‌తోపాటు థాయ్‌లాండ్, బంగ్లాదేశ్, శ్రీలంక, నేపాల్, మయన్మార్, భూటాన్ దేశాల అధినేతలు పాల్గొననున్నారు. బ్యాంకాక్ పర్యటనలో భాగంగా మోదీ పదవ 'రామ'గా కూడా ప్రసిద్ధుడైన థాయ్ రాజు మహా వజిరలాంగ్‌కోమ్‌ను కలుస్తారు.

## ప్రజల్లోనే ఉండాలి...ప్రజల పక్షాన పోరాడాలి

**విశ్వంభర, ఎర్రవల్లి :** పార్టీ నేతలు, కార్యకర్తలు అందరూ గ్రోక్‌ను వాడాలని.. టెక్నాలజీని వినియోగించుకోవాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సూచించారు. ఎప్పటికప్పుడు సాంకేతికంగా అప్‌డేట్ అవ్వాలన్నారు. గ్రోక్‌లో ఎలాంటి సమాచారం అయినా దొరుకుతుందని చెప్పారు. బీఆర్ఎస్ రజతోత్సవ కార్యక్రమాల నేపథ్యంలో గురువారం పార్టీ అధినేత కేసీఆర్ ఎర్రవెల్లి నివాసంలో కరీంనగర్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం అయ్యారు. ఈ నెల 27న వరంగల్‌లో నిర్వహించనున్న బహిరంగ సభ, పార్టీ రజతోత్సవ కార్యక్రమాలపై సమావేశంలో చర్చించారు. పలు అంశాలపై రెండు జిల్లాల ముఖ్య నాయకులకు దిశానిర్దేశం చేశారు. ప్రజల్లోనే ఉండాలని.. ప్రజల పక్షాన పోరాడాలని సూచించారు.

మళ్లీ మనదే అధికారం..

రాష్ట్రంలో మళ్లీ మనదే అధికారమని.. అందులో ఎలాంటి అనుమానాలు అక్కర్లేదని కేసీఆర్ చెప్పారు. ఉత్తర తెలంగాణలో కొన్నిచోట్ల మాత్రమే బీఆర్ఎస్, బీజేపీ మధ్య పోటాపోటీ ఉంటుందని.. కాంగ్రెస్ ఏ కోశాన కూడా పోటీలో ఉండదని అన్నారు. అన్ని నియోజకవర్గాలు సైతం బలంగా ఉన్నాయని.. అందరం బ్రహ్మాండంగా గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. వార్ వన్ సైడ్ ఉండక తప్పదన్నారు. దేశంలో స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఏ ప్రభుత్వం కూడా ఇంతటి వ్యతిరేకతను మూటగట్టుకోలేదని.. ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి అంతటి వ్యతిరేకత వచ్చిందని చెప్పారు. 15 నెలల కాలంలోనే మళ్లీ బీఆర్ఎస్ రావాలని కోరుకుంటున్నారని తెలిపారు. త్వరలోనే రాష్ట్రంలో ఉపఎన్నికలు వస్తాయని.. అన్నింటా మన పార్టీ అభ్యర్థులే గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. అలాగే.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కూడా ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదన్నారు. 11 నెలల కాలంలోని బీజేపీ వైఫల్యాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. మోడీ వల్ల దేశవ్యాప్తంగా రైతులు చనిపోయారని.. చివరకు ప్రధాని క్షమాపణలు చెప్పుకునే పరిస్థితి వచ్చిందన్నారు. హెచ్‌సీయూలో జంతువులే లేవని రాష్ట్ర ప్రభుత్వం అంటున్నదని.. అక్కడ అన్ని రకాల జంతువులు ఉన్నాయని కేసీఆర్ చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో హరితహారం చేపట్టామని తెలిపారు. తాము సైతం పర్యావరణాన్ని కాపాడుతామని చెప్పి ఈ ప్రభుత్వం విధ్వంసం సృష్టిస్తున్నదని చెప్పారు. మొత్తంగా పాలనలో కేంద్రంలోని బీజేపీ సర్కార్, రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కార్ ఫెయిల్ అయ్యాయని అన్నారు.

ఉమ్మడి కరీంనగర్‌కు 1,75,000 జనం టార్గెట్..

చరిత్రలో కనీవిని ఎరుగని రీతిలో బీఆర్ఎస్ రజతోత్సవ సభను నిర్వహించాలని.. సభకు భారీ ఎత్తున ప్రజలను తరలించి సక్సెస్ చేయాలని కేసీఆర్ సూచించారు. ఇందులో భాగంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి 1,75,000 వేల మందిని తీసుకురావాలని ఆదేశించారు. అలాగే.. ఉమ్మడి ఆదిలాబాద్ నుంచి 35వేలకు తగ్గకుండా తరలించాలన్నారు. దేశంలో ఇప్పటివరకు ఏ పార్టీ నిర్వహించని విధంగా ఈ సభ ఉండబోతున్నదని, ఈ సభతో బీఆర్ఎస్ సత్తా చాటుదామని అన్నారు. సభ మీద విపరీతమైన ప్రచారం కల్పించాలని.. గ్రామగ్రామాల వాల్ రైటింగ్స్ రాయించాలని సూచించారు. చలో వరంగల్ పేరిట.. తెలంగాణ నినాదాలతో కూడిన రైటింగ్స్ ఏర్పాటు చేయాలన్నారు. కార్యకర్తలు పెద్దఎత్తున తరలిరావాలన్నారు. రజతోత్సవం సంబరాలు అంబరాన్ని తాకేలా ఉండాలని సూచించారు.

నియోజకవర్గాల వారీగా శిక్షణ తరగతులు..

బీఆర్ఎస్ బహిరంగ సభ కార్యక్రమం ముగిసిన వెంటనే నియోజకవర్గాల వారీగా శిక్షణ తరగతులు నిర్వహిస్తామని కేసీఆర్ స్పష్టం చేశారు. ప్రత్యేక నిపుణులతో ఈ శిక్షణ తరగతులు ఉంటాయని చెప్పారు. అలాగే.. రాష్ట్ర, జిల్లా స్థాయిలో కమిటీలు సైతం ఏర్పాటు చేస్తామన్నారు. అందులోభాగంగానే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున సభ్యత్వ నమోదు చేపట్టాలన్నారు. ఇప్పటికే సభ్యత్వ నమోదు కార్యక్రమం కొనసాగుతూనే ఉన్నదని.. సభ తర్వాత కమిటీలను ఫైనల్ చేసుకుందామని సూచించారు. ఈ సమావేశంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ ఎంపీలు బోయినపల్లి వినోద్‌కుమార్, జోగినపల్లి సంతోష్‌కుమార్, ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, ఎమ్మెల్యేలు డా.కల్వకుంట్ల సంజయ్, పాడి కౌశిక్‌రెడ్డి, అనిల్ జాదవ్, కోవా లక్ష్మి, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, పార్టీ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ఎమ్మెల్సీ ఎల్.రమణ, పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు, సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, జోగు రామన్న (ఆదిలాబాద్), బాల్క సుమన్ (మంచిర్యాల), మాజీ ఎమ్మెల్యేలు వొడితెల సతీష్ కుమార్, రసమయి బాలకిషన్, సుంకె రవిశంకర్, దాసరి మనోహర్ రెడ్డి, కోరుకంటి చందర్, పుట్టా మధు, కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, నడిపెల్లి దివాకర్‌రావు, దుర్గం చిన్నయ్య, పార్టీ రాష్ట్ర నాయకులు కల్వకుంట్ల వంశీధర్‌రావు, పార్టీ జిల్లాల నాయకులు దావ వసంత, చల్మెడ లక్ష్మీనరసింహారావు, జాన్సన్ నాయక్, రామకృష్ణారెడ్డి, రమాదేవి, కిరణ్ కొమ్మెర, విలాస్, శ్యామ్ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రులు, ఎమ్మెల్యేలు 'పల్లె నిద్ర' చేయాలి

**విశ్వంభర, అమరావతి:** ఏపీ క్యాబినెట్ భేటీ అనంతరం మంత్రులతో సీఎం చంద్రబాబు సుదీర్ఘంగా మాట్లాడారు. మంత్రులు, ఎమ్మెల్యేలు గ్రామాల్లో 'పల్లె నిద్ర' చేయాలని దిశానిర్దేశం చేశారు. నెలలో నాలుగురోజులపాటు ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఆదేశించారు. ప్రభుత్వం చేసిన మంచిని ప్రజలకు చెప్పాలన్నారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో నాలుగో వంతు కూడా పొరుగు రాష్ట్రాల్లో అమలు కావడం లేదని చెప్పారు. ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సీఎం సూచించారు. మరోవైపు రుషికొండ ప్యాలెస్‌పై మంత్రులతో సీఎం చర్చించారు. జగన్ హయాంలో నిర్మించిన భవనాలను ఏం చేయాలన్నదానిపై చర్చించారు. మొదట మంత్రులంతా ఆ ప్యాలెస్‌ను సందర్శించాలన్నారు. ఆ తర్వాత ఏం చేద్దామనే అంశంపై అభిప్రాయాలు చెప్పాలని మంత్రులకు చంద్రబాబు సూచించారు. పాస్టర్ ప్రవీణ్ మృతిని వ్యవహారంలో ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేలా వైకాపా వ్యవహరిస్తోందని సీఎం మండిపడ్డారు. సీసీ కెమెరాల్లో ఒక్కో అంశం బయటకు వస్తోందని చెప్పారు. "ప్రవీణ్ మృతి కేసు ఛేదనలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. అప్రమత్తంగా లేకుంటే బాబాయ్ గొడ్డలి, కోడికత్తి తరహాలో అన్నీ మనపైనే వేస్తారు. చేసిన మంచి చెప్పుకోవడానికి ఇబ్బందులు పడుతుంటే.. లేని నిందలు వేసేందుకు కుట్ర చేస్తున్నారు. సోషల్ మీడియా పోస్టులను వక్రీకరించి చెడు సందేశాలు వ్యాప్తి చేస్తున్నారు. అన్నింటిపై అప్రమత్తంగా ఉంటూ కుట్రలను తిప్పికొడతాం" అని చంద్రబాబు పేర్కొన్నారు.

## రాజ్యసభ ముందుకు వక్ఫ్ బిల్లు

(మొదటి పేజీ తరువాయి)

ఈ బిల్లుపై బుధవారం లోక్‌సభలో 14 గంటలకు పైగా చర్చ జరిగింది. విపక్షాల ఆరోపణలు, అధికారపక్షం కౌంటర్లతో సభ వాడీవేడిగా సాగింది. అనంతరం ఓటింగ్ ప్రక్రియ నిర్వహించగా. బిల్లుకు అనుకూలంగా 288 మంది, వ్యతిరేకంగా 232 మంది సభ్యులు ఓటు వేశారు. 56 ఓట్ల తేడాతో ప్రతిపక్షాల అభ్యంతరాలు వీగిపోయాయి. రాజ్యసభలోనూ దీనిపై చర్చ కోసం 8 గంటలు కేటాయించారు. అవసరమైతే సమయాన్ని పెంచనున్నారు. అనంతరం ఓటింగ్ చేపడతారు. ఎగువ సభలోనూ అధికార ఎన్డీయేకు స్వల్ప ఆధిక్యం ఉండటంతో బిల్లు గట్టెక్కడం లాంఛనమే అనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఉభయ సభల్లో ఆమోదం పొందిన అనంతరం రాష్ట్రపతి సంతకంతో ఇది చట్టంగా మారనుంది.వక్ఫ్ పాలకవర్గాల్లో మరింత పారదర్శకత, జవాబుదారీతనం పెంచుతూ పాలనలో మహిళల భాగస్వామ్యం తప్పనిసరి చేసేలా ఈ కొత్త బిల్లును కేంద్రం తీసుకొచ్చింది. ఈమేరకు 1995 నాటి వక్ఫ్ చట్టంలో దాదాపు 40 సవరణలు చోటుచేసుకోనున్నాయి. ముస్లిం సమాజం నుంచి వస్తున్న డిమాండ్ల మేరకే ఈ మార్పులు చేస్తున్నట్లు ప్రభుత్వ వర్గాలు చెప్పాయి. ఈ బిల్లును గతేడాది ఆగస్టులోనే కేంద్రం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. అప్పుడు దీనిపై విపక్షాల నుంచి పెద్దఎత్తున వ్యతిరేకత రావడంతో దీనిని సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) పరిశీలనకు పంపింది. ఈ కమిటీ పలు ప్రతిపాదనలతో బిల్లుకు ఆమోదం తెలిపింది.

## ఆస్తుల వెల్లడికి సుప్రీం జడ్జీలు ఓకే

**ఢిల్లీ:** న్యాయమూర్తుల ఆస్తులకు సంబంధించిన సర్వోన్నత న్యాయస్థానం కీలక చర్యలు చేపట్టింది. సుప్రీంకోర్టు జడ్జీలు తమ ఆస్తులను బహిర్గతం చేసేలా నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఇటీవల జరిగిన ఫుల్ కోర్టు సమావేశంలో



ఈ ప్రతిపాదనకు న్యాయమూర్తులంతా ఏకగ్రీవంగా అంగీకరించారు. ఇటీవల న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ నివాసంలో నోట్ల కట్టల వివాదం నేపథ్యంలో తాజా పరిణామాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.ఏప్రిల్ 1వ తేదీన సుప్రీంకోర్టు న్యాయమూర్తులంతా సమావేశమయ్యారు. అందులో తమ ఆస్తులకు సంబంధించిన వివరాలను కోర్టు వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసేందుకు వారంతా సుముఖత వ్యక్తం చేశారు. ఇప్పటికే ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా సహా 30 మంది జడ్జీలు తమ ఆస్తులకు సంబంధించి డిక్లరేషన్లను సమర్పించారు. వీటిని త్వరలోనే సుప్రీంకోర్టు వెబ్‌సైట్‌లో పొందుపర్చనున్నారు. అయితే ఇదంతా స్వచ్ఛందంగా జరుగుతున్న ప్రక్రియేనని సుప్రీంకోర్టు వెబ్‌సైట్ వెల్లడించింది.ప్రస్తుతం ఉన్న నిబంధనల ప్రకారం.. సుప్రీంకోర్టు జడ్జీలు ప్రమాణస్వీకారం చేయగానే తమ ఆస్తుల వివరాలను ప్రధాన న్యాయమూర్తికి సమర్పించాలని ఉంటుంది. అయితే, వాటిని బహిర్గతం చేయాలన్న తప్పనిసరి నిబంధనేదీ లేదు. సుప్రీం వెబ్‌సైట్‌లో న్యాయమూర్తుల ఆస్తుల డిక్లరేషన్ల కోసం ఇప్పటికే ఓ సెక్షన్ ఉంది. కానీ, గత కొన్నేళ్లుగా అందులో ఎలాంటి అప్‌డేట్స్ లేవు. తాజా నిర్ణయంతో త్వరలోనే సుప్రీం న్యాయమూర్తుల ఆస్తుల వివరాలు బహిర్గతం కానున్నాయి.ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తిగా పనిచేసిన జస్టిస్ యశ్వంత్‌వర్మ అధికారిక నివాసంలో భారీఎత్తున నోట్ల కట్టలు బయటపడినట్లు వచ్చిన వార్తలు సంచలనం సృష్టించాయి. న్యాయమూర్తి అధికారిక నివాసంలో అగ్నిప్రమాదం జరగడంతో.. ఆర్పేందుకు వెళ్లిన సిబ్బందికి అనుకోకుండా అక్కడ భారీగా నోట్ల కట్టలు దర్శనమిచ్చాయి. ఇది వివాదాస్పదం కావడంతో కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. జస్టిస్ వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేస్తూ కేంద్ర న్యాయ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. మరోవైపు, ఈ వ్యవహారంపై విచారణకు సుప్రీంకోర్టు కమిటీ ఏర్పాటుచేసింది.

# చెరువుల ఆక్రమణలను అరికట్టాలి : మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**విశ్వంభర, హైదరాబాద్ :** చెరువుల ఆక్రమణలను అరికట్టాలని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులకు ఆదేశించారు. లిఫ్ట్ ఇరిగేషన్ పనులను త్వరగా పూర్తి చేసి రైతుల భూములకు నీరు అందించి సాగుకు యోగ్యంగా మార్చాలని పేర్కొన్నారు. అభివృద్ధి పనుల విషయంలో అధికారులు జాప్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు. గురువారం హైదరాబాద్ లోని జల సౌధాన్ లో కోదాడ, హుజూర్ నగర్ నియోజకవర్గాల అభివృద్ధి పనులపై కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతితో కలిసి వివిధ శాఖల ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కోదాడ, హుజూర్ నగర్ నియోజకవర్గాల్లోని ఇరిగేషన్, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్, ఆర్టీసీ, ఆర్‌డబ్ల్యూఎస్, విద్యుత్తు, హౌసింగ్, మున్సిపాలిటీ శాఖలకు సంబంధించి పనులపై ఆయన సమీక్షించారు. హుజూర్ నగర్ నియోజకవర్గంలోని ముక్త్యాల్ కెనాల్ బ్రాంచ్, జహీర్ జాన్ పహాడ్, బెట్టతండా, నక్కగూడెం లిఫ్టులు, కోదాడ నియోజకవర్గంలోని రాజీవ్ గాంధీ, రెడ్లకుంట, ఆర్9 లిఫ్ట్ ఇరిగేషన్ పనులు జరుగుతున్న తీరును చర్చించారు. లిఫ్ట్ ఇరిగేషన్ పనులు చేపట్టాలంటే ఈ మూడు నెలలే సరైన సమయమని అన్నారు. రైతులంతా తాము పండించిన పంటను కోసుకోగా భూములన్నీ ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఇప్పుడు పనులకు ఎలాంటి ఆటంకాలు ఉండవని సూచించారు. లిఫ్ట్ నిర్మాణం పనులు ఇప్పటికే చాలా ఆలస్యమైందని, భూ సేకరణ పూర్తి కాకపోవడంతో పనులు ఆలస్యమైతున్నాయని కాంట్రాక్టర్లు మంత్రి ఉత్తమ్ దృష్టికి తీసుకువచ్చారు. లిఫ్ట్ కు సంబంధించిన పైపులు వెళ్లే భూములలో ఎప్పుడో భూసేకరణ చేశామని, కేవలం రైతులకు నష్టపరిహారం చెల్లించడమే ఉందని, రైతులు మాత్రం పైప్ లైన్ వేసుకునేందుకు అనుమతిచ్చారని ఆర్డీఓలు మంత్రికి వివరించారు. శాశ్వతంగా నిలిచిపోయేలా లిఫ్ట్ చెక్ డ్యాం నిర్మాణాలు చేపట్టాలని, గతంలో కట్టిన చెక్ డ్యాంలు కొట్టుకుపోయాయని అన్నారు. అలాగే కొన్ని ఎన్ఎస్పీ కాలువ బ్రిడ్జిలు కూలిపోయే దశలో ఉన్నాయని, వాటికి వెంటనే ఎస్టిమేషన్ వేసి ప్రపోజల్ అందిస్తే అనుమతులు మంజూరు చేస్తామన్నారు. పంచాయతీరాజ్, ఆర్&బీ రోడ్లు ఇరుకుగా ఉన్నాయని, గతంలో ఆ రోడ్డు వెంట ఉన్న రైతులు ఆక్రమించారని, రోడ్డు విస్తీర్ణం ఎంతవరకు ఉందో అంతవరకు రోడ్డు వేయాలన్నారు. కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాలలో చెరువులను ఆక్రమించారని, వాటిని వెంటనే గుర్తించి స్వాధీనం చేసుకోవాలని కలెక్టర్ లకు ఆదేశించారు. మేళ్లచెరువు ఎన్ఎస్పీ కాలువపై ఉన్న మూడు బ్రిడ్జిలు కూలిపోయే ప్రమాదం ఉందని, వెంటనే వాటికి ఎస్టిమేషన్ వేసి పంపించాలని ఇరిగేషన్ ఈఈకి మంత్రి ఆదేశించారు. మూసీ నదిపై లిఫ్ట్ ఏర్పాటు చేయాలని స్థానిక నాయకులు మంత్రి దృష్టికి తీసుకువెళ్లగా దానిని పరిశీలించాలని ఇరిగేషన్ అధికారులకు ఆదేశించారు. రైతులకు మేలు జరిగే ప్రాంతాలను గుర్తించి లిఫ్టులు వేసి పైపులైన్ ద్వారా రైతులకు నీరు అందించాలని సూచించారు. కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో నిర్మించాల్సిన వ్యవసాయ కళాశాల, జవహర్ నవోదయ విద్యాలయాల కోసం తగిన స్థలాలను గుర్తించాలన్నారు. వ్యవసాయ కళాశాల కోసం 100 ఎకరాలు, నవోదయ విద్యాలయం కోసం 25 ఎకరాలు అవసరమని తెలిపారు. ఈ రెండు ప్రాజెక్టులు ప్రతిష్టాత్మకమైనవిగా పేర్కొంటూ, ప్రభుత్వ భూమి, సాగునీటి శాఖ భూమి లేదా ఇతర అనుకూల భూములను వారం రోజుల్లో గుర్తించాలని అధికారులను ఆదేశించారు. అలాగే ప్రతి రేషన్ కార్డుదారుడికి ఉచితంగా 6 కిలోల సన్న బియ్యం అందజేస్తున్నందున దీనిపై ప్రజల్లో అవగాహన పెంచాలని నాయకులను కోరారు.

అర్హులైన వారికి వెంటనే రేషన్ కార్డులు జారీ చేయాలన్నారు. తదుపరి పంట సీజన్ సమీపిస్తున్న నేపథ్యంలో ఎక్కువ ప్రాంతాలకు నీటిని అందించేందుకు అత్యవసర పనులు పూర్తి చేయాలని సూచించారు. అలాగే అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లను అందించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ లాల్ నందన్ పవర్, ఇరిగేషన్ అధికారి ప్రశాంత్ జీవన్ పాటిల్, ఇరిగేషన్ సీఈ అనిల్ కుమార్, ఈఈ రామ్ కిషోర్ సత్యనారాయణ, ఎస్సీ రమేష్ కుమార్, ఎస్ఈ శివధర్మతేజ, ఆర్అండ్‌బీ ఎస్సీ వెంకటేశ్వరరావు, ఈఈలు రమేష్, పవన్ కుమార్, పంచాయతీరాజ్ ఎస్సీ శ్రీనివాసరావు, ఈఈ వెంకటయ్య, ఆర్టీసీ ఆర్ఎం కొణతం జాన్ రెడ్డి పాల్గొన్నారు.

# ఆ 25వేల టీచర్ల నియామకాలు చెల్లవు..

**దీదీ సర్కారుకు సుప్రీం షాక్**

**ఢిల్లీ:** పశ్చిమ బెంగాల్ రాజకీయాలను కుదిపేసిన ఉపాధ్యాయ నియామక కుంభకోణం వ్యవహారంలో మమతా బెనర్జీ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఈ కేసులో దాఖలైన పిటిషన్లపై దర్యాప్తు చేపట్టిన అత్యున్నత న్యాయస్థానం గురువారం కీలక తీర్పు వెలువరించింది. అవకతవకల ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆ 25వేల టీచర్ల నియామకాలు చెల్లవని సుప్రీంకోర్టు తేల్చిచెప్పింది. ఆ నియామకాలను రద్దు చేస్తూ గతంలో కలకత్తా హైకోర్టు ఇచ్చిన తీర్పును సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా ధర్మాసనం సమర్థించింది.ఈ కుంభకోణంపై గతేడాది ఏప్రిల్‌లో కలకత్తా హైకోర్టు సంచలన తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. 2016 నాటి స్టేట్ లెవల్ సెలక్షన్ టెస్ట్ టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది నియామక ప్రక్రియ చెల్లదని స్పష్టం చేసింది. ఆ పరీక్షతో జరిపిన నియామకాలను తక్షణమే రద్దు చేయాలని ఆదేశించింది. అంతేగాక, దీనికింద ఉద్యోగాలు సాధించిన టీచర్లు తమ వేతనాన్ని తిరిగి ఇచ్చేయాలని వెల్లడించింది. ఈ తీర్పుపై సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి.దీనిపై విచారణ జరిపిన సీజేఐ ధర్మాసనం ఫిబ్రవరి 10న తీర్పును రిజర్వ్‌లో పెట్టింది. తాజాగా తీర్పు





వెలువరించింది. ఆ నియామక ప్రక్రియను కలుషితమైనది, కళంకమైనదిగా అభివర్ణించింది. హైకోర్టు తీర్పుపై జోక్యం చేసుకునేందుకు సరైన కారణాలు లేవని పేర్కొంది. ఆ నియామకాలు చెల్లవని స్పష్టంచేసింది. అయితే, ప్రభావిత ఉపాధ్యాయులకు కాస్త ఊరట కల్పించింది. ఈ నియామక ప్రక్రియ కింద ఉద్యోగాలు సాధించిన టీచర్లు అప్పటివరకు అందుకున్న వేతనాలు, ఇతర భత్యాలను తిరిగి ఇవ్వాల్సిన అవసరం లేదని వెల్లడించింది.ఇక, మూడు నెలల్లో కొత్తగా టీచర్ల నియామకాలు పూర్తి చేయాలని సుప్రీంకోర్టు బెంగాల్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. అయితే, దివ్యాంగ ఉపాధ్యాయులకు మానవతా కోణంలో ఊరట కల్పించింది. వారు విధుల్లో కొనసాగొచ్చని స్పష్టంచేసింది. ఇక, ఈ కుంభకోణం వ్యవహారంపై మరింత సమగ్ర దర్యాప్తు జరపాలని గతంలో హైకోర్టు సీబీఐని ఆదేశించింది. దీన్ని సవాల్ చేస్తూ దీదీ సర్కారు దాఖలు చేసిన పిటిషన్‌పై ఏప్రిల్ 4న విచారణ జరుపుతామని ధర్మాసనం పేర్కొంది.

ప్రభుత్వ ప్రాయోజిత, ఎయిడెడ్ పాఠశాలల్లో 9 నుంచి 12 తరగతులకు ఉపాధ్యాయులతో పాటు గ్రూప్ సి, గ్రూప్ డి స్టాఫ్ సిబ్బంది నియామకాల కోసం 2016లో బెంగాల్ సర్కారు రాష్ట్ర స్థాయి సెలక్షన్ పరీక్ష నిర్వహించింది. 24,650 ఖాళీల భర్తీ కోసం చేపట్టిన ఈ రిక్రూట్‌మెంట్ పరీక్షకు 23 లక్షల మందికి పైగా హాజరయ్యారు. అనంతరం ఇందులో ఎంపిక ప్రక్రియ చేపట్టి 25,753 మందికి అపాయింట్‌మెంట్ లెటర్లు అందజేశారు. ఈ నియామక ప్రక్రియలో అవకతవకలు జరిగాయని ఆరోపణలు వచ్చాయి. దీనిపై దర్యాప్తు చేపట్టాలని న్యాయస్థానాల్లో పిటిషన్లు దాఖలయ్యాయి. కుంభకోణానికి సంబంధించిన కేసులో మాజీ విద్యాశాఖ మంత్రి, తృణమూల్ కాంగ్రెస్ సీనియర్ నేత పార్థా ఛటర్జీని ఈడీ అరెస్టు చేసిన సంగతి తెలిసిందే.




## రోశయ్య విగ్రహం ఏర్పాటుకు స్థల పరిశీలన

**విశ్వంభర, హైదరాబాద్ :** తమిళనాడు మాజీ గవర్నర్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య విగ్రహం ఏర్పాటు కోసం లకిడికాపూల్ చౌరస్తాలో స్థలాన్ని మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు , టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ , మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి , ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ కాల్వ సుజాత , రోశయ్య కుటుంబ సభ్యులతో కలిసి గురువారం పరిశీలన చేశారు.ఈ కార్యక్రమంలో పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్, ఇండస్ట్రియల్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ అమరవాది లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ కాలేజీలకు 226 పనిదినాలు

**అకాడమిక్ క్యాలెండర్ విడుదల**




**విశ్వంభర, హైదరాబాద్ :** రాష్ట్రంలోని జూనియర్ కాలేజీలకు సంబంధించి 202526 అకాడమిక్ క్యాలెండర్ విడుదలైంది. అకాడమిక్ క్యాలెండర్ ప్రకారం.. వచ్చే విద్యా సంవత్సరం 226 పని దినాలు ఉండనున్నట్లు ఇంటర్ బోర్డు వెల్లడించింది. వేసవి సెలవుల తర్వాత జూన్ 2న ఇంటర్ కాలేజీలు పునఃప్రారంభం కానున్నాయి. సెప్టెంబర్ 28 నుంచి అక్టోబర్ 5వరకు దసరా సెలువులు, జనవరి 11, 2026 నుంచి 18వ తేదీ వరకు సంక్రాంతి సెలవులు ప్రకటించారు. మార్చి మొదటి వారంలో ఫైనల్ పరీక్షలు నిర్వహిస్తారు. 2026 మార్చి 31 చివరి పనిదినంగా నిర్ణయించారు.

## నాగర్‌కర్నూల్ యువకుడికి జాతీయ యువజన అవార్డు




**ఢిల్లీ:** తెలంగాణలోని నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తికి చెందిన శివకుమార్‌ను కేంద్రం.. నేషనల్ యూత్ అవార్డుతో సత్కరించింది. 202122, 202223 సంవత్సరాలకు సంబంధించి నేషనల్ యూత్ అవార్డులను తాజాగా కేంద్రం ప్రదానం చేసింది. 202223 సంవత్సరానికిగానూ శివకుమార్‌కు ఈ అవార్డు దక్కింది. పర్యావరణ పరిరక్షణ, యువజన సాధికారత, విద్య, వైద్యం, పేదరిక నిర్మూలన, సామాజిక అవగాహన, సీనియర్ సిటిజన్లకు మద్దతుగా కార్యక్రమాలు చేసినందుకుగానూ ఆయన ఈ అవార్డును సొంతం చేసుకున్నారు.

## హెచ్‌సీయూ భూములపై సుప్రీంకోర్టు తీర్పు

**ప్రభుత్వానికి చెంపదెబ్బ: రఘునందన్‌రావు**



**విశ్వంభర, హైదరాబాద్:** హెచ్‌సీయూ భూముల విషయంలో విద్యార్థులకు బీజేపీ అండగా ఉంటుందని ఆ పార్టీ ఎంపీ రఘునందన్‌రావు తెలిపారు. హైదరాబాద్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ప్రభుత్వ తీరుపై హెచ్‌సీయూ విద్యార్థుల పోరాట ఫలితంగానే కోర్టు తీర్పు వచ్చిందన్నారు. ''యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసం మేం కూడా పోరాడతాం. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం నడుచుకోవాలి. ప్రభుత్వ అనుమతి లేకుండా చెట్లు కొట్టవద్దని వాల్టా చట్టం చెబుతోంది. ఒక్క చెట్టు కొట్టడానికే అనుమతి అవసరమైతే.. వందల చెట్లు ఎలా కొట్టారు? మమ్మల్ని ఎవరూ ఏమీ చేయలేరని అనుకున్న ప్రభుత్వానికి సుప్రీం తీర్పు చెంపదెబ్బ వంటిది'' అని రఘునందన్ పేర్కొన్నారు.

## ప్రభుత్వమే సర్వోన్నతం

**రాజ్యసభ చైర్మన్ ధన్‌ఖడ్ వ్యాఖ్య**

**ఢిల్లీ:** ప్రభుత్వమే సర్వోన్నతమైనదని రాజ్యసభ చైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖడ్ బుధవారం పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో పాలన అనేది కార్యనిర్వాహక వ్యవస్థ ద్వారా మాత్రమే సాగుతుందని, న్యాయస్థానాల వల్ల కాదన్నారు. ఎందుకంటే ప్రభుత్వం పార్లమెంటుకు, దానిని ఎన్నుకున్న ప్రజలకు జవాబుదారీ అని వివరించారు. 'నీట్' కేంద్రీకరణపై గతంలో సుప్రీం కోర్టు తీర్పును కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ప్రస్తావించిన సమయంలో రాజ్యసభ చైర్మన్ ఈ విధంగా స్పందించారు. రాజ్యసభ ప్రశ్నోత్తరాల సమయంలో డీఎంకే సభ్యురాలు కనిమొళి ఎన్‌వీఎన్ సోమూ మాట్లాడుతూ.. జాతీయ అర్హత పరీక్ష 'నీట్'ను వికేంద్రీకరించాలని డిమాండు చేశారు. దీనిని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తోసిపుచ్చారు. గతంలో దీనిపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును ప్రస్తావించిన ఆయన, కేంద్రీకృత విధానాన్ని న్యాయస్థానం కూడా సమర్థించిందన్నారు. ఈ క్రమంలోనే జోక్యం చేసుకున్న చైర్మన్.. ప్రజాస్వామ్యంలో పాలన కేవలం కార్యనిర్వాహక వ్యవస్థ ద్వారానే సాగుతుందన్నారు. ఎందుకంటే.. ఎగ్జిక్యూటివ్ అనేది పార్లమెంటుకు జవాబుదారీగా ఉంటుందన్న ఆయన.. ఇది ఇతర ఏజెన్సీల ద్వారా ఎలా కొనసాగుతుందని ప్రశ్నించారు.



## మెడికల్, నర్సింగ్ కళాశాలల హాస్టల్స్ పనులు పూర్తి చేయాలి

**మంత్రి దామోదర రాజనర్సింహ**

**విశ్వంభర, సంగారెడ్డి :** సంగారెడ్డి మెడికల్ కళాశాల, ఆందోల్ నర్సింగ్ కళాశాల లోని హాస్టల్స్ నిర్మాణ పనులు వెంటనే పూర్తి అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ వైద్య, ఆరోగ్య , ఇంజనీరింగ్ శాఖ అధికారులకు ఆదేశించారు. సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తో కలిసి కలెక్టరేట్లోని మినీ సమావేశ మందిరంలో డీఎం అండ్.హెచ్.ఓ, టీజీఎంఎస్ ఐడీసీ ఇంజనీరింగ్ అధికారులు, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్, సంబంధిత శాఖల అధికారులతో వైద్య,ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులు , నిర్మాణం పనుల పై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ సంగారెడ్డి మెడికల్ కళాశాల ఆవరణలో ఉన్న ఖాళీ స్థలంలో విద్యార్థుల వసతి గృహం నిర్మాణం పనులు వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. తరగతి గదుల నిర్మాణం, అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయ భవనాల నిర్మాణ పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న అందోల్ నర్సింగ్ కళాశాల భవన నిర్మాణం తో పాటు విద్యార్థుల వసతి గృహం నిర్మాణం పనులు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు.ఆందోల్ ను మెడికల్ హబ్ గా రూపొందించడంలో భాగంగా వట్పల్లి, కంకోల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల భవనాల నిర్మాణం పనులు వెంటనే పూర్తి చేసి ప్రారంభానికి ఏర్పాట్లు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి, నిర్మాణ పనుల లో ఏవైనా సమస్యలు, ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని , వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నట్లు మంత్రి తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, అడిషనల్ కలెక్టర్ మాధురి, డి ఎం అండ్ హెచ్ ఓ గాయత్రి దేవి, సూపరింటెండెంట్ అనిల్ కుమార్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.





హైదరాబాద్ ఆర్టీసీ బస్సు భవన్ సమీపంలో వాహనదారులకు ఇబ్బందులు తలెత్తకుండా ఇతరులకు ప్రమాదాలు జరగకుండా వర్షపునీరు సాఫీగా వెళ్లేందుకు ట్రాఫిక్ పోలీసులు జిహెచ్ఎంసి సిబ్బంది సహాయక చర్యలు.
- విశ్వంభర, హైదరాబాద్

## అమెరికా సుంకాలు మిశ్రమం, ఎదురుదెబ్బ కాదు: భారత్

**విశ్వంభర, బిజినెస్ బ్యూరో:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నట్లుగానే భారత్‌పైనా అధిక 26 శాతం పరస్పర సుంకాలను విధించారు. భారత్‌తో పాటు అన్ని దేశాలపై కనిష్టంగా 10 శాతం సుంకం ఉంటుందని ట్రంప్ స్పష్టం చేశారు. ట్రంప్ సుంకాల ప్రకటన నేపథ్యంలో భారత్‌పై విధించిన 26 శాతం పరస్పర సుంకం వల్ల ఏర్పడే ఆర్థిక ప్రభావాన్ని ప్రభుత్వం అంచనా వేస్తోందని వాణిజ్య మంత్రిత్వ శాఖకు చెందిన సీనియర్ అధికారి గురువారం పీటీఐతో చెప్పారు. మొదటి దశలో భాగంగా కనిష్ట సుంకం 10 శాతం ఏప్రిల్ 5 నుంచి అమెరికాలో దిగుమతి అయ్యే అన్ని వస్తువులపై ఉంటుంది. మిగిలిన 16 శాతం ఏప్రిల్ 10 నుంచి అమల్లోకి రానున్నాయి. ఈ సుంకాల ప్రభావాన్ని మంత్రిత్వ శాఖ విశ్లేషిస్తోంది. సుంకాల ప్రభావం మిశ్రమంగా ఉంది. భారత్‌కు అనుకున్నంత ఎదురుదెబ్బ కాకపోవచ్చని, చర్చలకు అవకాశం ఉందని సదరు అధికారి తెలిపారు. అమెరికా చెబుతున్న వాణిజ్య సమస్యలను పరిష్కరిస్తే సుంకాలను సవరించే అవకాశం ఉందని అమెరికా ప్రభుత్వం సంకేతాలిచ్చింది. ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై ఇరు దేశాల మధ్య ఇప్పటికే చర్చలు జరుగుతున్నాయి, ఈ ఏడాది సెప్టెంబర్‌అక్టోబర్ నాటికి ఒప్పందం మొదటి దశను ఖరారు చేయాలని ఇరు పక్షాలు లక్ష్యంగా పెట్టుకున్నాయి. మరోవైపు, ట్రంప్ పరస్పర సుంకాల ప్రకటనల నేపథ్యంలో భారత ప్రభుత్వం కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసింది. సీనియర్ మంత్రిత్వ శాఖ అధికారులు సుంకాలను, వాటి ప్రభావన్ని పర్యవేక్షించి, పరిణామాలను ట్రాక్ చేస్తున్నారు.అంతకుముందు వైట్‌హౌస్‌లోని రోజ్ గార్డెన్‌లో తన ప్రసంగంలో ట్రంప్, సుంకాల విధింపు నిర్ణయాన్ని అమెరికన్ పరిశ్రమకు 'చారిత్రాత్మక క్షణం' అని ప్రకటించారు. "ఇది లిబరేషన్ డే (విముక్తి దినం)గా అభివర్ణించారు. చాలా కాలంగా ఎదురు చూస్తున్న క్షణం. 2025, ఏప్రిల్ 2 అమెరికా పరిశ్రమ పునర్జన్మ పొందిన రోజు. అమెరికాను మళ్లీ సంపన్న దేశంగా మారిన రోజుగా చరిత్రలో గుర్తుండిపోతుంది' అని చెప్పారు. ఈ సందర్భంగా భారత్ గురించి ప్రస్తావించిన డొనాల్డ్ ట్రంప్.. భారత ప్రధాని నరేంద్ర మోడీని గొప్ప స్నేహితుడిగా చెబుతూనే, ఇండియా చాలా చాలా కఠినమైన దేశం. అమెరికాపై భారత్ 52 శాతం సుంకం విధిస్తోంది. అయినప్పటికీ వారు విధిస్తున్న దాంట్లో సగమే 26 శాతం సుంకం వసూలు చేస్తామని పేర్కొన్నారు.



## ఆన్‌లైన్ బెట్టింగ్ కేసులపై సమగ్ర దర్యాప్తు.. త్వరలో కీలక సమావేశం

విశ్వంభర, తెలంగాణ బ్యూరో: ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ సంస్థల, ప్రచార ప్రకటనలను నిరోధించడం, చట్టపరమైన నిబంధనలు, పరిమితులపై సమగ్ర దర్యాప్తు చేయనున్నట్లు డీజీ సీఐడి శిఖా గోయల్ తెలిపారు. సీఐడి కార్యాలయంలో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్), అధికారులతో గురువారం సమావేశం నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్లైన్ బెట్టింగ్ యాప్ కేసులను దర్యాప్తు చేస్తున్న అధికారులతో హైదరాబాద్ డీజీపీ కార్యాలయంలో సమావేశం నిర్వహించాలని నిర్ణయించినట్లు డీజీ శిఖా గోయల్ తెలిపారు. కేసులకు సబంధించిన సమాచారాన్ని సీఐడీ సూచించిన ఫార్మాట్లలో తీసుకురావాలని తెలిపారు. డీజీపీ ఆదేశాల మేరకు దర్యాప్తు చేపట్టి 90 రోజులలో నివేదికలు సమర్పించాలని తెలిపారు. ఈ సమావేశంలో ఐజీ (ప్రొవిజన్స్ లాజిస్టిక్స్ ) ఎం. రమేష్ , ఎస్పి, ఇంటెలిజెన్స్ సిహెచ్ సింధు శర్మ, ఎస్పి ఇఓడబ్ల్యు కె. వెంకట లక్ష్మి, సిఐడి ఏఎస్పీ, ఎస్. చంద్రకాంత్, డిఎస్పి, ఇఓడబ్ల్యు, సిఐడి ఎం. శంకర్, పాల్గొన్నారు.

## తెలంగాణ సినీ లెజెండ్స్ పేరుపై 2025 సినీ అవార్డ్స్




**విశ్వంభర, హైదరాబాద్ :** గద్దర్, పైడి జయరాజ్, కత్తి కాంతారావుల పేర్ల మీద రాష్ట్ర ప్రభుత్వం సినీ అవార్డు 2025 ప్రకటించినందుకు అభినందన సభ గురువారం తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రొడ్యూసర్ కౌన్సిల్‌లో బంజారా హిల్స్ తెలంగాణలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్ద పెల్లి MLA వివేక్, ఉత్తరప్రదేశ్ మాజీ మంత్రి వినోద్ సింగ్ జి, సినీ నటులు మాణిక్ భాయ్ ప్రొడ్యూసర్ రామ్ సత్యనారాయణ, మోహన్ గౌడ్, నిర్మాత డాక్టర్ చింతల మల్లేష్ గౌడ్, రోషం బాలు, పంజాల శ్రవణ్ కుమార్ గౌడ్ జై తెలంగాణ ఫిలిం జేఏసీ జాయింట్ కన్వీనర్ బలగం ఫేమ్ సంజయ్ రేవతి మాజీ సెన్సార్ బోర్డు మెంబర్ నర్సిమా రెడ్డి, సురేష్ అఫ్జల్ జి ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బాలు నాయక్, శివ కుమార్, కృష్ణ గోపొగని, రామ్, నితీష్, బాబు, మల్లేష్ గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు రామోజీ తదితరులు పాల్గొన్నారు. వివేక్ మాట్లాడుతూ 16 సంవత్సరాల నుంచి సినీ లెజెండ్ దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత తెలంగాణ కరీంనగర్ జిల్లా ముద్దుబిడ్డ పైడి జైరాజ్ చరిత్రను వెలుగులోకి తెచ్చి జన్మదిన వేడుకలు తన సొంత ఖర్చులతో నిర్వహిస్తున్న బంజారా జైహింద్ గౌడ్. ప్రభుత్వానికి పైడి జైరాజ్ పేరుమీద సినిమా అవార్డు ప్రకటించాలనే ముఖ్యమైన డిమాండ్ 16 సంవత్సరాల నుంచి చేస్తున్నారు. ప్రస్తుత ప్రభుత్వం పైడి జైరాజ్ పేరు మీద సినిమా అవార్డు ప్రకటించడం సంతోషం. కత్తి కాంతారావు గద్దర్ అవార్డ్స్ ప్రకటించడం శుభసూచికం ఇది తెలంగాణకు గర్వ కారణం ఈ సినీ లెజెండ్స్ 2025 అవార్డ్స్. ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజుకి అభినందనలు తెలియజేసిన పంజాల శ్రవణ్ కుమార్ గౌడ్ జై తెలంగాణ ఫిలిం జేఏసీ జాయింట్ కన్వీనర్.

## తెలంగాణ వాటాను కేంద్రమే చెల్లించాలి: ఎంపీ చామల

**విశ్వంభర, తెలంగాణ బ్యూరో :** తెలంగాణ వాటాను కేంద్ర ప్రభుత్వమే చెల్లించాలని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీని బీజేపీ నిలబెట్టుకోవాలని ఆయన కోరారు. ఈమేరకు గురువారం కేంద్ర రైల్వే మంత్రిని చామల కిరణ్‌కుమార్‌రెడ్డి కలిశారు. ఈసందర్భంగా ఆయన తెలంగాణలోని ఎంఎంటీస్‌రాష్ట్ర 279 కోట్లు వాటాను ఇంకా చెల్లించాల్సి ఉందని మంత్రికి వివరించారు.ఘట్‌కేసర్-మౌలాలీ 12 కి.మీ, తెల్లపూర్-రామచంద్రాపురం న్యూలైన్ 5 కి.మీ, మేడ్చల్-బొల్లారండబ్లింగ్ 14 కి.మీ, ఫలక్‌నుమా-ఉదమ్‌నగర్‌డబ్లింగ్ 14కి.మీ, సనత్‌నగర్, మౌలాలీ సీక్యాబిన్‌బైపాస్ డబ్లింగ్‌లైన్ 22 కి.మీ., సికింద్రాబాద్-బొల్లారం ఎలక్ట్రిఫికేషన్ 15 కి.మీ, కలిపి మొత్తంగా 82 కిలోమీటర్లతోపాటు ఘట్కేసర్ యాదాద్రి 33 కి.మీ, 412 కోట్ల వ్యయంతో 3వ లైన్‌ను 2016లో ఎంఎంటీఎస్‌కింద ఖర్చు భాగస్వామ్య ప్రాతిపదికన మంజూరు చేశారు. ప్రభుత్వం తన వాటాకు నిధులు జమ చేయకపోవడంతో ఈ ప్రాజెక్టును చేపట్టలేకపోయిందని ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి వివరించారు.

## రష్యా అంతరిక్ష ప్రయోగం.. కక్ష్యలోకి రహస్య వస్తువు?



**మాస్కో :** అంతరిక్ష ప్రయోగాలు సాధారణమే అయినప్పటికీ.. రష్యా ఇటీవల చేపట్టిన ఓ ఆపరేషన్ ఆందోళనలకు కారణమైంది. ముఖ్యంగా అంతరిక్షంలోకి ఓ రహస్య వస్తువును రష్యా ప్రయోగించిందనే వాదన మొదలైంది. ఈ ఏడాది చేపట్టిన తొలి ప్రయోగంపై క్రెమ్లిన్ స్పందిస్తూ.. రక్షణశాఖ ప్రయోజనాల కోసమే ఆ ఆపరేషన్ చేపట్టినట్లు పేర్కొంది. అయితే, ప్రయోగం లక్ష్యాలకు సంబంధించి స్పష్టమైన సమాచారం ఇవ్వకపోవడం పలు ఊహాగానాలకు తావిచ్చింది.రష్యాలోని ప్లెసెట్స్క్ కాస్మోడ్రోమ్ ప్రయోగ కేంద్రం నుంచి ఫిబ్రవరిలో సూయజ్ 2.1వీ రాకెట్ ప్రయోగాన్ని రష్యా చేపట్టింది. ఇందులో భాగంగా కాస్మోస్ 2581, 2582, 2583 అను మూడు ఉపగ్రహాలను పంపించింది. భూమికి 585 కి.మీ ఎత్తులో కక్ష్యలోకి వెళ్లిన అనంతరం అవి భిన్నంగా ప్రవర్తించినట్లు సమాచారం. ఇందులో కాస్మోస్ 2581 ఉపగ్రహం మార్చి 18న ఓ అంతుచిక్కని వస్తువును కక్ష్యలోకి విడుదల చేసినట్లు ఉపగ్రహాలను ట్రాకింగ్ చేసే శాస్త్రవేత్తలు గుర్తించారు. దీనిని అమెరికా అంతరిక్ష విభాగం కూడా ధ్రువీకరించింది.అంతరిక్షంలో ఇతర గ్రహాలకు సమీపంలో తిరుగుతూ ఆపరేషన్ చేపట్టి ఉండవచ్చని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. ఉపగ్రహ తనిఖీలు, డాకింగ్ సాంకేతికతను పరీక్షించడం వంటి సైనిక ప్రయోగాల కోసం దీన్ని ఉపయోగించే అవకాశం ఉందని చెబుతున్నారు. ఈ తరహా ప్రయోగాలు చేయడం కొత్తేమీ కాదని, అమెరికా, చైనా వంటి దేశాలు గతంలో అనేక ఉపగ్రహాలను పంపించాయని పేర్కొంటున్నారు.

# సామాజిక న్యాయం సాకారం అయ్యేనా..!?

- తెలంగాణలో బిసిలకు 42శాతం రిజర్వేషన్ల పై అసెంబ్లీ తీర్మానం జరిగింది
- రాజ్యాంగ సవరణ జరిగితే కానీ చట్టబద్ధత రాని పరిస్థితి
- ఈనేపథ్యంలో బిసిలకు 42శాతం రిజర్వేషన్లపై బిజెపి వైఖరి ఏంటి!?




> “ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని గతంలో కామారెడ్డి మీటింగ్లో ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ తరపున రేవంత్ రెడ్డి మాట ఇచ్చి ఏడాది కాలంలో అధికారంలోకి వచ్చిన ఆ పార్టీ బీసీ రిజర్వేషన్లకు పై కీలక నిర్ణయం తీసుకుంది. బీసీలకు 42 శాతాన్ని కేటాయించాలని శాసనసభలో ప్రవేశపెట్టి తమ మాటను నిలబెట్టుకోవాలని చూసింది. ఇంతవరకు బాగానే ఉన్నా వాస్తవానికి బీసీ 42 శాతాన్ని రిజర్వేషన్ కల్పించాలంటే ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలో కాంగ్రెస్ పార్టీకి తెలుసు. ఆ దిశగా సీఎం రేవంత్ రెడ్డి కులగణన సర్వేను జరిపించారు. కాంగ్రెస్ పార్టీ గతంలో ఇచ్చిన మాట ప్రకారమే రాహుల్ గాంధీ అభ్యర్థన మేరకు కట్టుబడి ఉన్నామంటూ బీసీలకు సామాజిక న్యాయం కచ్చితంగా చేసే విషయంలో వెనకడుగు వేసేదే లేదంటూ తెలంగాణ శాసనసభ తీర్మానం ప్రవేశపెట్టారు.

గతంలో కేసీఆర్ ప్రభుత్వంలో బీసీలకు 34 శాతం ఉన్న వాటాను 24 శాతం వరకు తగ్గించేసారని ఎంపీటీసీ జెడ్పిటిసి లో 18 శాతం వరకు తగ్గించారని కాంగ్రెస్ పార్టీ నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ పని తీరును తప్పు పట్టింది. ఇక బిజెపి ప్రభుత్వం ఎన్నికల ముందు ఒక తీరుగా ఎన్నికల తర్వాత ఒకతీరుగా మాట మారుస్తూ బీసీలకు తీరని అన్యాయం చేస్తుంది అంటూ కాంగ్రెస్ పార్టీ గట్టిగా కౌంటర్ దాఖలు చేస్తుంది. కాంగ్రెస్ పార్టీ అన్నట్టుగానే బిజెపి ఒకవైపు బీసీ కులగణనకు వ్యతిరేకం అంటూ బీహార్ లో అఖిలపక్షం వేస్తామని నితీష్ కుమార్ చెప్పడం, అది అనుకూలమనడం ఇక ఆర్ఎస్ఎస్ రాజకీయ రిజర్వేషన్లకు మేము వ్యతిరేకమని చెప్పడం దీనివల్ల జార్ఖండ్ లో అమిత్ షా ఇచ్చిన మాట బుట్టదాఖలు అయినట్టు గానే కనిపిస్తున్నాయి.

నిజానికి బీసీలకు వారి దామాషా ప్రకారం కచ్చితంగా 42% ఇవ్వటానికి కట్టుబడి ఉన్నట్టు కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పినట్టే ఏడాది కాలంలో చేసి చూపించింది. విద్య, ఉద్యోగ, స్థానిక లోకల్ బాడీ ఎన్నికల్లో కచ్చితంగా బీసీలకు న్యాయం జరగాలని ఉద్దేశంతోనే బీసీలకు 42% రిజర్వేషన్ కలిగించినట్టు చెబుతుంది కాంగ్రెస్ పార్టీ. ఇది ఇలా ఉంటే సుప్రీంకోర్టు తీర్పును ఒకసారి మనం పరిశీలిస్తే ఆయా ప్రభుత్వాలు ఇచ్చిన రిజర్వేషన్లపై 1961లో మైసూర్ లో ఇచ్చిన తీర్పును సుప్రీం కోర్టు కొట్టివేసింది.. అలాగే అనంతరామన్ కమిషన్ ఎస్సీలకు 15% ఎస్టీలకు 6% బీసీలకు 25% ప్రవేశపెట్టింది. దీని తర్వాత మురళీధర్ రావు కమిషన్ 84% బీసీలకు రిజర్వేషన్ కల్పించడానికి ఆనాడు హైకోర్టు కొట్టివేసింది. ఎందుకంటే తొమ్మిదవ షెడ్యూల్లో పెట్టాల్సిన రాజ్యాంగ సవరణంలో పెట్టకుండా తమకు ఇష్టం వచ్చినట్టుగా ఆయన రాష్ట్ర ప్రభుత్వాలు రిజర్వేషన్ పెంచితే కోర్టులు జోక్యం చేసుకొని ఆరిజర్వేషన్ను కొట్టి వేసే పరిస్థితి ఏర్పడుతుంది. 1993లో పివి నర్సింహారావుని ఒప్పించి తొమ్మిదవ షెడ్యూల్ ప్రకారంగా

రాజ్యాంగపరంగా చేశారు. కాబట్టి ఆ రోజున కొంతవరకు బీసీలకు న్యాయం జరిగింది. 103వ రాజ్యాంగ సవరణ చేసి రిజర్వేషన్లు అమలు పరిచారు. ఇక మహారాష్ట్రలో 2018లో మరాఠా కమ్యూనిటీకి 68% రిజర్వేషన్ కల్పిస్తే దానిని హైకోర్టు కొట్టి వేసింది. ఇక బీహార్ 69 రిజర్వేషన్ కల్పిస్తే పాట్నా కోర్టు ఆ రిజర్వేషన్లు కొట్టివేసింది. ప్రస్తుతం సుప్రీంకోర్టులో కేసు నడుస్తోంది. దీనికిగాను ఈ డబ్ల్యూ ఎస్ 10% రిజర్వేషన్లు పెంచారు.

**కేంద్రంతో పోరాటం కచ్చితంగా చేయాల్సిందే...**

శాసనసభలో రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ 42 శాతం పెంచిన విధి విధానాన్ని కచ్చితంగా లోక్‌సభ, రాజ్యసభలో బిల్లును ప్రవేశపెట్టి ఆమోదం కావాలి. అలా ఆమోదం పొందిన బిల్లు రాష్ట్ర గవర్నర్ సంతకంతో పాటు దేశ రాష్ట్రపతి సంతకాన్ని తీసుకొని ఆ తర్వాత తొమ్మిదవ షెడ్యూల్లో రాజ్యాంగ సవరణ చేస్తే కానీ అప్పుడు బిసి 42% రిజర్వేషన్ అమలు అవుతుంది. అలాకాకుండా రాష్ట్ర ప్రభుత్వాలు తమకు ఇష్టం వచ్చినట్టు చేసుకుంటే అది హైకోర్టు కొట్టి వేసే ప్రమాదం లేకపోలేదు. కాబట్టి కేంద్రంలో బిజెపి అధికారంలో ఉంది కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం లోక్‌సభ, రాజ్యసభలో ఆమోదం తెలుపుకోవడానికి ఇండియా కూటమి సపోర్టు కూడా తీసుకోవాల్సి ఉంటుంది. కాబట్టి కచ్చితంగా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావడం ప్రథమ కర్తవ్యం. కేంద్రం ఇప్పటికే రెండు నాలుకల దోరణితో మాట్లాడుతున్న సందర్భంలో రాష్ట్రంలో బిజెపి పార్టీ తరఫున ఉన్న సీనియర్ నేతలు దీనికి సమాధానం చెప్పాలి.

నిజానికి బీసీ 42% రిజర్వేషన్ చట్ట ప్రకారంగా జరిగితే కనుక కచ్చితంగా మరికొద్ది రోజుల్లోనే ఈ రిజర్వేషన్ బీసీలకు వర్తించే అవకాశం ఉంది. బీసీ రిజర్వేషన్ చట్టపరంగా కల్పించకపోతే రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక లోకల్ బాడీ ఎన్నికల్లో బీసీలకు కల్పించిన రిజర్వేషన్ కూడా రద్దయ్యే అవకాశం లేకపోలేదు..

నిజానికి గత ప్రభుత్వంలో కేసీఆర్ ఒకే ఒక్క రోజు చేసిన సర్వే తప్పుల తడకగా ఉన్నా ఇదే కుల గణన నిజం అని చెప్పి ఆనాటి ప్రభుత్వం దాన్ని పబ్లిక్ డొమైన్లో పెట్టకపోవడం ఒక తప్పైతే .. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం 1,30,000 మందితో రూ.160 కోట్ల నిధులతో 50 రోజులపాటు తెలంగాణ కులగణన చేసింది. ఇది తప్పు అని చింతపండు నవీన్ శాసన సభ మండలిలో కులగణన పత్రాన్ని కాల్చివేయడం నిండు శాసనసభలో ఇలా చేయడం ఇది చాలా చర్చనీయాంశమైంది. ఏ రోటి కాడి పాట ఆ పాట పాడే చింతపండు నవీన్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కొరడా దెబ్బకు సస్పెండ్ అయిపోయారు.

ఏది ఏమైనా బీసీలకు 42% రిజర్వేషన్ కొనసాగాలంటే కచ్చితంగా లోక్‌సభ, రాజ్యసభ ఆమోదం ముద్ర పొంది రాష్ట్ర గవర్నర్ ఆమోదంతో పాటు దేశ రాష్ట్రపతి ఆమోదం పొందిన తర్వాత రాజ్యాంగంలో తొమ్మిదో షెడ్యూల్లో సవరణ జరిపిన తరువాతనే 42% బీసీలకు ఇచ్చిన రిజర్వేషన్ అమలులో ఉంటుందనే విషయం ప్రజలు గమనించాలి. ముఖ్యంగా బీసీలు అర్థం చేసుకోవాల్సిన సమయం ఇప్పుడు ఆసన్నమైంది. ఏకంగా ప్రధాన మంత్రిగా నరేంద్ర మోడీ నిండు సభలో మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ బీసీలకు అధికారం ఇస్తే వాళ్లకు పరిపాలన చేతకాదు అని చెప్పడం దీనిపై బీజేపీ వైఖరి స్పష్టంగా కనిపించింది. కానీ రాష్ట్ర బిజెపి క్యాడర్ లో ఉన్నవాళ్లు మాత్రం దీన్ని అంత పెద్ద పైకి తీసుకురాకపోయినా రిజర్వేషన్లకు మేము సిద్ధం అంటూ రాష్ట్ర బిజెపి నేతలు మాట్లాడడం హాస్యాస్పదంగా కనిపిస్తోంది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్రంపై ఒత్తిడి తీసుకొస్తూ అనుకూలిస్తే ఖచ్చితంగా గౌరవాన్ని అందిస్తామని అనుకూలించకపోతే కచ్చితంగా పోరాటం చేస్తామని తేల్చి చెప్పడం మనందరికీ తెలిసిందే.ఒకవైపు రాష్ట్రంలో కుల మత ఘర్షణలు మత విద్వేషాలు పెరిగిపోతున్న ఈ సందర్భంలో బీసీలకు 42 శాతాన్ని కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఏకగ్రీవ తీర్మానం చేసినా అది రాజ్యాంగంలోని తొమ్మిదవ సవరణ చేసిన తర్వాత గాని అమలులోకి రాదని విషయం అందరికీ తెలిసిందే.. కానీ దీనిపై ఎవరు నోరు మెదపరు. కేంద్ర బిజెపి పార్టీ రెండు నాలుకల ధోరణితో అధికారం దక్కించుకోవడానికి ఎంతకైనా తెగించే అవకాశం లేకపోలేదు. ఈమధ్య తెలంగాణ రాష్ట్రంలో బీసీ నినాదాన్ని వినిపిస్తూ ప్రెస్ క్లబ్లో ఒక పోస్టర్‌ను కూడా విడుదల చేశారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ నేతలు అంతా ఒకే తాటిపైకి రావాలని తద్వారా అధికారం దక్కించుకునేందుకు వీలవుతుంది అన్న నినాదంతో ముందుకు వచ్చిన బీసీ నినాదం తెలంగాణ రాష్ట్రంలో ఊపందుకుంటుంది. జనాభా దామాషా ప్రకారం గానే వారికి చట్టసభల్లో అవకాశం కల్పించాలి. ఇది రాజ్యాంగ బద్దంగా అమలు జరగాలి. అంతేకానీ అధికారం కోసం ఆయా పార్టీలు పార్టీలో ఉన్న నేతలు ఎడాపెడ వాగ్దానాలు చేస్తే అవి నీటి మూటలుగా మారిపోయే అవకాశం లేకపోలేదు. నిజానికి బీసీలకు అధికారం దక్కాల్సిందే. కానీ అది రాజ్యాంగబద్ధంగా జరగాలంటే కేంద్రంలోని బిజెపి పార్టీ లోక్‌సభ, రాజ్యసభ ఆమోదం చేసుకొని ఆ తర్వాత రాష్ట్రపతి ఆమోదముద్రలతో రాజ్యాంగ సవరణ చేస్తే కాని రిజర్వేషన్ అమలు జరగదన్న విషయాన్ని గుర్తుంచుకొని ఇప్పటికైనా రాష్ట్రంలోని బీసీలందరూ కేంద్రంలోని బిజెపి పార్టీపై ఒత్తిడి తీసుకురావాలి. అలా తీసుకొచ్చి రాజ్యాంగపరంగా జరిగితే గాని బీసీలకు న్యాయం జరగదనేది పచ్చి నిజం.



- డాక్టర్ కాచం సత్యనారాయణ
వీ3 న్యూస్ చైర్మన్,
సీఎండీ విశ్వంభర తెలుగు దిన పత్రిక

# తుల శ్రీనివాస్ కవిత్వంలో యాదవుల బతుకు చిత్రం

తెలుగు సాహిత్యంలో ఒక్కసారిగా దూసుకొచ్చిన పెను తుఫాన్ తుల శ్రీనివాస్. కరోనాకు పూర్వం స్థానికులకు సైతం పరిచయం లేని ఈ కవి కరోనాకాలం నుండి సాహిత్య చరిత్రలో నిలబడగలిగిన కవిత్వంతో ఒక్కసారిగా సాహిత్య యవనికపై దర్శనమిచ్చాడు. తొలి కవిత్వ సంపుటి 'చింతల తొవ్వ'తో విమర్శకుల ప్రశంసలందుకున్నాడు. తన కవిత్వం పత్రికల్లో అచ్చు కావాలని కోరుకోడు. సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేసి వదిలేస్తాడు. కవిత్వంలో బలం ఉంటే పాఠకుల వద్దకు అదే చేరుతుంది అని బలంగా నమ్ముతాడు. తుల శ్రీనివాస్ కవిత్వం పై చాలామంది సాహితీ మిత్రులు ఒక్కో కవితపై ఒక్కో వ్యాసం రాస్తూ ఉండడం ఆయన కవిత్వంలోని సాంద్రతను చాటి చెబుతుంది. ఇటీవల కాలంలో ఇంటి గేదె గురించి రాసిన కవిత పాడిదప్పని పజ్జెం, కడుపు తీపి, బతికినొద్దులు మొదలైన కవితలు ఎంతోమంది కవిత్వ అభిమానుల మనసులను చూరగొన్నాయి. ఈ కోవలోనిదే "గొర్రె గిట్టల గంధం". తుల శ్రీనివాస్ కవిత్వమంతా తన అడ్లూరు నేల నుండే వస్తున్నది. అడ్లూరు మట్టి మనుషుల జీవితాలను కవిత్వంగా మలిచి సాహిత్య చరిత్రలో రికార్డు చేస్తున్నాడు. ఇదిగో ఈ కవితలో కనిపించే కొమరయ్య తాత కూడా అడ్లూరు మట్టి మనిషే. కొమరయ్య తాతను వస్తువుగా చేసుకుని యాదవుల బతుకు చిత్రాన్ని, సంస్కృతిని అందంగా చిత్రిక పట్టాడు.

**"ఋతువులెన్ని రంగులల్లినా**
**తనువెన్ని రోగాలు పూనినా..**
**కాలాన్ని బతుకు కర్రకు గుచ్చి**
**కంచె కంచెకు కలెబారిన**
**నీ ఆనెల పాదాలు**
**పల్లేరు ముళ్ళ కొమ్ములిరిసిన**
**పలుగురాళ్ళు."**

కవిత్వం ఎత్తుకోవడంలోనే ఒక బలమైన ప్రతీకలను తీసుకొని పాఠకులను కవిత్వం వైపు మళ్ళించగల శక్తి తుల శ్రీనివాస్ కు ఉన్నది. జీవితమంతా గొర్రెలను కాస్తూ అడవుల వెంట తిరిగే గొర్రెల కాపరుల పాదాలు కాయలు కాసిపోయి ఉంటాయి. ఆనెలుగా మారిన ఆ పాదాలు పల్లేరు ముల్లను సైతం విరువగలిగిన పలుగురాళ్ల వంటి దృఢమైనవి అని చెప్పడం ఆ జీవితాలను అత్యంత దగ్గరగా పరిశీలించిన వారు మాత్రమే చేయగల పని.

**నెత్తిన గొంగడి కొప్పెర**
**నీ ఎంటెప్పుడూ నడిసే గుడిసె**
**మెరిసే పోంచి ముంజేతి సూర్యుడు**
**శెవుల పోగులు ఏకాశి నెలవంకలు**
**తోలు తిత్తిల నీళ్ళు**
**నీ గుణమంత సలువ**

అందమైన భావ చిత్రాలు ఈ కవి కవిత్వంలో అలవోకగా ఒదిగిపోతాయి. ఎండాకాలం చలికాలం వానాకాలం అన్ని రకాల వాతావరణ పరిస్థితుల నుంచి గొర్రెల కాపరులను కాపాడేది గొంగడి. ఈ గొంగడిని నడిచే గుడిసె అని అందంగా అభివర్ణించడం ఈ కవి కి మాత్రమే సాధ్యం. బహుశా గొంగడికి ఇప్పటివరకు తెలుగు సాహిత్య చరిత్రలో ఇలాంటి ప్రతీక కనిపించలేదు. యాదవుల సాంస్కృతిక ఆభరణం 'పోంచి' ఇది గడియారాన్ని పోలి ఉంటుంది. ఉపరితలం మాత్రం పిరమిడ్ ఆకృతిలో ఉంటుంది. వెండితో తయారుచేస్తారు. ఎండకు దగదగ మెరిసే పోంచిని ముంజేతి సూర్యుడు చెప్పడం సమచిత పోలిక. చెవుల పోగులను నెలవంకలుగా చెప్పడం తోలుతిత్తిలో ఉన్న చల్లని నీటితో అతని మనసును పోల్చడం శ్రీనివాస్ సూక్ష్మ పరిశీలనకు నిదర్శనం.

**ఆరు మూరల రుమాల్ల**
**సెక్కిన మోదుగాకు సుట్ట**
**పొగాకలయినప్పుడు**
**నీకు పసిబోరని పాలపీక**
**మొల్తాడుకు బిగించిన గోశి**
**గోశికిజెక్కిన జెకముక సంచి**
**నడుంసుట్టూ గోతం సంచి**
**మొల నుండి తలదాకా**
**నీదోఅరుదైన ఆదిమరూపం**

చిత్రలేఖనంలో 'స్కెచ్' లను పోలిన కవిత ఇది. అక్షరాలలో అద్దిన స్కెచ్ ఇది. కవిత్వ పాదాలు చదవగానే ఆ రూపం కళ్ళ ముందు కదలాడుతుంది. జీవకళ ఉట్టిపడే విధంగా ఆ రూపాన్ని మన ముందు ఉంచడం శ్రీనివాస్ కవిత్వ నిర్మాణ నిపుణతకు నిదర్శనం. చుట్ట తాగే వారికి అది కూడా ఒక ఆకలి లాంటిదే. దానిని పొగాకలి అంటూ కొత్త పద బంధాన్ని మనకు పరిచయం చేశారు శ్రీనివాస్. జకముక పరిజ్ఞానంతోనే కదా అగ్గి పుట్టింది. అటువంటి జకముకను తన నడుముకు కట్టుకున్న గొర్రెల కాపరిని అగ్గిని కనిపెట్టిన ఆదిమానవుడు తో పోల్చడంలో శ్రీనివాస్ లో ఆంత్రో పాలజిస్టు కనిపిస్తున్నాడు.

కొమురయ్య తాతా..
ఇత్తనం పొడేలు కొమ్ములసొంటి
మీసాలను మెలేస్తూ
నువ్వు మంద మర్లేస్తుంటే..
పెద్దరికాలన్నీ
నేలసూపుజూడాల్సిందే..
తొడలుగొట్టే సేతులన్నీ
నీకు పబ్బతి పట్టి తీరాల్సిందే..



ఇది అడ్లూరు కొమరయ్య తాత కథే కావచ్చు. గొర్రెల కాపరులుగా జీవిస్తున్న అనేకమంది కొమరయ్య తాతలకు ఈ కొమరయ్య తాత ప్రతినిధి. కొమరయ్య తాత మీసాలను విత్తనపు పొట్టేలు కొమ్ములతో పోల్చడం వెనుక లోతైన మార్మికత దాగి ఉంది. పొట్టేలుకు కొమ్ములైనా, కొమురయ్య తాతకు మీసాలైనా పౌరుషానికి ప్రతీకలు. అందానికి ఆనవాళ్లు. పెద్దరికానికి ప్రతిబింబాలు. తొడలుగొట్టే చేతులు కూడా నేలచూపులు చూడాల్సిందే అనడం వెనుక కొమురయ్య తాత గొప్పదనాన్ని ఆయనకు గుర్తు చేసినట్లు అనిపించింది.

**సెల్కనిండా తలొంచి**
**గర్కనాకే గొర్రె పిల్లలంటే**
**పాదుదీసి నీళ్ళు పోసి**
**నువు పాతంజేసిన పండ్ల చెట్లే**
**చెట్టెక్కి మండగొట్టే**
**చిప్పగొడ్డలైతవో**
**తుమ్మ గుత్తులు కోసే**
**గైకత్తివైతవో కానీ**
**సూర్యుడు భుజం మార్చి**
**చంద్రుడికి కాడెత్తేదాక**
**ఇంటిసోయి పట్టని నువ్వు**
**జివ్వాల జివ్వకు జీవీగంజైతవు**
**మబ్బులు కిందికి దిగినప్పుడు**
**గుండెను కొండజేసుకుంటవు**

గొర్రెల కాపరులు జీవ కారుణ్య మూర్తులు. తమ గొర్రెలకు ఏదైనా జబ్బు చేసినా, సరైన మేత దొరకకపోయినా తమ కుటుంబ సభ్యులలో ఎవరికో ఆపద వస్తే ఎంత బాధ పడతారో అంతకంటే ఎక్కువగా ఆవేదన చెందుతారు. వందల గొర్రెలలో ఏ గొర్రె పరిస్థితి ఏమిటో అలవోకగా చెప్పగలరు.

యాదవులవి సెమీ నోమాడిక్ జీవితాలు. గొర్రెలకు మేత లేక నీటి వసతులు ఉన్న ప్రాంతాలకు నెలల తరబడి వలస వెళ్లి గొర్రెలను వేపుకొని రావడం వారి జీవితంలో ఒక భాగం. దీన్ని మన్నెం పోవడం అంటారు. అర్థ సంచార జాతులుగా జీవితాన్ని గడుపుతూ అర్ధాకలితో బతుకీడుస్తూ తమ మందను సాదుకోవడం గమనించవచ్చు. నేటికీ పాలమూరు గొల్లలు ఇలా సంచార జీవనం చేస్తూ మనకు తారస పడుతూ ఉంటారు. గొర్రె గొతికలు నీకు ముడి మరకతాలు

గొర్రెలే లోకంగా జీవిస్తారు. జీవాలకు జీవి గంజయితవు అనే ఒక్క మాటలో ఎంతో గొప్ప భావాన్ని స్ఫురింపజేశాడు.

**రాలిపడ్డ సుక్కల నడుమ**
**పున్నమి పూసిన సెంద్రుడోలే**
**మందనిండా బతుకు రేకలు**
**పరుసుకుంటావ్..**
**కరువు కొరివి దెయ్యమైతే**
**కాని దేశాలకు సుట్టమై**
**మన్నెబోయిన కాడ మందబెట్టుకుని**
**మాపటిపూటకు పుంటికూరవైతవ్..**
**గొర్రె గొతికలు నీకు ముడి మరకతాలు**
**నువు మందవెట్టిన మడి**
**రేపది పైడి కంకుల గుడి**

అంటాడు కవి ఒకచోట. నిజానికి గొర్రెల ఎరువు రైతులందరికీ మరకతమణులతో సమానమైనదే. ఈ మర్మం తెలిసిన వాడు కనుకనే నీవు మంద పెట్టిన మడి రేపు అది పైడికంకుల గుడి అంటూ స్టాంజాను ముగిస్తారు. బంగారు పంటలను పండించడానికి అద్భుతమైన సేంద్రీయ ఎరువుగా గొర్ల ఎరువు ఎలా ఉపయోగపడుతుందో అలవోకగా రెండు పాదాలలో తేల్చి చెప్పారు.

**కియ్యో ఆంటే సుట్టూ మూగే**
**మూగజీవాలు**
**జతజతకో ధర్రై తరలిపోతుంటే**
**తనువెల్ల బోళతనమున్నోడివి**
**ఎమ్మటే నిలువెల్ల కరిగిపోతవు**
**అవి మతికొచ్చినప్పడల్లా..**
**దండ కడియానికి దండమైతవు**

ముంజేతి మురుగుల్ని ముద్దాడుకుంటవు తాను ప్రాణానికి ప్రాణమై పెంచుకున్న మందబేరం వేసిన రోజు ఎంతో బాధ పడుతడు. అయినా పొట్ట కూటికోసం తప్పదు కదా! తరలిపోతున్న మందను చూసి నిలువెల్లా కరిగిపోయే దయా హృదయుడు గొర్రెల కాపరి.

**సుట్టల పొవాకు ఇచ్చుకు-నేకాడ**
**లగ్గం కాయంజేసుకు-న్నోళ్ళు..**
**మూలకు కూసవెట్టి మూల్గ-బొక్కలేసినోళ్ళు..**
**కర్రపుల్ల కల్లుదెచ్చి కంచుట్ల తా-పినోళ్ళు..**
**నీ అసొంటి ఆత్మగల్లోలందరూ**
**ఎల్లిపోతుండ్రని దరువుజెడ్డవా తాతా..**
**నువ్వీ భూమ్మీద పుట్టినందుకు**
**నీకీ రాజ్యం బాకీవడ్డది**
**నీ కాన్దాన్ వల్లనే ఊరి ఖదర్**
**పెరిగిందని నీకు తెలుసో లేదో**
**నీ మంచితనమే మాకిక**
**మల్లన్న కథ**
**నీ బతుకు పాఠమే మాకు**
**బీరప్ప పాట**

సుట్ట పొగాకు ఇచ్చుకునే కాడ లగ్గం ఖాయం చేసుకోవడం అనేది ఆర్థిక బంధాల కంటే మానవీయ బంధాలకే విలువ ఇస్తారని తెలియ చెప్పడమే. కర్ర పుల్లటి కల్లుబోసినా, మూలకు కూర్చోబెట్టి మూల్గ బొక్కలు వేసినా అది గ్రామీణుల స్వచ్ఛమైన ఆత్మీయతకు చిహ్నం. ఆ ఆత్మీయతను లోపిస్తున్నాయి అన్న కవి ఆవేదన కూడా ఈ కవిత్వ పాదాలలో ధ్వనిస్తుంది. నీ ఖాన్ దాన్ వల్లనే ఊరి ఖదర్ పెరిగిందనడం ఆనాటి మనుషుల విలువలతో కూడిన జీవితాలను ప్రతిఫలిస్తుంది.

**మోర్దోపు తొడేల్లనుండి**
**మందనెట్ల కాసినవో కానీ**
**మనిషి ముఖం తొడేల్ల మధ్య**
**ఇప్పుడు ఇమడలేక పోతుంటివి**

అడవులలో తోడేళ్ల నుండి మందను కాపాడడానికి గొర్రెల కాపరులు చేసే సాహసం ఎంతో గొప్పది. పురుగు పుట్రను లెక్క చేయక క్రూర మృగాలను సైతం ధిక్కరిస్తూ వారు చేసే జీవిత ప్రయాణం ఎంతో సాహసోపేతమైనది. అయినా దళారుల తోడేళ్ల నుండి తనను తాను కాపాడుకోలేక పోతున్నాడు. మేక వన్నె పులుల వంటి స్వార్థపూరిత మనుషుల మధ్య ఇమడలేకపోతున్నాడన్న వాస్తవాన్ని కవి ఈ కవితలో ఆవిష్కరించారు.

**ఆకాశానికి హారతులిచ్చిన**
**గొర్రె గిట్టెల ధూళి సాక్షిగా..**
**చరిత్ర సాల్లల్లో పారే**
**నీ చెమట పాయల తడి**
**నిచ్చెం నిన్ను పచ్చని పాటై**
**పాడుకుంటూనే ఉంటది తాతా..**
**పాడుకుంటూనే ఉంటది**

గొర్రె గిట్టల దూళి ఆకాశానికి హారతులు ఇవ్వడం కవి గొప్ప ఊహ. శ్రమజీవి ని కవిత్వ పల్లకిలో కూర్చోబెట్టి సాహిత్యవీధులలో ఊరేగించిన కవిత ఇది. శ్రీనన్న యాదవ జీవిత బతుకు చిత్రాన్ని చేయి తిరిగిన చిత్రకారుడి వలె కవిత్వ కాన్వాస్ పై ఆవిష్కరించాడు. ఈ కవిత యాదవ సాంస్కృతిక బీరప్ప పాట. అస్తిత్వ సాహిత్యంలో చెరగని సంతకం.





- డాక్టర్ సాగర్ల సత్తయ్య
7989117415

## కూచిపూడి గురువు జాహ్నవి రెడ్డికి డాక్టరేట్



**విశ్వంభర, బోడుప్పల్:** మేడ్చల్ జిల్లా బోడుప్పల్ కార్పొరేషన్ లోని నాట్య కళాభారతి కూచిపూడి నాట్యాలయం ప్రముఖ కూచిపూడి నృత్య గురువు నామిరెడ్డి జాహ్నవి రెడ్డి కి గౌరవ డాక్టరేట్ లభించింది. తమిళనాడు రాష్ట్రంలోని హోసూరు లో ఈ నెల శనివారం ఏషియన్ ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ కూచిపూడి కళా రంగంలో ఆమె చేస్తున్న విశిష్ట సేవలను గుర్తించి గౌరవ డాక్టరేట్ తో సత్కరించింది. ఈ గౌరవ డాక్టరేట్ ను ప్రముఖుల చేతుల మీదుగా ఆమె అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కళా రంగంలో తాను చేస్తున్న సేవలను గుర్తించి గౌరవ డాక్టరేట్ అందజేయడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కే ఏ మనోకరన్, డాక్టర్ కరాటే ఏపీ శ్రీనాథ్, శ్రీ ఆదిత్య స్వామీజీ, డాక్టర్ ఎస్ గుణశేఖరన్, డాక్టర్ డి దేవ సింగమని, డాక్టర్ ఎస్ రవిచంద్రన్, జామేస్, డాక్టర్ అరుణ్ చిన్న దొరై, స్మిత ఎం తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం సంబరం రేషన్ షాపుల్లో పంపిణీ షురూ



**విశ్వంభర, ఇనుగుర్తి:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేస్తున్న సన్న బియ్యం పంపిణీ ప్రారంభం కావడంతో వినియోగదారులు సంబరంగా తీసుకు పోతున్నారు. మండలంలోని ఇనుగుర్తి తో పాటు చిన్ననాగారం, చిన్న ముప్పారం, కోమటిపల్లి తదితర జిపి ల పరిధిలోని 14 చౌక ధరల షాపుల్లో ఆర్ఐ నరసింహారావు గురువారం పంపిణీ ప్రారంభించారు. చిన్ననాగారం బైరు సావిత్ర, చెడుపాక వెంకన్న రేషన్ షాపుల్లో ఆర్ ఐ బియ్యం పంపిణీ ప్రారంభించగా కాంగ్రెస్ నాయకులు బైరు అశోక్ గౌడ్, తుమ్మనపల్లి సతీష్ చారి, దాసరి ప్రకాష్, బత్తిని ఐలయ్య, కొయ్యడి యాకాంతం, బైరు యాదగిరి, బైర్ వినయ్, బైరు శ్రీనివాస్, బైరు రాజేష్ గౌడ్, కమటం రామచంద్రు తదితరులు పాల్గొన్నారు.

## సన్నబియ్యాన్ని ప్రారంభించిన గ్రామ నాయకులు



**విశ్వంభర, కేశంపేట:** కేశంపేట మండల పరిధిలోని భోదునంపల్లి గ్రామ నాయకుల ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన పేదల సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి పేదల కొరకు హామీలను అమలు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డీలర్ వెంకటయ్య, ఎదిరే నాగేశ్వర్, పిప్పళ్ళ అశోక్ ఎదిరే వెంకటేష్, చాకలి నరసింహ, ఎదిరే శ్రీకాంత్, మెలిగిరి యాదయ్య పి చెన్నయ్య పి రాధాకృష్ణ, పి జగదీష్ బి యాదగిరి, ఎదిరే మల్లయ్య ఎన్నం రవీందర్ రెడ్డి, ఎదిరే మహేష్, గోరిగే కోటేశ్వర్, తర్రా హరేందర్, పిప్పళ్ళ శ్రీను, పిప్పల కిట్టు, పి శ్రీను, చాకలి మల్లేష్ పాల్గొన్నారు.

## సామాన్యులకి అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

### బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి భాస్కర వెంకటరమణ



**విశ్వంభర, మహాదేవపూర్:** కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం మరో అద్భుతమైన పథకాన్ని ఆవిష్కరించి పేదవారి మనసుకి మరింత చేరువైందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి భాస్కర వెంకటరమణ అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతీ పేదవాడికి సన్న బియ్యం అందించే సాహసోపేతమైన నిర్ణయాన్ని తీసుకోని ప్రజల ముఖాలలో చెరగని చిరునవ్వు లను అందించిందన్నారు. సంపన్నులవే అనుకున్న సన్న బియ్యం సామాన్యులకి కూడా అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీ ప్రజా రాష్ట్ర ప్రభుత్వం కే దక్కిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పై అదనంగా వేల కోట్ల రూపాయల భారం పడుతున్న ప్రజా సంక్షేమం కోసం భరిస్తుందని, అది కాంగ్రెస్ పార్టీ నిబద్ధత కు నిదర్శనమన్నారు. అంతేకాకుండా దీనితో మిల్లర్ల అక్రమాలకు తెరదించి అక్రమాలకు అడ్డుకట్ట వేసిందనినారు. పిడిఎస్ బియ్యం అక్రమంగా తరలించి సొమ్ము చేసుకున్న ఆక్రమార్కులపై కొరడా ఝులిపించనుందని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన అప్పులను చెల్లిస్తూ ఓ వైపు ఇంతటి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా కూడా ఇంతగా ఆలోచన చేస్తుంది రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అందించేందుకు సిద్ధంగా ఉందని పలు సందర్భాలలో మన మంత్రిదుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రస్తావించడంతో కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.

## మండల ప్రజా పరిషత్ కార్యాలయం, రేషన్ దుకాణాలను తనిఖీ చేసిన కలెక్టర్



**విశ్వంభర, మహబూబాబాద్:** దంతాలపల్లి, చిన్నగూడురు మండలాలలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని, రేషన్ దుకాణాలను జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలోని పలు రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజీవ్ యువ శక్తి పథకం ద్వారా ఆన్లైన్, ఆఫ్ లైన్ లో వచ్చిన దరఖాస్తు వివరాలను పరిశీలించారు. విద్యార్థులకు కావాల్సిన ధృవీకరణ పత్రాలను సత్వరమే అందించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం దంతాలపల్లి ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేశారు.అదేవిధంగా దంతాలపల్లి, చిన్నగూడురు మండలాలలోని బీరిశెట్టిగూడెం, జయ్యారంలో రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీని పరిశీలించారు. రేషన్ దుకాణం ద్వారా పంపిణీ సాఫీగా జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. సన్న బియ్యం నాణ్యతను పరిశీలించిన కలెక్టర్ కోటాకు అనుగుణంగా బియ్యం నిల్వలు అందుబాటులో ఉన్నాయా అని ఆరా తీశారు. స్టాక్ రిజిష్టర్ ను తనిఖీ చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీలో ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ తనిఖీలో మండల ప్రజా పరిషత్ అధికారులు, తహసీల్దార్లు, పౌరసరఫరాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ ప్లాంటు పారంబించిన ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి




**విశ్వంభర, పాలకుర్తి:** పాలకుర్తి నియోజకవర్గంలోని దేవరుప్పల మండలం గొల్లపల్లి గ్రామంలో ఎస్.డి.ఎఫ్ నిధుల నుండి రూ. 5 లక్షల వ్యయంతో నిర్మించిన వాటర్ ప్లాంట్‌ను ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే శ్రీమతి యశశ్విని రెడ్డి ప్రారంభించారు. అనంతరం అంగన్ వాడి కేంద్రాన్ని పరిశీలించి వసతులను గూర్చి అడిగితెలుసుకున్నారు. గ్రామ పంచాయితి వద్ద సన్నబియ్యం పంపిణి చేశారు. కాంగ్రేస్ పార్టీ కార్యాలయంలో దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలో పాల్గొని ఆయ చిత్రం పటానికి పూల మాల వేసి నివాళ్ళుఅరించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యం ప్రజలకు మౌలిక సదుపాయాలను అందించడమేనని తెలిపారు. శుద్ధమైన త్రాగునీరు అందించేందుకు ఈ వాటర్ ప్లాంట్ ఎంతో ఉపయోగపడుతుందనిఅలాగే కళ్యాణలక్ష్మి షాది ముబారక్ పథకాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పేద కుటుంబాల్లో అమ్మాయిల పెళ్లిళ్లు తల్లిదండ్రులకు భారం కాకూడదని, ఈ పథకాల ద్వారా ఆర్థిక సహాయాన్ని అందించడంతో పాటు, ప్రతి అమ్మాయి జీవితాన్ని వెలుగులు నింపేలా చేయడం మా ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఎలాంటి సమస్య వచ్చినా, మీ ఎమ్మెల్యేగా నేను మీకు అండగా ఉంటాను అన్నారు.పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, రోడ్లు, మంచినీటి సరఫరా, విద్యుత్, ఆరోగ్యం, విద్య వంటి రంగాల్లో అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందనన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మహిపాల్ రెడ్డి, ఎంపీడీవో లక్ష్మినారాయణ, టిపీసీసీ సభ్యుడు డాక్టర్.లక్ష్మీ నారాయణ నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు, మాజీ మండల అధ్యక్షుడు ఉప్పుల సురేష్ బాబు, మండల యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న, మహిళా మండల అధ్యక్షురాలు భోగాల మాలతి రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షుడు వెంకన్న,ఎస్సీ,ఎస్టీ, బిసి అధ్యక్షులు ఇనుముల నాగరాజు,భూక్యా సజ్జన్,కాడబోయిన గణేష్, ఎన్.ఎస్.యూ.ఐ అధ్యక్షుడు కొంగరి ఉమేష్, మండల నాయకులు బోనగిరి యాకస్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## సమాజ శ్రేయస్సు కోసం కృత్రిమ మేధ గీతం అంతర్జాతీయ గ్రీన్ ఏఐ-2025 సదస్సులో వక్తలు



**విశ్వంభర, సంగారెడ్డి:** సామాజిక శ్రేయస్సు కోసం కృత్రిమ మేధ (ఏఐ)ని ఉపయోగించుకోవడానికి ప్రభుత్వాలు, పరిశ్రమలు, విద్యా సంస్థల మధ్య అంతర్జాతీయ సహకారం అవసరమని విద్యావేత్తలు, నిపుణులు అభిప్రాయపడ్డారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 'గ్రీన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఇండస్ట్రియల్ అప్లికేషన్స్' (గ్రీన్ ఏఐ-2025) అనే అంశంపై నిర్వహిస్తున్న రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు గురువారం జ్యోతి ప్రజ్వలనతో లాంఛనంగా ప్రారంభమైంది. హైదరాబాదులోని మహీంద్రా విశ్వవిద్యాలయ ఎమెరిటస్ ప్రొఫెసర్ అరుణ్ కుమార్ పూజారి, ఒడిశాలోని ఫకీర్ మోహన్ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ సచ్చిదానంద దేహూరి వంటి విద్యావేత్తలు ఈ సదస్సుకు శ్రీకారం చుట్టారు. సదస్సు సావనీర్ ను ఆవిష్కరించారు. ప్రొఫెసర్ అరుణ్ 'ఇంటర్ ప్రెటబుల్ క్లస్టరింగ్'పై లోతైన అవగాహన కల్పించేలా కీలకోపన్యాసం చేశారు. గ్రీన్ ఏఐ అభివృద్ధి చెందుతున్న రంగమని, ఇటువంటి ట్రెడింగ్ రంగంపై గీతం అంతర్జాతీయ సదస్సును ఏర్పాటు చేయడం ముదావహమన్నారు. స్థిరమైన కృత్రిమ మేధస్సు యొక్క ఔచిత్యాన్ని వివరిస్తూ, ఈ అభివృద్ధి చెందుతున్న రంగంలో అన్వేషించమని పరిశోధకులను ఆయన ప్రోత్సహించారు. ఈ సదస్సు ఏఐ, అధిక-పనితీరు గల కంప్యూటింగ్ లో కొత్త పరిశోధనా మార్గాలు, వినూత్న అంశాలతో స్ఫూర్తిస్తుందని ప్రొఫెసర్ అరుణ్ ఆశాభావం వ్యక్తపరిచారు.దక్షిణ కొరియాలోని యోన్సే విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ సంగ్-బే చో వర్చువల్ గా 'డీప్ లెర్నింగ్ పై ఇటీవలి వినూత్న రచనలు: సాఫ్ట్ కంప్యూటింగ్ ల్యాబ్ యొక్క దృక్పథాల'పై కీలకోపన్యాసం చేశారు. స్థిరమైన అభివృద్ధిని ప్రోత్సహిస్తూనే ప్రపంచ సవాళ్లను పరిష్కరించడంలో ఏఐ యొక్క అపారమైన సామర్థ్యాన్ని, నైతిక ఏఐ విస్తరణ అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. ఏఐని ఉపయోగించుకోడంలో భారతదేశం, కొరియా మధ్య సహకారం ఎందుకు ఉండకూడదని ప్రొఫెసర్ సంగ్-బే ప్రశ్నించారు.ప్రొఫెసర్ సచ్చిదానంద దేహూరి 'మెషిన్ లెర్నింగ్ లో పరేటో ఫ్రంట్ ను వెలికితీయడం'పై ఉపన్యసిస్తూ, ఏఐ-ఆధారిత పరిష్కారాలలో ఆప్టిమైజేషన్ పద్ధతులపై విలువైన అంతర్దృష్టులను అందించారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి స్కూల్ ఆఫ్ టెక్నాలజీ అసోసియేట్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్.సీతారామయ్య అధ్యక్షత వహించారు. సీఎస్ఈ విభాగాధిపతి ప్రొఫెసర్ షేక్ మహబూబ్ బాషా అతిథులను స్వాగతించి, సత్కరించారు. ప్రపంచ వ్యాప్తంగా 262 పరిశోధనా పత్రాలు ఈ సదస్సులో సమర్పించారని, వాటిలో 40 పత్రాలు స్ప్రింగర్ ప్రచురణకు ఎంపికైనట్టు సదస్సు నిర్వాహకుడు డాక్టర్ శరత్ చంద్ర నాయక్ వెల్లడించారు. మరో రెండు పోస్టర్లను కూడా ఎంపిక చేశామన్నారు.

## తోషిబా సహకారంతో ప్రభుత్వ పాఠశాలకు, అంగన్వాడి సెంటర్, ప్రాథమిక హెల్త్ సెంటర్లకు చేయూత



**విశ్వంభర, సంగారెడ్డి:** పటాన్ చేరు నియోజకవర్గం పరిధిలోని రుద్రారం గ్రామపంచాయతీ ఆవరణలో ఎంపీఓ హరి శంకర్ గౌడ్, ఈవో రాజ్ కుమార్ ఆధ్వర్యంలో తోషిబా పారిశ్రామిక యజమాన్యం సహాయ సహకారంతో ప్రభుత్వ పాఠశాలకు, అంగన్వాడిలకు, ప్రాథమిక హెల్త్ సెంటర్లకు కావలసిన సామాగ్రిని అందజేసే కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, ఎంపీటీసీలు మన్నె రాజు, హరి ప్రసాద్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఇరువురు మాట్లాడుతూ తోషిబా మేనేజింగ్ డైరెక్టర్ మోటో, జనరల్ మేనేజర్ రామకృష్ణ వీరి సహకారంతో సిఎస్ఆర్ నిధుల సహాయ సహకారాలతో గ్రామ అభివృద్ధి కోసం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ పాఠశాలలో 22 సీసీ కెమెరాలను, పిల్లలు కూర్చోడానికి స్కూల్ బల్లలు, కంప్యూటర్స్, అంగన్వాడి సెంటర్లకు వంట సామాగ్రిని, ప్రాథమిక హెల్త్ సెంటర్ కు త్రాగు నీరు శుద్ధి చేసే యంత్రాన్ని అందజేశారు. విద్యార్థి విద్యార్థినిలకు స్కూల్ యూనిఫామ్ అందజేసి అనంతరం తోషిబా యాజమాన్యం మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయిలో ఉండాలని రుద్రారం గ్రామంలో చదువుకున్న విద్యార్థులు తోషిబా కంపెనీలో పెద్ద ఉద్యోగాలు సాధిస్తే మాకు మీ గ్రామానికి ఎంతో పేరు తెచ్చిన వారవుతారని వారు కొనియాడారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, పిఏ సిఎస్ చైర్మన్ పాండు, ఎంపీటీసీలు మన్నే రాజు, హరి ప్రసాద్ రెడ్డి మరియు పాలకమండలి తోషిబా పరిశ్రమ యాజమాన్యానికి శాలువాతో సన్మానించారు. తోషిబా పరిశ్రమ యాజమాన్యం సహాయ సహకారాలు మా గ్రామానికి ఎల్లవేళలా ఉండాలని మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ హరిశంకర్ గౌడ్, ఈవో రాజ్ కుమార్, తాజా మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, ఎంపీటీసీలు మన్నె రాజు, హరి ప్రసాద్ రెడ్డి, పాలకమండలి, గ్రామపంచాయతీ సిబ్బంది, జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు, ప్రాథమిక హెల్త్ సెంటర్ డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## చీటి.జి.ఎస్.ఆర్.టి.సి కార్గో ద్వారా సీతారాముల కళ్యాణ తలంబ్రాలు

- ఈ సదవకాశాన్ని ప్రజలు సద్వినియోగ పరుచుకోవాలి
- బట్టు శ్రీనివాస్ కేసముద్రం స్టేషన్ మాజీ సర్పంచ్

**విశ్వంభర, కేసముద్రం:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో ఏప్రిల్ 6న సీతారాముల కళ్యాణం జరుగుతుండగా, ఈ కార్యక్రమానికి వెళ్లలేని భక్తుల కోసం స్వామివారి కళ్యాణ తలంబ్రాలను టిజీఎస్ఆర్టిసి కార్గో సేవల ద్వారా బుక్ చేసుకుని, వాటిని పొందవచ్చని కేసముద్రం స్టేషన్ మాజీ సర్పంచ్ బట్టు శ్రీనివాస్ తెలిపారు. గురువారం కేసముద్రంలో స్వామివారి కల్యాణానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బట్టు శ్రీనివాస్ మాట్లాడుతూ కేసముద్రం మున్సిపాలిటీ లోని కార్గో కార్యాలయంలో ముందస్తుగా భక్తులు శ్రీ సీతారాముల కళ్యాణ తలంబ్రాల కోసం రూ.151 చెల్లించి బుక్ చేసుకోవాలని తెలిపారు. మున్సిపాలిటీలోని, మండల కేంద్రంలోని ప్రజలందరూ ఆ సీతారాముల కరుణాకటాక్షాలు పొందాలని ఈ సదవకాశాన్ని అందరూ సద్వినియోగపరుచుకోవాలని విజ్ఞప్తి చేశారు. పూర్తి వివరాల కోసం కేసముద్రం కార్గో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ వేలాద్రి సెల్ నెం 9154298968, కార్గో ఆఫీస్ నెంబర్ 9100477150, కేసముద్రం 91214 44477 నంబర్లను సంప్రదించాలని సూచించారు.



## శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలకు రూ. 1,51,000 ల విరాళం



**విశ్వంభర, షాద్ నగర్:** అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు, భరత జాతికి ఆదర్శ పురుషుడు, ఇక్ష్వాకు వంశ కుల భూషణుడు, దశరథ నందనుడు శ్రీరాముడు అంతటి మహోన్నత వ్యక్తిత్వం కలిగిన శ్రీ రాముని నవమి ఉత్సవాలు ప్రతి సంవత్సరం భారతదేశ మొత్తం జరుపుకోవడం, శ్రీరామనవమి ఉత్సవాల సందర్భంగా హిందూ ధార్మిక సంఘాలు, భారతదేశ ప్రజలందరూ భక్తి పారవశ్యంతో శ్రీరాముని ఆలయాలను సందర్శించి భక్తి ప్రపత్తులతో పూజలు నిర్వహించడం ఆనవాయితీ. అలాంటి శ్రీరామనవమి ఉత్సవాలను అద్భుతంగా నిర్వహించాలనే ఉద్దేశంతో మన షాద్ నగర్ పట్టణానికి చెందిన గిరి మోని భరత్, కుందన్, కొట్టె ప్రవీణ్, ఇస్నాతి జలందర్, శ్రీ శైలం గౌడ్ గౌడ్ లడ్డు లు రూ. 1,51,0000లు విరాళాన్ని స్థానిక మాజీ ఏమ్మెల్యే పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సిములు కు అందచేసినారు. ఇట్టి కార్యక్రమం లో మాజీ మున్సిపల్ కో అప్షన్ సభ్యులు ఒగ్గు కిషోర్, భూపాల్, సాయి ఈశ్వర్ రెడ్డి, మహేష్, రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ లెవెల్ లో గోల్డ్ మెడల్



**విశ్వంభర, మేడిపల్లి:** మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండల పరిధిలోని శ్రీ అక్షర పాఠశాలలో విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకై అపెక్స్ ఇన్స్టిట్యూట్ వారి ఆధ్వర్యంలో ఐఐటి, జేఈఈ/ నీట్ పరీక్షలు గత శనివారం రోజున నిర్వహించారు. ఈ పరీక్షలలో సదాఫ్ అంజుమ్, ఖలీల్ ఉత్తీర్ణత సాధించి, నేషనల్ లెవెల్ లో గోల్డ్ మెడల్ మరియు సర్టిఫికెట్స్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ యాదవ్ చేతుల మీదుగా గురువారం మెడల్స్ అందుకున్నారు. పిల్లలు సాధించిన ఈ ఉత్తీర్ణతను ప్రధానోపాధ్యాయులు గర్వంగా భావిస్తూ విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు కాజా ఖాన్ పాల్గొన్నారు.

## తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య జయంతి



**విశ్వంభర, కడ్తాల్:** భూమికోసం భుక్తి కోసం ప్రాణాలర్పించిన దొడ్డి కొమరయ్య 96వ జయంతి పునస్కరించుకుని రాష్ట్ర మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు కడ్తాల్ మండల పర్యటనలో భాగంగా మండల కేంద్రంలోని చౌరస్తాలో ఆయన చిత్ర పటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ కల్వకుర్తి శాసనసభ్యులు జయపాల్ యాదవ్, మాజీ జడ్పిటిసి దశరథ్ నాయక్, సింగిల్ విండో చైర్మన్ వెంకటేష్, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కడారి రామకృష్ణ, వెంకటేష్, యాదయ్య, కృష్ణయ్య, కురుమ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## చదువే లక్ష్యం కావాలి ఎస్ఐ లు రమేష్ బాబు, సునంద



**విశ్వంభర, ఇనుగుర్తి/ నెల్లికుదురు:** విద్యార్జన వయసులో చదివే లక్ష్యంగా ముందుకు వెళ్లాలని నెల్లికుదురు ఎస్ఐ చిర్ర రమేష్ బాబు,షీ టీం ఎస్ఐ సునంద విద్యార్థులకు సూచించారు. ఎస్ పి సుధీర్ రామ్నాథ్ కేక న్ ఆదేశాల మేరకు నెల్లికుదురు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇనుగుర్తి మండల చిన్న ముప్పారం హైస్కూల్లో మహిళల రక్షణ చట్టాలు, షీ టీం విధులు, సైబర్ నేరాలు, గంజాయి తో పాటు ఇతర మత్తు పదార్థాలు, మైనర్ డ్రైవింగ్ లపై బాల బాలికలకు గురువారం సంయుక్త అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ లు పలు సూచనలు ఇస్తూ..డయల్ 100 ప్రాముఖ్యత, సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి రక్షణ, సెల్ఫ్ కాన్ఫిడెన్స్, సెల్ఫ్ డిఫెన్స్ మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాలు, సోషల్ మీడియా వల్ల జరిగే నష్టాలు, లాభాలు గతంలో జరిగిన నేరాలు, నేరాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. ఎవరైనా మహిళలను వేధించడం, అవహేళనగా మాట్లాడటం, ఉద్దేశపూర్వకంగా వెంబడించడం లాంటివి చేస్తే వెంటనే మహబూబాబాద్ షీ టీం వాట్సాప్ నెంబర్ 8712656935 - 7901142009 నెంబర్లకు లేదా డయల్ 100 కు ఫోన్ చేసి సమాచారం అందించాలని, అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. హెచ్ఎం రవీందర్, టీచర్స్ బృందం, పేరెంట్స్, పోలీసులు, షీటీం సిబ్బంది రమేష్, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## 217 వ రోజు అన్నదానం



**విశ్వంభర, నార్కెట్ పల్లి:** నార్కెట్ పల్లి గ్రామానికి చెందిన యాపాల శంకర్ రెడ్డి శ్రీలత గార్ల కుమారుడు యపాల సాయి గణేష్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మనం స్వచ్చంద సంస్థ ఆధ్వర్యంలో 217 వ రోజు నిరుపేదలు, బాటసారులు, నిస్సహాయులకు 100 మందికి అన్నదానం చేయడం జరిగింది. నార్కెట్ పల్లి లో మనం స్వచ్ఛంద సంస్థ నిర్వహిస్తున్న ప్రతిరోజూ ఉచిత భోజనం కార్యక్రమం కు దాతలు సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పాశం శ్రీనివాసు రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జలా సైదులు వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గట్టిప్పలపల్లి గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలి



**విశ్వంభర, కడ్తాల్:** కడ్తాల్ మండలం బోయిన గుట్ట తండాలో అంబేద్కర్, గాంధీ విగ్రహాల ఆవిష్కరణకు విచ్చేసిన మాజీ మంత్రి హరీష్ రావు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి కి గట్టు ఇప్పలపల్లి గ్రామాన్ని మండలంగా ప్రకటించాలని, అసెంబ్లీలో, శాసనమండలిలో చర్చ పెట్టి, ప్రభుత్వాన్ని తలకొండపల్లి మండలం గట్టు ఇప్పలపల్లి గ్రామాన్ని మండలం చేయాలని కోరాలని గట్టు ఇప్పలపల్లి జేఏసీ నాయకులు మద్దతు తెలుపుతున్న గ్రామ పంచాయతీల తీర్మానాలను, ఎమ్మెల్సీకి, హరీష్ రావు కి గురువారం అందజేశారు. దీనికి హరీష్ రావు స్పందిస్తూ ఈ విషయాన్ని అసెంబ్లీలో గట్టు ఇప్పలపల్లి గ్రామాన్ని మండల కేంద్రంగా చేయాలని ప్రభుత్వాన్ని కోరుతానని తెలియజేశారు. అదేవిధంగా త్వరలో దీక్ష శిబిరం దగ్గరకి వచ్చి మద్దతు తెలిపాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు ముకురాల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## శివ జ్ఞానపీఠంలో గీతా పారాయణం.



**విశ్వంభర, నార్కట్ పల్లి:** మండలంలోని చెరువుగట్టు గ్రామంలో గల శ్రీ సోమేశ్వర శివ జ్ఞానపీఠంలో శ్రీరామనవమి నవరాత్రులు పురస్కరించుకొని గురువారం నకిరేకల్ గీతా పారాయణ బృందం చే భక్తిశ్రద్ధలతో గీతా పారాయణం నిర్వహించారు. కార్యక్రమం అనంతరం అన్నప్రసాద వితరణ నిర్వహించారు. కార్యక్రమం లో శివ జ్ఞానపీఠం చైర్మన్ పోతులపాటి అరుణ, ఉత్తరాది గారి జయారపు రామకృష్ణ, చెరువుగట్టు దేవస్థానం ప్రధాన అర్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## నూతన డిఎస్పీ ని కలిసిన సూర్యాపేట టౌన్ సిఐ, ఎస్ఐలు



**విశ్వంభర, సూర్యాపేట:** సూర్యాపేట నూతన డిఎస్పీగా బాధ్యతలు చేపట్టిన డీఎస్పీ పార్థసారధిని సూర్యాపేట సీఐ వీర రాఘవులు, ఎస్ఐ లు ఏడుకొండలు, సాయిరాం, సైదులు, ఆంజనేయులు, ప్రవీణ్ కుమార్ డీఎస్పీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. డీఎస్పీ మాట్లాడుతూ.. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణకు పటిష్ట చర్యలు తీసుకుంటామన్నారు. బెట్టింగ్, పేకాట తదితర అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. స్థానిక సమస్యలపై అవగాహన పెంచుకుని.. సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ ప్రజలకు మెరుగైన శాంతిభద్రతలు అందిస్తామన్నారు. ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా ప్రజలు తన దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు.

## చెన్నకేశవ స్వామికి పంచామృత అభిషేకం

**విశ్వంభర, సూర్యాపేట:** మున్సిపాలిటీ పరిధిలోని పిల్లలమర్రి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం నందు గురువారం రోహిణి నక్షత్ర సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై రఘువరన్ ఆచార్యులు స్వామివారికి పంచామృత అభిషేకం ఘనంగా నిర్వహించి తదుపరి వస్త్రాలంకరణ చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. అర్చకులు మాట్లాడుతూ... ప్రతి నెల రోహిణి నక్షత్రం రోజున పంచామృత అభిషేకం నిర్వహిస్తామని చెన్నకేశవ స్వామి వారు బావిలో వెలసినారు కాబట్టి ఇక్కడ స్వామికి అభిషేకం ఎంతో ప్రీతి అన్నారు. ప్రతి నెల రెండవ శనివారం సాయంత్రం సహస్ర దీపాలంకరణ సహిత ఊంజల్ సేవ, పౌర్ణమి ముందు వచ్చే శుక్ల పక్ష ఏకాదశి రోజున స్వామి వారి మాస కళ్యాణం, ప్రతి శుక్రవారం పుష్పాలంకరణ సేవ, నెలలో 3వ ఆదివారం మూల మంత్ర హోమం నిర్వహించి భక్తులకు స్వామి వారి మంగళా శాసనములు భక్తులకు అందిస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మెన్ గుకంటి రాజబాబు రెడ్డి, అంకం భిక్షం, మహిళా భక్తులు ముడుంభై సారిక, మల్లీశ్వరి, సువర్ణ, అహల్య, విజయ లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతిరావు పూలే ఎక్స్ లెన్సీ అవార్డు 2025కు ఆర్. కృష్ణయ్య ఎంపిక



**విశ్వంభర, బషీర్ బాగ్:** బీసీ దళపతి ప్రస్తుత పార్లమెంట్ సభ్యులు రాజ్యసభ ఆర్ కృష్ణయ్యకు ఈ ఏడాది మాత్మ గాంధీ జ్యోతిరావు పూలే ఎక్స్ లెన్సీ అవార్డు 2025 ను ఎంపిక చేసినట్లు తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ మహమ్మద్ అక్తర్ అలీ నేడు ఒక పత్రిక ప్రకటనలు తెలిపారు. గురువారం రాష్ట్ర శాఖ కార్యాలయంలో జరిగిన కార్యవర్గ సమావేశంలో తెలంగాణ రాష్ట్రం నుంచి ఒక్కరికి ఇచ్చే అవార్డును ఆర్ కృష్ణయ్యకు ఎంపిక చేశామన్నారు. ఈనెల 11న ఉదయం 11 గంటలకు విద్యానగర్లోని తన నివాసం బీసీ భవన్ లో సమావేశం హాల్లో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి పురస్కరించుకొని అవార్డు ప్రధానం చేయనున్నట్లు వారు వెల్లడించారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్యకు శాలువా, పూలమాల, మెమొంటో సన్మాన పత్రంతో ఘనంగా సన్మానిస్తున్నట్టు తెలిపారు. ఆర్ కృష్ణయ్య ఉస్మానియా యూనివర్సిటీ లో ఎల్ఎల్ఎం మొదటి ర్యాంక్, 1982 లో ఎంఏ యూనివర్సిటీ మెరిట్ రెండో ర్యాంకు 1984లో 1982 ఉస్మానియా యూనివర్సిటీ పీజీ లా కళాశాల విద్యార్థి సంఘం అధ్యక్షులుగా 95 శాతం ఓట్లు సాధించారనీ పేర్కొన్నారు. 1973 -75 హాస్టల్ విద్యార్థి సంఘం అధ్యక్షులుగా, 1978లో రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం ఏర్పాటు చేసి, 1987లో బీసీ సంక్షేమ సంఘం ఏర్పాటు చేశారు. 1990లో మండల్ కమిషన్ ఉద్యమానికి రాష్ట్ర అధ్యక్షులుగా, 1972 నుంచి విద్యార్థి సంఘం నాయకుడుగా ఎన్నో ప్రశంసలు అందుకున్నారు. 1980లో రాష్ట్రంలో ప్రవేట్ ఇంజనీరింగ్ కళాశాలలో స్థాపించినప్పుడు బీసీలకు 25 శాతం అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ చిన్నారెడ్డి తో చర్చలు జరిపి విజయం సాధించారు. ఇ బీసీలకు స్కాలర్షిప్ పెట్టాలని ఆర్.కృష్ణయ్య నాయకత్వంలో బ్రాహ్మణ, వైశ్య,-రెడ్డి,వెళ్మామా, కమ్మ కాపు తదితర కులాల్లో అప్పటి ముఖ్యమంత్రి టి అంజయ్య తో చర్చలు జరిపి ఈబి సీలకు స్కాలర్షిప్లు పెట్టాలని ఒత్తిడి చేసి విజయం. ప్రతి సమస్య పరిష్కారానికి ధర్నాలు, ప్రదర్శనలు,రాస్తారోకోలు గెరావులు ఆఫీసుల ముట్టడి, అసెంబ్లీ ముట్టడి లాంటి ఆందోళన ఉద్యమాలు 50 సంవత్సరాలుగా నిరంతరం బీసీ సంక్షేమ అభివృద్ధికై ఎనలేని కృషి చేశారన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ నియమాకాల్లో 27 శాతం రిజర్వేషన్లు అప్పటి ప్రధానమంత్రి పీవీ నరసింహారావు తో చర్చించి విజయం సాధించారు. ఏ పార్టీ కూడా కృష్ణయ్యను నాయకుడిగా తయారు చేయలేదు. ఆయన కృషితో రాత్రింబవళ్లు నిజాయితీగా సేవ చేయడంలో ఉద్యమాలకు న్యాయకత్వం వహించడంలో ప్రజలే ఆయనను నాయకుడిగా గుర్తించారు.

## మహేశ్వరం మండలాన్ని ఫ్యూచర్ సిటీలో కలిపి వరకు పోరాటం కొనసాగిస్తాం

- జే ఎ సి నాయకులు / భారీ ఎతున బైక్ ర్యాలీతో కలెకర్ కు వినతి పత్రం
- నాయకులు అంధరం చితశుధితో కలిసి ఉద్యమాన్ని మీుందుకు తీసుకెళ్దాం
- మహేశ్వరం జేఏసీ ఆధ్వర్యంలో ఫ్యూచర్ సిటిపై సమీక్ష సమావేశం
- మహేశ్వరం జేఏసీ చైర్మన్ ఒత్తుల రఘుపతి

**విశ్వంభర, మహేశ్వరం**: మహేశ్వరం మండల కేంద్రంలోని కర్నాటి మనోహర్ బిల్డింగ్ లోని జెఏసి నాయకుల ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉద్ధృతం చేద్దాం అని మహేశ్వరం జేఏసీ చైర్మన్ వత్తుల రఘుపతి అలాగే జేఏసీ నాయకులు అన్నారు. మహేశ్వరం మండల కేంద్రం లో మహేశ్వరం జేఏసీ ఆధ్వర్యంలో ఫ్యూచర్ సిటీపై సమీక్ష సమావేశం నిర్వహించారు. మహేశ్వరం మండల కేంద్రంలో ఉన్న 33 గ్రామాలను ఫ్యూచర్ సిటీలో కలపాలని కొద్దిరోజుల నుండి జే ఎ సీ ఆధ్వర్యంలో పోరాటం చేయడం జరుగుతుంది. జేఏసీ సమావేశంలో అన్ని పార్టీల రాజకీయ నాయకులు పాల్గొన్నారు. మహేశ్వరం మండలంను ఫ్యూచర్ సిటీలో కలిపే వరకు అన్ని గ్రామాల నుండి ప్రజాప్రతినిధులతో ఉద్యమాల ఉధృతం చేస్తూ ఈనెల 7 న సోమవారం ప్రతి గ్రామం నుండి 50 నుంచి 100 బైక్ లతో ర్యాలీగా వెళ్లి సోమవారం నాడు కలెక్టర్ కు వినతి పత్రం అంద చేయడం జరుగుతుంది. అలాగే స్థానికంగా అన్ని గ్రామ ప్రజలకు తెలిసే విధంగా ఉద్యమ కార్యాచరణ సోషల్ మీడియా వాట్సాప్ ఫేస్బుక్ ట్విట్టర్ అన్ని వేదికలను ద్వారా కలుపుతూ చేయాలని జె ఎ సి తీర్మానం చేసింది. మహేశ్వరం కలిపితేనే భవిష్యత్తు ఉంటుందని తమ పిల్లల భవిష్యత్తు కోసం కలిపేవరకు పోరాటం చేస్తామని జె ఏసి నాయకులు ముక్తకంఠంతో ప్రకటించారు. ఇప్పటికే స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి. స్థానిక ఇన్చార్జి కేఎల్ఆర్. ఎంపీ కొండ విశ్వేశ్వర్



రెడ్డి. ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు అందరూ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని మరోసారి ఉద్యమాన్ని ఉధృతం చేస్తూ మహేశ్వరం సత్తా ఏంటో చూపించాలని జేఏసీ నాయకులు తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ సీనియర్ జర్నలిస్టు ఒత్తుల రఘుపతి, జర్నలిస్టు యాదగిరి రెడ్డి, జర్నలిస్ట్ జగన్ రెడ్డి, నాయకులు కదారి జంగయ్య యాదవ్, చంద్రయ్య, అంద్య నాయక్, వర్కుల యాదగిరి గౌడ్, రాజు నాయక్, దత్తు నాయక్, సేవియా, ఉప్పుగడ్డ తండా రాజు నాయక్, కంది రమేష్, పాండు, నరసింహ, వి నరసింహ యాదవ్, జే ఎ సి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ తో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే

## సన్నబియ్యం పంపిణీ చేస్తున్న తొలి రాష్ట్రం దేశానికి మార్గదర్శకం



**విశ్వంభర, డిండి:** డిండి మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ త్రిపాఠి, ఏ ఎస్ పి మౌనిక తో కలిసి ప్రారంభించారు. లబ్ధిదారులకు దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ స్వయంగా బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఉద్దేశ్యం, సామాన్య ప్రజలకు ఆర్థిక భారం తగ్గించి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా చేయడమే. సన్న బియ్యం పథకం ద్వారా ప్రతి అర్హత కుటుంబం, నాణ్యమైన బియ్యాన్ని ఉచితంగా పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ప్రతి పేద కుటుంబం ఆకలికి గురికాకుండా, పోషకాహారాన్ని సమృద్ధిగా అందుకునేలా ఈ పథకం రూపొందించబడింది. సన్న బియ్యం పంపిణీలో ఎలాంటి అవకతవకలు జరగకుండా ప్రతి లబ్ధిదారునికి హక్కు ఉన్న వారికి సహాయం అందేలా అధికారులను పర్యవేక్షించమని అనంతరం ఎమ్మెల్యే ప్రజలతో సమావేశమై వారి సమస్యలను తెలుసుకొని బియ్యం సరఫరా విధానం, నాణ్యతపై లబ్ధిదారుల అభిప్రాయాలు స్వీకరించి, అవసరమైన చోట్ల మెరుగుదల కోసం అధికారులను ఆదేశించారు. అర్హత కలిగిన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం. తెలంగాణ రాష్ట్రంలో అర్హత కలిగిన వారందరికీ రేషన్ కార్డులు పంపిణీ చేస్తాం. ఇది నిరంతర ప్రక్రియ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో పాటు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇచ్చే కార్యక్రమం చేపట్టడం, ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ త్రిపాఠి, ఏ ఎస్ పి మౌనిక , ఆర్ డి ఓ రమణా రెడ్డి, డి ఎస్ ఓ హరీష్, తహసీల్దార్ అంబటి ఆంజనేయులు, ఎంపిడిఓ వెంకన్న , డి టీ సి ఎస్ హన్మంతు శ్రీనివాస్ గౌడ్, మండల అధికారులు, డిండి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేష్ రెడ్డి, సీనియర్ నాయకులు చింతలపూడి భాస్కర్ రెడ్డి,యాదగిరి రావు, తూమ్ బుచ్చి రెడ్డి, తూం సుమిత్ రెడ్డి, డీలర్ల సంఘం అధ్యక్షులు బద్దెల శ్రీనివాస్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గడ్డమీద సాయి, శైలేష్,సర్వయ్య నాయక్, బాధ్య నాయక్, రేఖ్య నాయక్,ఉప సర్పంచ్ వెంకటయ్య, రేషన్ డీలర్లు మంజుల శ్రీనివాస్, వెంకటయ్య,ఆనంద్, రవి, గుర్రం రాములు, పొలం లక్ష్మణ్, పోషాలు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, లబ్ధిదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ర్యాంకు సాధించ విలాయాత్ అలీ

**విశ్వంభర, హన్మకొండ:** వరంగల్ జిల్లా ఐనవోలు మండలం పున్నెలు గ్రామానికి చెందిన ఎండీ. విలాయాత్ అలీ(25) ఇటీవల ప్రకటించిన టీజీపీఎస్సీ గ్రూప్-1 ఫలితాల్లో 489.5 మార్క్స్ తో రాష్ట్రస్థాయిలో 86వ ర్యాంక్ జోనల్ స్థాయిలో బిఈ-ఈ కేటగిరిలో మొదటి ర్యాంక్ సాధించారు. విలాయాత్ అలీకి గ్రూప్-1 రోజున ఐనవోలు తహసీల్దార్ కె. విక్రమ్ కుమార్ కార్యాలయ సిబ్బంది శాలువాతో సన్మానం చేసి మెమొంటును అందజేసినారు. పూల మొక్క ఇచ్చి శుభాకాంక్షలు తెలిపినారు. విలాయాత్ అలీ మాట్లాడుతూ కష్టపడి చదివి ఏ పరీక్షలు రాసిన ర్యాంకులు సాధించవచ్చు అని అన్నారు. అదే కాక నాకు నా తల్లిదండ్రులు సహాయ సహకారాలు ఎంతో అందజేసినారు దాని ప్రతిఫలమే నాకు ర్యాంకు వచ్చిందని తెలియజేశారు. నాకు వచ్చిన ర్యాంక్ ప్రకారం డిప్యూటీ కలెక్టర్ వచ్చే అవకాశం ఉన్నట్టు తెలిసింది. దిగువ మధ్యతరగతి కుటుం బానికి చెందిన విలాయత్ అలీ తల్లిదండ్రుల ప్రోత్సాహంతో గ్రూప్-1 లో రాష్ట్రస్థాయిలో మంచి ర్యాంక్ సాధించినట్టు తెలిపాడు. సాఫ్ట్ వేర్ ఉద్యోగం వదిలి గ్రూపు -1 కి సన్నద్ధం అయ్యను అని తెలిపినారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కె. విక్రమ్ కుమార్ నాయబ్ తహసీల్దార్ కె. అనిల్ కుమార్ మండలం గిర్థవర్ శ్రీమతి రేగొండ రాణి, అదనపు గిర్థవర్ మరుపట్ల మల్లయ్య, ఎఎస్ఒ, మండల సర్వే యర్, కార్యాలయం సిబ్బంది పున్నెల్ గ్రామస్తులు పాల్గొన్నారు. అతడికి వచ్చిన ర్యాంక్ ప్రకారం డిప్యూటీ కలెక్టర్ వచ్చే అవకాశం ఉన్నట్టు తెలిసింది. దిగువ మధ్యతరగతి కుటుం బానికి చెందిన విలాయత్ అలీ తల్లిదండ్రుల ప్రోత్సాహంతో గ్రూప్-1 లో రాష్ట్రస్థాయిలో మంచి ర్యాంక్ సాధించినట్టు తెలిపాడు. సాఫ్ట్ వేర్ ఉద్యోగం వదిలి గ్రూపు -1 కి సన్నద్ధం అయ్యాను అని తెలిపారు.



# సన్న బియ్యం పంపిణీ సాఫీగా జరగాలి - హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

**విశ్వంభర, హనుమకొండ:** హనంకొండ జిల్లాలోనిరేషన్ దుకాణాల ద్వారా లబ్ధిదారులకు అందిస్తున్న సన్న బియ్యం పంపిణీ ప్రక్రియ సాఫీగా జరగాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. హనుమకొండ జిల్లా దామెర మండల కేంద్రంలో రేషన్ షాపును కలెక్టర్ గురువారం సందర్శించి, లబ్దిదారులకు స్వయంగా సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రేషన్ దుకాణానికి కేటాయించబడిన సన్న బియ్యం నాణ్యతను పరిశీలించిన కలెక్టర్, కోటాకు అనుగుణంగా బియ్యం నిల్వలు అందుబాటులో ఉన్నాయా అని ఆరా తీశారు. స్టాక్ రిజిస్టర్ ను తనిఖీ చేశారు. దానికి అనుగుణంగా బియ్యం స్టాక్ ఉందా అని పరిశీలించారు. బయోమెట్రిక్ ద్వారా రేషన్ కార్డుదారులకు బియ్యం పంపిణీ చేస్తున్న విధానాన్ని గమనించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ పథకాన్ని పకడ్బందీగా అమలయ్యే విధంగా చర్యలు చేపట్టాలని, ఎక్కడా కూడా ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని రేషన్ దుకాణాలలో సన్న బియ్యం నిల్వలు అందుబాటులో ఉండేలా



ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని సూచించారు. ఏ ఒక్క దుకాణంలోనూ సన్న బియ్యం నిల్వలు లేవు అనే ఫిర్యాదులు రాకూడదని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ రెవెన్యూ డివిజనల్ అధికారి డాక్టర్ కె.నారాయణ, తహసీల్దార్ జ్యోతి వరలక్ష్మిదేవి, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## చెన్నకేశవ స్వామికి పంచామృత అభిషేకం



**విశ్వంభర, సూర్యాపేట:** మున్సిపాలిటీ పరిధిలోని పిల్లలమర్రి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం నందు గురువారం రోహిణి నక్షత్ర సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై రఘువరన్ ఆచార్యులు స్వామివారికి పంచామృత అభిషేకం ఘనంగా నిర్వహించి తదుపరి వస్త్రాలంకరణ చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. అర్చకులు మాట్లాడుతూ... ప్రతి నెల రోహిణి నక్షత్రం రోజున పంచామృత అభిషేకం నిర్వహిస్తామని చెన్నకేశవ స్వామి వారు బావిలో వెలసినారు కాబట్టి ఇక్కడ స్వామికి అభిషేకం ఎంతో ప్రీతి అన్నారు. ప్రతి నెల రెండవ శనివారం సాయంత్రం సహస్ర దీపాలంకరణ సహిత ఊంజల్ సేవ, పౌర్ణమి ముందు వచ్చే శుక్ల పక్ష ఏకాదశి రోజున స్వామి వారి మాస కళ్యాణం, ప్రతి శుక్రవారం పుష్పాలంకరణ సేవ, నెలలో 3వ ఆదివారం మూల మంత్ర హోమం నిర్వహించి భక్తులకు స్వామి వారి మంగళా శాసనములు భక్తులకు అందిస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మెన్ గుకంటి రాజబాబు రెడ్డి, అంకం భిక్షం, మహిళా భక్తులు ముడుంభై సారిక, మల్లీశ్వరి, సువర్ణ, అహల్య, విజయ లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

## పోస్ట్ ఆఫీస్ ను సందర్శించిన విద్యార్థులు



**విశ్వంభర, ఇనుగుర్తి:** స్థానిక వాగ్దేవి స్కూల్ బాల బాలికలు కరస్పాండెంట్ చిన్నాల కట్టయ్య యాదవ్ ఆధ్వర్యంలో గురువారం పోస్ట్ ఆఫీస్ ను సందర్శించి ఎ బి పి ఎం సలీం ను తపాలా కార్యాలయం సేవలను అడిగి తెలుసుకున్నారు. ఉత్తరాలు, స్టాంపులను పరిశీలించారు. పోస్ట్ ఆఫీస్ స్కీములు, అన్ని వయస్సుల వారికి అందించే సర్వీస్ లను తెలుసుకున్నారు. వాత్సల్య పథకం పై అవగాహన పొందారు. కార్యక్రమంలో టీచర్స్ అప్సర, నవ్య, శిరీష, సైనస్ తదితరులు పాల్గొన్నారు.

## కల్లు గీత పారిశ్రామిక సహకార సంఘ ఎన్నిక



**విశ్వంభర, ఆమనగల్లు:** ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ఆమనగల్లు ఆధ్వర్యంలో కడ్తాల్ మండలంలోనీ ముద్విన్ గ్రామంలోకల్లు గీత పారిశ్రామిక సహకార సంఘ ఎన్నికలు గురువారం నిర్వహించారు. ఎన్నికల అధికారి నాగిరెడ్డి సంబంధిత స్టేషను ఇన్స్పెక్టర్ బాధ్యనాథ్ చౌహాన్, ఎస్సై అరుణ్ కుమార్, సిబ్బంది అండ్ కడ్తాల్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్ ఆధ్వర్యంలో ఎన్నికలు ముగిసినాయి. ఈ ఎన్నికలలో రెండు ప్యానల్స్ సభ్యులు పదిమంది పోటీ పడగా ఐదుగురు సభ్యులు పి యాదయ్య అధ్యక్షులుగా, పురుషోత్తం ఉపాధ్యక్షులుగా, డి యాదయ్య మెంబర్ గా, జే శ్రీను జనరల్ సెక్రటరీగా, రాములు మెంబర్ గా ఎన్నిక కావడం జరిగిందని ఎక్సైజ్ సీఐ బద్రీనాథ్ చౌహాన్ తెలిపారు.

## విశ్వంభర వార్తకు స్పందించి కదిలి వచ్చిన జిల్లా యంత్రాంగం



**విశ్వంభర, నిజామాబాద్:** ఆర్మూర్ మండలంలోని ఫతేపూర్ గ్రామ శివారు చెరువు దగ్గర అక్రమంగా మొరం తవ్వి తరలిస్తున్న 5 ట్రాక్టర్లను, జెసిబి ని పోలీసులు సీజ్ చేసి, వాటి డ్రైవర్లు, ఓనర్ల పై కేసు నమోదు చేయడం జరిగింది. ఆర్మూర్ ఆర్ ఐ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ సత్యనారాయణ గౌడ్ తెలిపారు. ఇసుక మొరం రాత్రి వేళలో వివరణ తరలిస్తే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. విశ్వంభర దిన పత్రిక వరుస కథనాలు ఇవ్వడంతోకదిలి వచ్చిన జిల్లా యంత్రాంగం జిల్లా వ్యాప్తంగా రాత్రి వేళలో అక్రమ మొరం, ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులు ఆదేశించినట్లు సమాచారం. నేతల గుండెల్లో గుబులు. అక్రమార్కులపై విచారణ కొనసాగడంతో భయాందోళనలో ఇసుక మాఫియా నేతలు. మరియు మరో మాఫియా వారి గుండెల్లో రైళ్లు పరిగెట్టడంతో జిల్లావ్యాప్తంగా రాజకీయ ప్రతినిధులు సైతం కంటిమీద కునుకు లేకుండా పోయింది. అక్రమాలకు పాల్పడేవారు ఇప్పుడు ఎలా ఎక్కడ ఏం జరుగుతుందో అని భయాందోళనలో ఉన్నారు.

## అభివృద్ధి కోసం అడవులను నరకొద్దు

### పోలాడి రామారావు.



**విశ్వంభర, బషీర్ బాగ్:** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ లోని 400 ఎకరాలలో ఉన్న ఆహ్లాదకరం కలిగించే అటవీ ప్రాంతాన్ని అభివృద్ధి పేరుతో చెట్లను నరికి వెయాలనే ప్రయత్నాన్ని పాలకులు వెంటనే విరమించుకోవాలని రైతు ప్రజాసంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు డిమాండ్ చేశారు. అభివృద్ధి కోసం అడవులను నరకొద్దని, వృక్ష సంపద నాశనమైతే భవిష్యత్ తరాలకు జీవనం ప్రమాదంలో పడుతుందని, సెంట్రల్ యూనివర్సిటీ భూములలోని చెట్లను నరకవద్దని, వృక్ష సంపద కాపాడాలనే న్యాయమైన డిమాండ్ తో ప్రజాస్వామికంగా విద్యార్థులు ఆందోళన చేస్తుంటే అరెస్టులు చేయడం సరికాదన్నారు. అరెస్టు చేసిన విద్యార్థులను వెంటనే విడుదల చేసి ప్రభుత్వం హుందాగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వ భూములను, విశ్వవిద్యాలయాల భూములను పరిరక్షించాల్సిన ప్రభుత్వమే వాటిని తెగనమ్మాలని చూడటం చూస్తే కంచే చేను మేసిన చందంగా ఉందని రామారావు ఆవేదన వ్యక్తం చేశారు. వృక్ష సంపద నాషనమైతే భవిష్యత్ తరాల మనుగడకే ప్రమాదమని, అభివృద్ధి పేరుతో ఊహించని స్థాయిలో వృక్షాలను నరికి వేయడం హేయమైన చర్య అని, అర్థవంతమైన అభివృద్ధి చేయాలంటే ప్రకృతిని రక్షించడం తప్పని సరన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేసి భవిష్యత్ విద్యార్థుల ప్రయోజనాలకు, యూనివర్సిటీ లో పరిశోధనల అభివృద్ధికి, నాణ్యమైన ప్రయోగశాలల నిర్మాణానికి ఉపయోగ పడే భూములను వేలం వేసే పద్ధతులను విడనాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జీవరాశులను నాశనం చేసే కుట్రలను తిప్పికొట్టాలనేప్రభుత్వ దమన కాండపై ప్రజాస్వామ్య వాదులందరూ ఖండించాలని రామారావు పిలుపునిచ్చారు.

## పేదలకు గొప్ప వరం సన్న బియ్యం పథకం

### ప్రారంభించిన మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ సర్పంచ్



**విశ్వంభర, కేశంపేట:** రాష్ట్రంలో తెల్ల రేషన్‌కార్డు కలిగిన కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా తీసుకుందని, కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం ఇవ్వడంతో గ్రామస్థులు చాలా సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. తాజా మాజీ సర్పంచ్ కృష్ణయ్య యాదవ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు అనుమ గళ్ళ రమేశ్ గురువారం కేశంపేట మండల పరిధిలోని పోమాల్ పల్లి గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక మహిళలతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో పేదల ఆహార భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేసిందని, దారిద్య్ర రేఖకు దిగువన ఉన్న తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ ప్రారంభం చేసిందని,ఇది చాలా సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర జనాభాలో 85 శాతం మంది పేదలకు ప్రజా పంపిణీ వ్యవస్థ కింద నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ చేయడం విశేషమన్నారు. రాష్ట్రంలో ప్రజా పంపిణీ దారిద్య్ర రేఖకు దిగువన ఉన్న తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు సంబంధించి ప్రతి ఒక్కరికీ 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేయనున్నారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ కోక్కోళ్ల వెంకటేష్, నాయకులు కర్ణకోట శ్రీనివాస్ రంగారెడ్డి, బండ శేఖర్, లింగం, మహేష్, జగన్, సన్నీ, రాము, చెన్నయ్య,రాజు, గ్రామ మహిళలు మాజీ డిప్యూటీ సర్పంచ్ పద్మ, బుర్రి పద్మ, శారదమ్మ, లింగమ్మ, జంగమ్మ, కృష్ణవేణి, బాలమణి, సుగుణ, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు వసతి గృహాలు సందర్శన



**విశ్వంభర, నెల్లికుదురు:** జిల్లా కలెక్టర్ అద్వైత కుమార్ సింగ్ ఆదేశాల మేరకు స్పెషల్ ఆఫీసర్ మయన్న గురువారం తహసిల్దార్ కోని చింతల రాజు, ఎంపీడీవో బాలరాజులతో కలిసి స్థానిక వసతి గృహాలను విజిట్ చేశారు. వంట గదిని స్టోర్ రూమ్ ను పరిశీలించారు. బాల బాలికలకు వేడివేడి ఆహార పదార్థాలను వడ్డించాలన్నారు. మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు. పెరటి తోటలు కూరగాయల పెంపకం చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుమలత సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అమ్మానాన్న పౌండేషన్ సేవలు అభినందనీయం

### ఎమ్మెల్యే స్వామి

**విశ్వంభర, నాగారం:** అమ్మ నాన్న ఫౌండేషన్ సేవలు అభినందనీయమని తుంగతుర్తి ముద్దుబిడ్డ గౌరవ శాసనసభ్యులు మందుల సామేల్ అని అన్నారు. నాగారం మండలం పనిగిరి గ్రామంలో ఆలకుంట్ల రాములు జ్ఞాపకార్థంగా, అమ్మనాన్న ఫౌండేషన్ వ్యవస్థాపకులు బాలకృష్ణ ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడుతూ వేసవిదృష్ట ప్రజల దాహార్తి తీర్చడం కోసం చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఫౌండేషన్ ద్వారా రానున్న కాలంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు సంఘం చైర్మన్ చెవిటి వెంకన్న యాదవ్, ఆకుల బుచ్చిబాబు, తుడుసు లింగయ్య, రాంరెడ్డి,పానుగంటి నరసింహారెడ్డి, సోమయ్య రమేష్ వెంకన్న శ్రీనివాస్ యాదగిరి, ఎల్లయ్య , అంజయ్య, తదితర నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనలోనే వర్కింగ్ జర్నలిస్టులకు న్యాయం చేస్తాం

- వర్కింగ్ జర్నలిస్టుల చిరకాల ఆకాంక్షను నేరవేర్చుతాం
- రాష్ట్ర మంత్రి సీతక్క



**విశ్వంభర, కొత్తగూడ :** ప్రజా పాలన లోనే వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తామని, అదేవిధంగా వర్కింగ్ జర్నలిస్టుల యొక్క చిరకాల ఆకాంక్ష అయిన ఇళ్ల స్థలాల మంజూరు సమస్యను కూడా పరిష్కరిస్తామని రాష్ట్ర మంత్రి సీతక్క పేర్కొన్నారు. గురువారం టీయూడబ్ల్యూజే (ఐజేయు) మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కమిటీ ఆధ్వర్యంలో వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరుతూ స్థానిక శాసన సభ్యురాలు, రాష్ట్ర మంత్రి సీతక్కకు ములుగు క్యాంప్ కార్యాలయంలో ఐజేయు సభ్యులు కలిసి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించినటువంటి వర్కింగ్ జర్నలిస్టులను అన్యాయాలకు గురి చేసినటువంటి దుస్థితి గత పాలకులదేనని, కెసిఆర్ కు వత్తాసు పలికే కొన్ని మీడియా యాజమాన్య సంస్థలతో కుమ్మక్కై మీడియా రంగాన్ని అనేక విభాగాలుగా విభజించి ఫోర్త్ ఎస్టేట్ అనే రంగాన్ని పూర్తిగా కనుమరుగు అయ్యే విధంగా వ్యవహరించిన తీరు నాటి పాలకుల పాపమేనని, కచ్చితంగా వర్కింగ్ జర్నలిస్టులకు కాంగ్రెస్ ప్రభుత్వం లోనే ఇళ్ల స్థలాల మంజూరు, ఆరోగ్యశ్రీ, హెల్త్ కార్డుల మంజూరు, వర్కింగ్ జర్నలిస్టులకు ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని కల్పించే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి, మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి సారథ్యంలో విధి విధానాలు చేపడుతున్నామని, కచ్చితంగా వర్కింగ్ జర్నలిస్టులకు చిరకాల ఆకాంక్ష కోరికైనా ఇళ్ల స్థలాల మంజూరుకు కచ్చితంగా తన వంతు కృషి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే (ఐజేయు) కొత్తగూడ మండల అధ్యక్షుడు ఎస్. కె .సల్మాన్ పాషా, జిల్లా నాయకులు శెట్టి పరశురాం, మహమ్మద్ అజ్మీర్, మండల ఉపాధ్యక్షులు గోగు విజయ్ కుమార్, దేశ వెంకటేశ్వర్లు, మండల ప్రచార కార్యదర్శిలు తీగల ప్రేమ్ సాగర్, ఈక నరేష్, ఉబ్బని శ్రీహరి, గంగిశెట్టి రాకేష్ వర్మ, ముఖ్య సలహాదారులు బొజ్జ సునీల్, యూనియన్ నాయకులు చాపల శ్రీనివాస్, నాంపల్లి రాజ్ కుమార్, తాటి సుదర్శన్, బిక్షపతి, గట్టి సుధాకర్, అశోక్, దేవేందర్, తదితరులు పాల్గొన్నారు...

## శ్రీ సంతోషిమాత దేవాలయంలో శ్రీరామ భజన



**విశ్వంభర, సూర్యాపేట**: శ్రీ సీతారామ నవరాత్రోత్సవాల సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో ఉగాది నుండి ప్రారంభమైన శ్రీరామ భజన, శ్రీ లలితా సహస్రనామ పారాయణం గురువారం నాలుగో రోజుకు చేరింది. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీరామ భజన, సామూహిక లలితా సహస్రనామ పారాయణాన్ని నిర్వహించారు. భక్తుల నుద్దేశించి శ్రీ సంతోషిమాత దేవాలయ ప్రధాన కార్యదర్శి బ్రాహ్మ0డ్లపల్లిమురళీధర్ మాట్లాడుతూ ఈనెల ఆరో తారీకు ఆదివారం శ్రీరామనవమి వరకు సామూహిక శ్రీరామ భజన, లలితా సహస్రనా పారాయణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు పెద్ద ఎత్తున ఈ భజన కార్యక్రమంలో పాల్గొంటున్నారని అన్నారు. భగవంతుని నామ సంకీర్తన వల్ల మోక్ష ప్రాప్తి కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సంతోషిమాత దేవాలయం ఉపాధ్యక్షులు పబ్బా ప్రకాశరావు, ఉప కోశాధికారి కొత్త మల్లికార్జున్, ఉత్సవ నిర్వాహకులు గోపారపు రాజు, విశ్వహిందూ పరిషత్ తోట లచ్చయ్య, అన్నదానం నిర్వహకులు దేవరశెట్టి సోమయ్య, కర్నాటి సూర్యకళ, బ్రాహ్మణపల్లి శోభ సభ్యులు చింత వెంకన్న, కమటాల వెంకటేశ్వర్లు, పాల్వాయి చలపతి రావు, బ్రహ్మాండ్లపల్లి నాగమణి, పబ్బా ప్రమీల, తాళ్లపల్లి సుగంధ మాల, దుస్సా పుష్ప, భాగ్యమ్మ, పున్నమ్మ, సుధారాణి,భారతమ్మ, మాధవి లత, శశాంక్, సిహెచ్ పద్మావతి, వి లక్ష్మి, గుర్రం పద్మ, మంగమ్మ, ఓరుగంటి జగదీశ్వరి, దేవాలయం మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## బాలుర ఉన్నత పాఠశాలలో శుద్ధ జల ఆర్వో ప్లాంటు ప్రారంభం




**విశ్వంభర, మెట్ పల్లి:** జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం మెట్ పల్లి పట్టణం లో పలువురికి ఉపయోగపడే అనేక సంక్షేమ - స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహిస్తున్న గ్రేటర్ అట్లాంట తెలంగాణ సొసైటీ (గేట్స్) అట్లాంటా అమెరికా సౌజన్యంతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు మెట్ పల్లి యందు విద్యార్థుల తాగునీరు అవసరం గుర్తించి ఆర్వో శుద్ధ జల ప్లాంట్ ను పాఠశాలలో అమర్చడం జరిగింది. 500 లీటర్ల కెపాసిటీ గల ఓవర్ హెడ్ ట్యాంకు, గంటకు 100 లీటర్ల మంచినీటిని అందించే ప్లాంటు సుమారు రూపాయలు 50,000 విలువ కలిగినది పాఠశాలకు అందజేయడం జరిగింది. గ్రేటర్ అట్లాంట తెలంగాణ సోసైటీ (గేట్స్) బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ చంద్రశేఖర్ అల్లాటి, ప్రెసిడెంట్ నవీన్ బత్తిని, చైర్మన్ నవీన్ ఉజ్జిని అండ్ గేట్స్ టీం సహకారంతో స్థానిక వెల్లుల్ల గ్రామ వాస్తవ్యులు బత్తిని శంకర్ గౌడ్ సారధ్యంలో,రాచకొండ యాదగిరి,శ్రీ మిట్టపెల్లి సాయికుమార్ సమక్షంలో,ఏం చంద్రశేఖర్ మండల విద్యాధికారి మెట్ పల్లి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు కె నారాయణ గారు మాట్లాడుతూ, 300 కు పైగా విద్యార్థులు విద్య ను అభ్యసిస్తున్న తమ పాఠశాలకు ఆరోఓ వాటర్ ప్లాంట్ అందించడం చాలా సంతోషంగా ఉందని, గ్రేటర్ అట్లాంట తెలంగాణ సొసైటీ ( గేట్స్) టీమ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కే నారాయణ ప్రధానోపాధ్యాయులు, ఏం చంద్రశేఖర్ మండల విద్యాధికారి మెట్ పల్లి, బత్తిని శంకర్ గౌడ్ వెల్లుల్ల, రాచకొండ యాదగిరి, గుంటుక సదాశివ్, మిట్టపల్లి సాయికుమార్ మెట్ పల్లి, ఉపాధ్యాయులు మద్దిరాల గణేష్ బత్తుల శివప్రసాద్, నారంబట్ల హరిప్రసాద్ , భూక్య భూమ, బెజ్జరపు దామోదర్, పెరంబుదూర్ లింబగిరి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## చెరువుల మరమ్మతులు తక్షణం చేపట్టాలి

### దుండి అశోక్ ముదిరాజ్, శి జెట్టి యాకయ్య ముదిరాజ్




**విశ్వంభర, మహబూబాబాద్:** భారీ వర్షాలకు మహబూబాబాద్ జిల్లాలో కుంటలు, చెరువుల కట్టలు తెగి మత్స్యకారుల జీవనోపాధికి విఘాతం కలిగిందని, వెంటనే రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించి పూర్తి స్థాయిలో చెరువు కట్టలకు మరమ్మతులు చేయాలని మెపా ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు దుండి అశోక్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి జెట్టి యాకయ్య ముదిరాజ్ లు డిమాండ్ చేశారు. గురువారం మానుకోటలోని మెపా జిల్లా కార్యాలయంలో మెపా రాష్ట్ర కమిటీ కార్యదర్శి తోట రమేష్ ముదిరాజ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో దుండి అశోక్ ముదిరాజ్ మాట్లాడారు.. జిల్లాలో వరదలకు కొట్టుకుపోయిన చెరువులు, కుంటలను గతంలో మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో సందర్శించడం జరిగిందని, భారీ వర్షాలకు చెరువుల్లోని చేపలు కొట్టుకుపోయి మత్స్యకారులకు లక్షలాది రూపాయల నష్టం వాటిల్లిందని వాపోయారు. రాజులకొత్తపల్లి, రావిరాల, ఆలేరు, అయోధ్య, రెడ్యాల చెరువులకు తాత్కాలిక మరమ్మతులు మాత్రమే చేసి విస్మరించారని, వెంటనే నీటిపారుదల శాఖ అధికారులు పూర్తి స్థాయిలో పనులు చేయాలని కోరారు. ఈ వేసవిలో పనులు చేయకుంటే వచ్చే వర్షాకాలంలో మరో ఏడాది కూడా మత్స్యకారులకు ఉపాధి లేకుండా పోయే ప్రమాదం ఉందని అన్నారు. మెపా జిల్లా ప్రధాన కార్యదర్శి జెట్టి యాకయ్య ముదిరాజ్.. మాట్లాడుతూ చెరువుల, కుంటల మరమ్మతులు వెంటనే ప్రారంభించకుంటే జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని మెపా ఆధ్వర్యంలో భారీ ఎత్తున ముట్టడిస్తామని హెచ్చరించారు. జిల్లాకు చెందిన ఎంపీ, ఎమ్మెల్యేలు రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని,మత్స్యకారులకు నష్టం జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర కార్యదర్శి తోట రమేష్ ముదిరాజ్ మాట్లాడుతూ..రాష్ట్ర స్థాయిలో మెపా కార్యక్రమాలను విస్తృత పరచాలని అన్ని జిల్లాల సభ్యులను కోరారు.అనంతరం (మెపా) ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర కేలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమమలో జిల్లా ప్రధాన కార్యదర్శి జెట్టి యాకయ్య,జిల్లా ఉపాధ్యక్షుడు భీమనబోయిన మహేష్,మెపా వ్యవస్థాపక సభ్యుడు కసుపు వెంకటమణ, రాష్ట్ర కార్యదర్శి తోట రమేష్, మహబూబాబాద్ డివిజన్ ప్రధాన కార్యదర్శి గైరబోయిన మహేందర్, జిల్లా నాయకులు తోట సురేష్, పట్టణ అధ్యక్షుడు చొప్పరి ప్రశాంత్, పుచ్చ వంశీ, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## 'మాభూమి' రథయాత్రని విజయవంతం చేయండి



**విశ్వంభర, సిద్దిపేట:** బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ, ధర్మ సమాజ్ పార్టీ అధినేత విశారదన్ మహారాజ్ ఆధ్వర్యంలో ఈనెల 14 న ఆదిలాబాద్ జిల్లాలో ప్రారంభమయ్యే లక్ష కిలోమీటర్ల 'మా భూమి' రథయాత్రను విజయవంతం చేయాలని డీఎస్పీ జిల్లా అధ్యక్షుడు బోయిని సదన్ మహారాజ్ కోరారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కార్యదర్శి రవిబాబుతో కలిసి గురువారం రథయాత్ర కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ గడ్డమీద 90శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, అణగారిన వర్గాల ప్రజలకు రాజకీయ చైతన్యాన్ని కలిగించి, రాజ్యాధికారాన్ని సాధించడమే యాత్ర ముఖ్య ఉద్దేశమన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, రైట్స్ అండ్ రాజ్యాధికార సాధన జేఏసీ, ధర్మసమాజ్ పార్టీల సంయుక్త ఆధ్వర్యంలో లక్ష కిలోమీటర్ల మాభూమి రథయాత్రకి శ్రీకారం చుట్టినట్టు తెలిపారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ప్రారంభమై మూడు సంవత్సరాల మూడు నెలల పాటు 33జిల్లాల మీదుగా యాత్ర కొనసాగుతుందన్నారు. యాత్రని విజయవంతం చేయడం కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, అణగారిన వర్గాల ప్రజలు, మేధావులు, బుద్ధి జీవులు, ప్రజాస్వామ్య వాదులు, అగ్రకులాల్లోని పేదలందరూ కలిసి రావాలని కోరారు. కరపత్ర ఆవిష్కరణలో డీఎస్పీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు జ్యోతి, జిల్లా నాయకులు డీబీ రాజు, ర్యాగట్ల చందు, చంచల ఎల్లన్న, మల్లేశం, సిద్ధు, ధర్మ స్టూడెంట్ యూనియన్ ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్ ఛార్జి లింగాల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి ఆదర్శం

**విశ్వంభర, మీర్ పెట్:** తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, తొలి అమరుడు దొడ్డి కొమరయ్య జయంతి సందర్భంగా మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ చందనచెరువు కట్టపై దొడ్డి కొమరయ్య విగ్రహానికి పెద్ద కురుమ సిద్దాల భరత్, చెలువోజి బొడ్డు ధనరాజ్ ల ఆధ్వర్యంలో కురుమ సంఘం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి విగ్రహ దాతలు, మాజీ కార్పొరేటర్లు సిద్దాల లావణ్య బీరప్ప , సిద్దాల పద్మ అంజయ్య, సిద్దాల లార్డ్స్ బీరప్ప కురుమ, సిద్దాల మౌనిక శ్రీశైలం కురుమలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. భూ సమస్యలపై దేశవ్యాప్తంగా చర్చ జరిగే విధంగా చేసిన వ్యక్తి దొడ్డి కొమరయ్య అని అన్నారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ కురుమ సంఘం మాజీ అధ్యక్షుడు సిద్దాల మహేష్, జిల్లెల్ గూడా మాజీ వార్డ్ సభ్యులు జంగయ్య, బొడ్డు సత్తయ్య కురుమ, సిద్దాల శ్రీనివాస్ కురుమ, అచ్చిన అంజయ్య కురుమ, అచ్చిన జగదీష్ కురుమ, చినిగి రమేష్, బాలప్ప కురుమ, సురేష్ సిద్దాల కృష్ణ పాల్గొన్నారు.

## రాష్ట్ర మహాసభ లను జయప్రదం చేయండి

### రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు




**విశ్వంభర, ఎల్బీనగర్:** భవన నిర్మాణ కార్మికుల సంఘం నాలుగో రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు పిలుపు నిచ్చారు. గురువారం హయత్ నగర్ లేబర్ అడ్డ పై ఏఐటీయూసీ ఎల్బీనగర్ నియోజకవర్గం అధ్యక్ష కార్యదర్శులు బోయపల్లి రాములు, రామావత్ సక్రు నాయక్ ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పానుగంటి పర్వతాలు, ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సామిడి శేఖర్ లు ముఖ్య అతిథిలుగా హాజరు అయ్యారు. వారు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు గడ్డు పరిస్థితి ఎదుర్కొంటున్నారని అన్నారు. వారి సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. మహాసభ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు అజ్మీర హరి సింగ్ నాయక్, బిఓసి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దాసరి ప్రసాద్, బిఓసి హయత్ నగర్ మండల ప్రధాన కార్యదర్శి వీరస్వామి, బిఓసి జిల్లా సమితి సభ్యురాలు కవిత తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రంలో రాజ్యాంగాన్ని మార్చే కుట్ర




**విశ్వంభర, సిద్దిపేట:** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అధికార దాహంతో రాజ్యాంగాన్ని అవహేళన చేస్తోందని కాంగ్రెస్ కోహెడ మండల అధ్యక్షుడు మంద ధర్మయ్య, సిద్దిపేట పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ ఫైర్ అయ్యారు. సీనియర్ నాయకుడు బసవరాజ్ శంకర్ తో కలిసి గురువారం కోహెడ మండలంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తోందన్నారు. రాజ్యాంగాన్ని మారిస్తే బలహీన వర్గాలు, మైనార్టీలు దేశంలో బతకడం కష్టమని ఆవేదన వ్యక్తం చేశారు. కావున రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన ఆవశ్యకత దేశ ప్రజలపై ఉందన్నారు. పాదయాత్రలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ నిర్మల జయరాజ్, వైస్ ఛైర్మన్ భీంరెడ్డి తిరుపతిరెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివారెడ్డి, నాయకులు శివసాయి, రాగుల శ్రీనివాస్, గయాజుద్దీన్, అర్షద్ బాబు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి



**విశ్వంభర, ఇనుగుర్తి:** మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం చిన్న ముప్పారం లో దొడ్డి కొమురయ్య 98 వ,జయంతి సందర్భంగా యంగ్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో కొమురయ్య విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కొమురయ్య వీరోచిత పోరాటాలను, సేవలను స్మరించుకున్నారు. ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలోయాదవ కుల పెద్దలు, యంగ్ స్టార్ యూత్ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ జయంతిని

### ఘనంగా నిర్వహించాలి



**విశ్వంభర, మీర్ పెట్:** డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి నీ ఘనంగా నిర్వహించాలని కోరుతూ మీర్పేట మున్సిపల్ కమిషనర్ కు ఎమ్మార్పీఎస్ బాలాపూర్ మండల ఇన్చార్జ్ తొట్ల శ్రీనివాస్ మాదిగ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో పలు కాలనీలలో గల డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలను శుభ్రం చేయించి, పెయింటింగ్ వేయించి, పూలతో అలంకరించిడాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహించాలని కోరారు. గత మూడు సంవత్సరాల నుండి మీర్పేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో గల మహనీయుల విగ్రహాలకు జయంతి, వర్ధంతి కార్యక్రమాలు అధికారికంగా నిర్వహించడం లేదని ఇప్పటికైనా అధికారికంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముచ్చర్ల ఆనంద్ మాదిగ, అంజయ్య మాదిగ, కె కృష్ణ మాదిగ, వెంకటేష్ మాదిగ పాల్గొన్నారు.

## రేపటి మహాసభలకు తరలి రావాలి

**విశ్వంభర, ఇనుగుర్తి:** నారాయణపేట్ జిల్లాలో రేపు (శనివారం) జరిగే తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర 2వ, మహాసభ లకు అధిక సంఖ్యలో తరలిరావాలని టి యు సి ఐ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కండాల రంగయ్య కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం రాష్ట్ర ఇనుగుర్తి, చిన్న ముప్పారంలో గోడపత్రికలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో జీపీ కార్మికులు ఎల్లయ్య , ఉమ, సోమక్క, పార్వతి, దేవేంద్ర, వీరయ్య, లక్షమయ్య, కొమురమ్మ, ఎల్లమ్మ, మల్లయ్ , శ్రీను పాల్గొన్నారు.

## ట్రంప్ సుంకాలతో ఏం చేయాలనుకుంటున్నారు..?:



**ఢిల్లీ:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ దిగుమతులపై సుంకాలు విధించిన సంగతి తెలిసిందే. ఈ టారిఫ్‌లపై కేంద్ర ప్రభుత్వం స్పందన తెలియజేయాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. గురువారం లోక్‌సభలో మాట్లాడిన రాహుల్ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా విధించిన సుంకాలు మన ఆర్థిక వ్యవస్థను పూర్తిగా నాశనం చేస్తాయన్నారు. దీనిపై కేంద్రప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా భారత్-చైనా వివాదాన్ని ఆయన ప్రస్తావిస్తూ కేంద్రంపై విమర్శలు గుప్పించారు. 'చైనా భారత్‌కు చెందిన 4 వేల కి.మీ. పైగా భూభాగాన్ని ఆక్రమించింది. దీనిపై ప్రధాని మోడీ , రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బీజింగ్ ప్రభుత్వానికి లేఖ రాసినట్లు తెలిసింది. అక్కడి రాయబారి ద్వారా ఈ విషయం బయటపడింది. దాన్ని తిరిగి తీసుకోవాలి' అని రాహుల్ పేర్కొన్నారు.ఇక, రాహుల్ వ్యాఖ్యలకు భాజపా ఎంపీ అనురాగ్ ఠాకూర్ (Anurag Thakur) గట్టిగా బదులిచ్చారు. ఎవరి హయాంలో చైనా ఈ ప్రాంతాన్ని అధీనంలోకి తీసుకుందో అందరికీ తెలుసన్నారు. డోక్లాపై ప్రతిష్ఠంభన జరుగుతున్న సమయంలో బీజింగ్ అధికారులతో కలిసి సూప్ ఎవరు తాగారో తెలుసని రాహుల్‌పై విమర్శలు చేశారు. ఇలాంటి అంశంపై రాజకీయాలు చేయడం వల్ల ఏ ఫలితం ఉండదన్నారు. గతంలో జరిగిన తప్పిదాలకు వారే (కాంగ్రెస్‌ను ఉద్దేశిస్తూ) సమాధానం చెప్పాలన్నారు. అమెరికా ఉత్పత్తులపై ఇతర దేశాలు విధిస్తున్న టారిఫ్‌లతో పోలిస్తే.. తాము సగం మేర మాత్రమే వసూలు చేయనున్నట్లు ట్రంప్ తెలిపారు. ఈ క్రమంలో భారత్ తమకు వాణిజ్య భాగస్వామి అని చెబుతూనే.. ట్రంప్ సుంకాల బాంబు వేశారు. భారత్ తమ ఉత్పత్తులపై సగటున 52% సుంకం విధిస్తున్నందున, తాము 27% సుంకం విధిస్తున్నట్లు ట్రంప్ వెల్లడించారు.

## వక్ఫ్ బిల్లుకు జేడీయూ మద్దతు..
## ఇద్దరు నేతల రాజీనామా



**పాట్నా:** వక్ఫ్ సవరణ బిల్లుపై రాజ్యసభలో చర్చ జరుగుతున్న వేళ జేడీయూలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ బిల్లుకు జేడీయూ మద్దతు ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ ఆ పార్టీకి చెందిన ఇద్దరు నేతలు రాజీనామా చేశారు. ఈ సందర్భంగా పార్టీ అధినేత, బిహార్ సీఎం నీతీశ్ కుమార్‌కు వేర్వేరుగా లేఖలు పంపించారు. వక్ఫ్ సవరణ బిల్లుకు జేడీయూ మద్దతు ఇవ్వడం ముస్లిం వర్గం పట్ల పార్టీ విధానాలకు విరుద్ధమని, ఇది తననెంతో నిరుత్సాహ పరిచిందని ఆ పార్టీ నేత మహ్మద్ ఖాసిం అన్సారీ పేర్కొన్నారు. తమ వర్గం ప్రజలు ఎంతోకాలంగా పార్టీకి వెన్నుదన్నుగా నిలిచారని జేడీయూ మైనార్టీ విభాగం చీఫ్ మహ్మద్ నవాజ్ మాలిక్ పేర్కొన్నారు. ప్రతిష్ఠకు పోవద్దు : ఖర్గే లోక్‌సభలో ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ బిల్లుపై రాజ్యసభలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే దీనిపై మాట్లాడుతూ.. మైనార్టీల హక్కులు కాలరాసేందుకే ఈ బిల్లును తీసుకొచ్చారని, ఇకనైనా దీనిని ఉపసంహరించుకోవాలన్నారు. కొన్ని దారుణ క్లాజులు తప్పితే 1995లో తెచ్చిన చట్టంతో పోలిస్తే ఈ బిల్లులో కొత్తగా ఏమీ లేదన్నారు. లోక్‌సభలో ఇది ఆమోదం పొందినప్పటికీ.. దీనికి పెద్దగా మద్దతు లభించలేదన్నారు. 288 మంది దీనికి మద్దతుగా ఓటు వేస్తే.. 232 మంది వ్యతిరేకించిన విషయాన్ని ఖర్గే గుర్తుచేశారు.

## వక్ఫ్ సవరణ బిల్లు రాజ్యాంగంపై దాడి
## - సోనియాగాంధీ



**ఢిల్లీ:** వక్ఫ్ (సవరణ) బిల్లు- 2025పై కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియాగాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ బిల్లుతో సమాజంలో శాశ్వత విభజనను తీసుకురావడానికి భాజపా ప్రయత్నిస్తుందని విమర్శించారు. గురువారం సంవిధాన్ సదన్‌లో జరిగిన కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో పార్టీ ఎంపీలను ఉద్దేశిస్తూ ఆమె మాట్లాడారు. 'వక్ఫ్ సవరణ బిల్లు రాజ్యాంగంపై దాడి చేయడమే. దిగువ సభలో ఈ బిల్లును తొక్కేశారు. మోడీ ప్రభుత్వం విద్య, పౌర హక్కులు, స్వేచ్ఛ, సమాఖ్య నిర్మాణం, ఎన్నికల నిర్వహణ ఏదైనా దేశాన్ని అగాధంలోకి లాగుతోంది. రాజ్యాంగం అనేది కేవలం కాగితాలకే పరిమితమైంది. దాన్ని కూడా కూల్చేయాలనేదే వారి ఉద్దేశమని మాకు తెలుసు. మోడీ ప్రభుత్వ వైఫల్యాలను, వారి ఉద్దేశాలను బహిర్గతం చేయాలి. ఏది సరైనది, ఏది న్యాయబద్ధమైనది అనేది ప్రజలకు తెలియజేసేందుకు అందరం కలిసి మన పోరాటాన్ని కొనసాగించాలి' అని సోనియా పేర్కొన్నారు. ఈసందర్భంగా రాజ్యాంగాన్ని అపహాస్యం చేయడానికే ఒకే దేశం, ఒకే ఎన్నిక బిల్లును తీసుకొస్తున్నారని ఆరోపించారు. దీన్ని తమ పార్టీ వ్యతిరేకిస్తుందన్నారు. ఇక, పార్లమెంటులో ప్రతిపక్షాలను మాట్లాడేందుకు సమయం ఇవ్వడం లేదని సోనియా ఆరోపించారు. కాంగ్రెస్ సభ్యులు తమ సమస్యలను లేవనెత్తనివ్వకుండా సభలో గందరగోళం సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. భాజపా సభ్యులు కాంగ్రెస్ పాలిత రాష్ట్ర ప్రభుత్వాలని టార్గెట్ చేశాయన్నారు. వారి వైఫల్యాలను ఎత్తిచూపే విషయంలో పార్టీ ఎంపీలు అంతే దూకుడుగా వ్యవహరించాలని ఈసందర్భంగా ఆమె పిలుపునిచ్చారు.

## బాణసంచాపై నిషేధం అత్యవసరం ఢిల్లీలో ఏడాది పొడవునా నిషేధం

### గ్రీన్ క్రాకర్స్‌కు కూడా అనుమతి లేదు / ప్రతీ ఒక్కరికి కాలుష్యరహిత వాతావరణ హక్కు ఉంది/ వెల్లడించిన సుప్రీంకోర్టు



**విశ్వంభర, నేషనల్ బ్యూరో:** దేశరాజధాని ఢిల్లీలో ఏడాది పొడవునా బాణసంచాపై నిషేధం అమలులో ఉంటుందని పేర్కొంది. బాణసంచా తయారీ, నిల్వ, అమ్మకంపై ఢిల్లీ-ఎన్సీఆర్ పరిధిలో వాయు కాలుష్యం స్థాయి ఆందోళనకరంగా ఉన్నాయి. ఈ నిషేధంపై ఎట్టి పరిస్థితుల్లోనూ సడలింపు ఇవ్వబోమని జస్టిస్ అభయ్ ఓకా, ఉజ్జల్ భుయాన్‌తో కూడాని సుప్రీంకోర్టు ధర్మాసనం గురువారం స్పష్టం చేసింది. ఢిల్లీ జనాభాలో ఎక్కువ మంది రోడ్లపైనే పని చేస్తున్నారు. వారందరూ తమ నివాసంలో లేదా పని ప్రదేశంలో ఎయిర్ ప్యూరిఫయ్లను కొనుగోలు చేయలేరు. వాయు కాలుష్యం సామాన్యులపై ఎలాంటి ప్రభావం చూపుతుందో ఊహించవచ్చని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం ప్రతీ ఒక్కరికి ఆరోగ్య హక్కు ఉంది. అలాగే కాలుష్యరహిత వాతావరణంలో జీవించే హక్కు కూడా దీని ద్వారా సంక్రమించింది. ఇది చాలా ముఖ్యమైనదని సుప్రీంకోర్టు పేర్కొంది.గ్రీన్ క్రాకర్స్‌ను కూడా నిషేధం నుంచి మినహాయించబోమని.. వాటి ఉద్గారాలు సాంప్రదాయ బాణసంచా కంటే 30 శాతం మాత్రమే తక్కువగా ఉన్నాయని గతంలోనే కేంద్ర ప్రభుత్వం నివేదిక ఇచ్చిన విషయాన్ని సుప్రీంకోర్టు గుర్తు చేసింది. ఢిల్లీ కాలుష్య నియంత్రణ మండలి గతేడాది అక్టోబర్ 14 నుంచి 2025 జనవరి 1 వరకు అన్ని కాల బాణసంచా ఉత్పత్తి, నిల్వ, అమ్మకం, వాడకంపై నిషేధం విధించింది. అయినా సరే దీపావళి సమయంలో ఢిల్లీ నగరంలో ఫైర్ క్రాకర్స్‌ను వినియోగించారు. నవంబర్ 1న పండుగ తర్వాత ఢిల్లీ వాయు కాలుష్యం ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించిన సురక్షిత పరిమితికి 14 రెట్లు ఎక్కువగా ఉన్నట్లు తేలింది.గతేడాది నవంబర్ 4న దేశ రాజధానిలో బాణసంచాపై శాశ్వత నిషేధాన్ని అమలు చేయాలని ఢిల్లీ ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు కోరింది. కానీ ఇది అమలు చేయలేదు. నవంబర్ 11న సుప్రీం ధర్మాసనం మరోసారి దీనిపై విచారణ చేపట్టింది. ఏ మతమైనా కాలుష్యానికి కారణమయ్యే కార్యాకలాపాలను ప్రోత్సహించవద్దని పేర్కొంది. ఢిల్లీ ప్రభుత్వం బాణసంచాపై నిషేధం అమలు చేయడంలో విఫలమైందని మండిపడింది.అయితే ఏడాది పొడవునా నిషేధం విధించామని ఢిల్లీ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలియజేసింది. పొరుగు రాష్ట్రాలైన యూపీ, హర్యానా.. వాటిలోని కొన్ని ప్రాంతాలను దేశ రాజధానిలోచేర్చినట్లయితేనే ఈ నిషేధాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయగలమని సుప్రీం ధర్మాసనానికి తెలిపింది.

## రన్యారావు బంగారం స్మగ్లింగ్ కేసులో ఆభరణాల వ్యాపారిది కీలక పాత్ర!



**బెంగళూరు:** కన్నడ నటి రన్యారావు బంగారం అక్రమ రవాణా కేసులో డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ రిమాండ్ నివేదికలో మరిన్ని విషయాలు వెలుగుచూశాయి. ఈ వ్యవహారంలో ఆభరణాల వ్యాపారి సాహిల్ సకారియా జైన్ కీలక పాత్ర పోషించినట్లు డీఆర్ఐ పేర్కొంది. బంగారం అక్రమ లావాదేవీల విషయంలో ఆమెకు సహకరించడమే కాకుండా.. హవాలా నగదు బదిలీలకూ సాయం చేసినట్లు తెలిపింది. ''రూ.40 కోట్ల విలువైన 49.6 కిలోల బంగారం అక్రమ లావాదేవీల్లో రన్యారావుకు సహకరించడంలో సాహిల్ కీలకపాత్ర పోషించినట్లు తెలుస్తోంది. అదేవిధంగా దుబాయ్‌కు దాదాపు రూ.38 కోట్లు, బెంగళూరులోని రన్యాకు రూ.1.73 కోట్ల హవాలా డబ్బును బదిలీ చేయడంలో సాయం చేసినట్లు అతడు అంగీకరించాడు'' అని డీఆర్ఐ వెల్లడించింది. మార్చి 4న రన్యా నివాసంలో పట్టుబడిన రూ.2.67 కోట్ల నగదును.. దుబాయ్‌లో బంగారం కొని, బెంగళూరులో విక్రయించడం ద్వారా ఆమెకు లాభంగా వచ్చిన హవాలా డబ్బుగా తెలిపింది. ప్రతి లావాదేవీకి రూ.55 వేల కమీషన్ అందుకున్నానని సాహిల్ అంగీకరించినట్లు పేర్కొంది. ''ఈ ఏడాది జనవరిలో రూ.11.56 కోట్ల విలువైన 14.56 కిలోల బంగారాన్ని అమ్మేందుకు, హవాలా ద్వారా రూ.11 కోట్లు దుబాయ్‌కు బదిలీ చేసేందుకు రన్యాకు సహకరించాడు. ఆమెకూ రూ.55 లక్షలు ట్రాన్స్‌ఫర్ చేశాడు. ఫిబ్రవరిలో రూ.11.81 కోట్ల విలువైన 13.43 కిలోల బంగారాన్ని విక్రయించేందుకు సాయం చేశాడు. అదే నెలలో రూ.11.25 కోట్ల హవాలా నిధులను దుబాయ్‌కు, రూ.55.81 లక్షలను బెంగళూరులోని ఆమెకు బదిలీ చేశాడు'' అని డీఆర్ఐ తెలిపింది. సాహిల్‌కు చెందిన రెండు ఫోన్లు, ల్యాప్‌టాప్ నుంచి సేకరించిన ఆధారాలు.. ఈ వ్యవహారాల్లో అతడి పాత్రను తేటతెల్లం చేస్తున్నాయని చెప్పింది. దుబాయ్ నుంచి బంగారాన్ని అక్రమంగా తరలిస్తూ రన్యారావు గత నెలలో బెంగళూరు విమానాశ్రయంలో దొరికిపోయిన విషయం తెలిసిందే. ఆమె వద్ద నుంచి 14.7 కిలోల బంగారాన్ని డీఆర్ఐ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఇప్పటివరకు ఈ కేసులో రన్యా సహా ముగ్గురిని అరెస్టు చేశారు. ఆభరణాల వ్యాపారి సాహిల్ జైన్ ఏ3గా కస్టడీలోకి తీసుకున్నారు. అతడిని ఏప్రిల్ 7 వరకు జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు. మరోవైపు.. బెయిల్ కోసం రన్యారావు కర్ణాటక హైకోర్టును ఆశ్రయించింది. బెయిల్ విషయంలో ఆర్థిక నేరాల ప్రత్యేక న్యాయస్థానం, 64వ సెషన్స్ కోర్టులో ఇప్పటికే ఆమెకు నిరాశ ఎదురైంది.

## బొలీవియాపై 'నిత్యానంద' కన్ను..20 మందిని అరెస్టు చేసిన అక్కడి అధికారులు




**బొలీవియా:** లైంగిక వేధింపులు, చిన్నారుల అపహరణ తదితర కేసుల్లో చిక్కుకొని, దేశం నుంచి పారిపోయిన నిత్యానంద స్వామి అజ్ఞాతంలోనే ఉండిపోయిన సంగతి తెలిసిందే. దక్షిణ అమెరికా దేశమైన బొలీవియాపై ఆయన కన్ను పడినట్లు తెలిసింది. అక్కడ భూ ఆక్రమణకు ప్రయత్నించిన నిత్యానంద సన్నిహితులు.. స్థానిక తెగలతో భూమి లీజుకు సంబంధించి ఒప్పందాలు చేసుకున్నట్లు తేలింది. ఈ విషయం బహిర్గతం కావడంతో 'కైలాస'తో సంబంధమున్న 20 మందిని అరెస్టు చేసిన అక్కడి అధికారులు వారి సొంత దేశాలకు పంపించివేశారు.కైలాసతో సంబంధమున్న కొందరు వ్యక్తులు ఇటీవల బొలీవియాలో పర్యటించారు. ఈ క్రమంలో కార్చిచ్చును ఎదుర్కోవడంలో స్థానిక ప్రజలకు సాయపడిన వీరు.. ఏకంగా అక్కడి భూమిపై కన్నేశారు. వాటి లీజు కోసం స్థానిక తెగలతో ఒప్పందాలు కూడా చేసుకున్నారు. అధ్యక్షుడు లూయిస్ ఆర్స్‌తోనూ కైలాస ప్రతినిధులు ఫొటోలు దిగారు. చివరకు 2లక్షల డాలర్లు చెల్లిస్తే.. ఓ ప్రాంతాన్ని (ఢిల్లీకి దాదాపు మూడింతల ప్రదేశాన్ని) 25 ఏళ్లపాటు లీజుకు ఇచ్చేందుకు స్థానిక తెగ ప్రతినిధి అంగీకరించారు. అయితే, కైలాస ప్రతినిధులు మాత్రం వెయ్యి సంవత్సరాల లీజుతో పాటు అక్కడ గగనతల వినియోగం, సహజవనరుల తవ్వకం వంటి అంశాలను వారి ముందు ప్రతిపాదించారు.వీటికి సంబంధించి బొలీవియా వార్త పత్రిక పరిశోధనాత్మక కథనం ప్రచురించడం స్థానికంగా సంచలనం రేపింది. అప్రమత్తమైన ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టింది. ఈ వ్యవహారంలో కైలాసతో సంబంధమున్న 20 మందిని అరెస్టు చేసింది. స్థానికులతో వారు చేసుకున్న ఒప్పందాలను రద్దు చేసింది. సంబంధిత వ్యక్తులను ఆయా దేశాలకు (భారత్, చైనా, అమెరికా) పంపించింది. వీరు పర్యటకులుగా అనేకసార్లు బొలీవియాలోకి ప్రవేశించారని, ఈ క్రమంలోనే స్థానికులతో ఒప్పందాలు చేసుకున్నారని ఇమిగ్రేషన్ అధికారులు పేర్కొన్నారు. గత నవంబర్ నుంచి కొంతమంది అక్కడే ఉండిపోయారని గుర్తించామన్నారు. ఈ వ్యవహారంపై బొలివియా విదేశీ వ్యవహారాలశాఖ మంత్రి ఓ అంతర్జాతీయ మీడియా సంస్థతో మాట్లాడుతూ.. వివాదాస్పద యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ కైలాసతో ఎటువంటి దౌత్య సంబంధాలు కొనసాగించడం లేదని స్పష్టం చేశారు.ఇదిలాఉంటే, దేశం నుంచి పారిపోయిన నిత్యానంద 'కైలాస' అనే ప్రాంతంలో ఆశ్రమాన్ని స్థాపించినట్లు వార్తలు వచ్చాయి. అయితే, కైలాస అనే ప్రదేశం ఎక్కడ ఉందన్న దానిపై ఎన్నో ఊహాగానాలు వెలువడ్డాయి. ఈక్వెడార్ సమీపంలో ఓ చిన్న దీవిని కొనుగోలు చేసి, దానికి కైలాసం అని పేరు పెట్టినట్లు నిత్యానంద గతంలో పేర్కొన్నాడు. ఇటీవల ఓ కేసుకు సంబంధించి తమిళనాడు ప్రభుత్వం కూడా నిత్యానంద ఈక్వెడార్‌లో ఉన్నట్లు హైకోర్టుకు తెలిపింది.

## జేసీబీ పాలన పోయి.. పేదలకు పట్టాలిచ్చే ప్రభుత్వం వచ్చింది: మంత్రి నారా లోకేశ్



**విశ్వంభర, మంగళగిరి:** రాష్ట్రంలో జేసీబీ పాలన పోయి పేదలకు పట్టాలిచ్చే ప్రభుత్వం వచ్చిందని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు. మంగళగిరి నియోజకవర్గం ఉండవల్లిలో 'మన ఇల్లు-మన లోకేశ్' కార్యక్రమానికి ఆయన శ్రీకారం చుట్టారు. గోవిందు, సీతామహాలక్ష్మి దంపతులకు తొలి శాశ్వత ఇంటి పట్టా అందజేశారు.ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసే కీలక హామీ మంగళగిరి నుంచి ప్రారంభిస్తున్నందుకు సంతోషంగా ఉందని అన్నారు. అధికారంలో లేనప్పుడే సొంత ఖర్చులతో 26 సంక్షేమ పథకాలు అందజేసినట్లు గుర్తుచేశారు. స్వచ్ఛతలో మంగళగిరి దేశంలో మొదటి స్థానంలో ఉండేలా కృషి చేస్తున్నామన్నారు. ఇటీవల మంత్రివర్గం సమావేశంలో ఆమోదం పొందిన 100 పడకల ఆసుపత్రికి త్వరలో శంకుస్థాపన చేస్తామన్నారు. అంతిమంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేయడమే లక్ష్యమని తెలిపారు. రెండున్నర దశాబ్దాల కలను ఎన్డీయే ప్రభుత్వం నెరవేర్చిందని చెప్పారు. విజనరీకి, ప్రిజనరీకి చాలా తేడా ఉందని వ్యాఖ్యానించారు. 1994లో కంప్యూటర్ అన్నం పెడుతుందా అని చాలా మంది ఎగతాళి చేశారని.. ఇవాళ ఐటీ రంగంలో హైదరాబాద్‌లో ఎంత మంది పని చేస్తున్నారో మనం చూస్తూనే ఉన్నామన్నారు.''రెడ్‌బుక్ కోసం పోలీసులు పనిచేస్తే తప్పేముంది? చట్టవిరుద్ధంగా పని చేసిన వారిని రెడ్‌బుక్‌లో చేర్చుతామని నాడు చెప్పా. ఇప్పుడు పోలీసులు చట్ట ప్రకారం పనిచేస్తున్నారు. రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగం పోయి తిరిగి అంబేద్కర్ రాజ్యాంగం అమలవుతోంది. రెడ్‌బుక్ దెబ్బకి ఒకరికి గుండె పోటు వస్తే మరొకరు చెయ్యి విరగ్గొట్టుకున్నారు. వైకాపా కుట్రల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. కుల, మత ప్రాంత విద్వేషాలు రెచ్చగొట్టడంలో ఆ పార్టీ నేతలు ఆరితేరారు. అందుకే పాస్టర్ ప్రవీణ్ మరణం దర్యాప్తుపై ఆయన కుటుంబసభ్యులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నా, వైకాపా రాజకీయ లబ్ధి పొందాలని చూస్తోంది. రానున్న రోజుల్లో మరిన్ని కుట్రలకు ఆ పార్టీ వెనుకాడదు. సొంత తల్లి, చెల్లికి సమాధానం చెప్పుకోలేని జగన్ ఇక ప్రజలకు ఏం చెప్తారు?'' అని లోకేశ్ ప్రశ్నించారు.

## రాష్ట్రంలో బెల్టు షాపులు, సారాపై ఉక్కుపాదం.. అధికారులకు మంత్రి కీలక ఆదేశాలు



విశ్వంభర, అమరావతిః ఏపీలో బెల్ట్ షాపులు, నాటు సారాపై ప్రభుత్వం కొరడా ఝుళిపించింది. నాటు సారాను నియంత్రించాల్సిదేనని నిర్ణయించింది. ఇందుకోసం నూతన ట్రాక్ అండ్ ట్రేస్ వ్యవస్థను తీసుకురావాలనే యోచనలో ఉంది. బెల్ట్ షాపులు, సారా నియంత్రించేందుకు నీరా సొసైటీలు, తాటి ఉత్పత్తులను అభివృద్ధి చేయాలని, ఇందుకోసం కమిటీని ఏర్పాటు చేయాలని భావిస్తోంది.ఈ మేరకు ఎక్సైజ్ అధికారులకు మంత్రి కొల్లు రవీంద్ర కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో కొత్త డిపోల ఏర్పాటుపై ప్రతిపాదనలు రెడీ చేయాలని సూచించారు. అలాగే డీ అడిక్షన్ కేంద్రాలతో పాటు కొత్త బ్రాండ్ల పరిచయం, ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరలు వంటి వాటిపైనా ఆదేశాలు జారీ చేశారు. వచ్చే నెల 1కల్లా కృష్ణా జిల్లాను నాటు సారా రహితంగా తీర్చిదిద్దాలన్నారు. టెక్కలి, గుడివాడ, రాయచోటిలో మద్యం డిపోలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. నీరా ఏర్పాటుపై పొరుగు రాష్ట్రాల్లో అధికారులతో అధ్యయనం చేయిస్తామని తెలిపారు. మైక్రో బ్రేవరీ పాలసీని రెడీ చేయాలన్నారు. ఈ నెల 10న ఉమ్మడి అనంతపురంలో మద్యం డిపోలు ఆవిష్కరణ చేస్తామని కొల్ల రవీంద్ర స్పష్టం చేశారు.

## మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డికి షాక్.. గెస్ట్‌హౌస్ స్థలం ప్రభుత్వ భూమిగా గుర్తింపు

విశ్వంభర, ధర్మవరంః ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డికి రెవెన్యూ అధికారులు బిగ్ షాక్ ఇచ్చారు.సత్యసాయి జిల్లా గుర్రాల కొండపై ఆయన కట్టుకున్న గెస్ట్ హౌస్ స్థలం ప్రభుత్వ భూమిగా గుర్తించారు. అయితే ఈ స్థలం ప్రభుత్వ భూమి కాదని గతంలోనే కోర్టును ఆశ్రయించారు. దీంతో రెవెన్యూ శాఖ పూర్తి సర్వే చేసింది. మొత్తం రెండున్నర ఎకరాల భూమిని కుటుంబసభ్యుల పేరుతో రిజిస్టర్ చేయించినట్లు గుర్తించింది. ఈ మేరకు ఆ భూమని స్వాధీనం చేసుకునేందుకు అధికారులు వెళ్లారు. కొండపైకి వెళ్లే మార్గం గేటుకు తాళం వేసి ఉండటంతో వెను దిరిగారు. త్వరలో కేతిరెడ్డికి నోటీసులు ఇచ్చే అవకాశం ఉంది. గెస్ట్ హౌస్‌ను ఖాళీ చేయాలని, లేదంటే తామే చర్యలు తీసుకుంటామని హెచ్చరించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మరి ఇందుకు కేతిరెడ్డి స్పందన ఎలా ఉంటుందో చూడాలి.


## అనురాగ్ ఠాకూర్ ఆరోపణలు..
## పుష్ప డైలాగ్‌తో కౌంటర్ ఇచ్చిన ఖర్గే



**ఢిల్లీ:** రాజ్యసభలో గురువారం ఓ ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. వక్ఫ్ భూమిని కబ్జా చేశారంటూ బీజేపీ ఎంపీ అనురాగ్ ఠాకూర్ చేసిన ఆరోపణలపై కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మండిపడ్డారు. తనపై అసత్య ఆరోపణలు చేసినందుకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసిన కాంగ్రెస్ నేత.. రాజకీయ దాడులకు తాను బెదిరిపోనని పేర్కొంటూ పుష్ప సినిమాలోని తగ్గేదేలే డైలాగ్ చెప్పారు. అసలేం జరిగిందంటే.. వక్ఫ్ బిల్లు పై లోక్‌సభలో బుధవారం జరిగిన చర్చ సందర్భంగా భాజపా నేత అనురాగ్ ఠాకూర్ మాట్లాడుతూ.. ఖర్గేపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. వక్ఫ్ బోర్డు ఆస్తులను కాంగ్రెస్, ఇతర ప్రతిపక్ష పార్టీలు బాధ్యతారహితంగా వినియోగిస్తున్నాయని ఆరోపించారు. ఎలాంటి అనుమతి లేకుండా ఆ భూములను కబ్జా చేశారంటూ ఖర్గేపై ఆరోపణలు చేశారు. దీనిపై కాంగ్రెస్ నేతలు తీవ్రంగా మండిపడ్డారు.ఈనేపథ్యంలో గురువారం రాజ్యసభలో జీరో అవర్‌లో మాట్లాడుతూ ఖర్గే ఈ విషయాన్ని లేవనెత్తారు. ''భాజపా ఎంపీ అనురాగ్ ఠాకూర్ నిన్న నాపై అసత్య, నిరాధార ఆరోపణలు చేశారు. మా పార్టీ ఎంపీలు ప్రశ్నించడంతో ఆ వ్యాఖ్యలను ఆయన ఉపసంహరించుకున్నారు. కానీ, అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. సామాజిక మాధ్యమాలు, మీడియాల్లో బీజేపీ ఎంపీ చేసిన ఆరోపణలే వైరల్ అవుతున్నాయి. అందువల్లే ఈ రోజు నేను నిలబడి ఆయన ఆరోపణలను ఖండించాల్సి వస్తోంది. ఆయన వ్యాఖ్యలకు గానూ సభాపక్ష నేత క్షమాపణలు చెప్పాలి'' అని ఖర్గే డిమాండ్ చేశారు. ''నా జీవితం తెరిచిన పుస్తకం. ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నా. అయినప్పటికీ ప్రజా జీవితంలో తలెత్తుకొని నిలబడ్డా. అలాంటి నాపై అసత్య ప్రచారం చేస్తున్నారు. ఈ ఆరోపణలను ఠాకూర్ నిరూపించగలరా? ఒకవేళ అలా చేస్తే నేను రాజీనామా చేస్తా. లేదంటే ఆయనకు పార్లమెంట్‌లో ఉండే అర్హత లేదు. రాజీనామా చేయాల్సిందే. ఇలాంటి రాజకీయ దాడులతో భాజపా నేతలు నన్ను భయపెట్టాలని చూస్తున్నారు. గుర్తుంచుకోండి. నేను ఎవరికీ భయపడను. తలొగ్గను'' అని ఖర్గే అన్నారు.

## వక్ఫ్ బిల్లుపై వెనక్కు తగ్గిన బీజేడీ మనస్సాక్షి
## మేరకు ఓటేయమని ఎంపీలకు సూచన

### - అంతకు ముందు వ్యతిరేకించాలని పిలుపు



**విశ్వంభర, నేషనల్ బ్యూరో:** వక్ఫ్ సవరణ బిల్లుపై బీజూ జనతాదళ్ (బీజేడీ) వెనక్కు తగ్గింది. గతంలో వక్ఫ్ బిల్లును రాజ్యసభలో అడ్డుకోవాలని తన పార్టీ ఎంపీలకు పిలుపునిచ్చిన పార్టీ.. గురువారం రూటు మార్చింది. రాజ్యసభలో తమ సభ్యులు తమ మనస్సాక్షి మేరకు ఓటు వేస్తారని చెప్పింది. మైనార్టీ వర్గాల మనోభావాలను పరిగణలోకి తీసుకున్నామని, ఆ తర్వాతే నిర్ణయం తీసుకున్నట్లు బీజేడీ పేర్కొంది. వక్ఫ్ సవరణ బిల్లు బుధవారం లోక్‌సభలో ఆమోదం పొందింది. అయితే ఆ పార్టీకి లోక్‌సభలో సభ్యులు లేరు. కానీ రాజ్యసభలో మాత్రం ఏడుగురు ఎంపీలు ఉన్నారు. వీరందరూ వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేస్తారని గతంలో బీజేడీ చెప్పింది. అయితే ఈ ప్రకటనపై వెనక్కు తగ్గుతున్నట్లు పార్టీ ప్రతినిధి సస్మిత్ పాత్ర గురువారం ట్వీట్ చేశారు. బిల్లు ఓటింగ్‌కు వస్తే అన్ని వర్గాల హక్కుల కోసం వారి మనస్సాక్షిని ఉపయోగించుకునే బాధ్యతను పార్టీ సభ్యులకు అప్పగిస్తున్నట్లు తెలిపారు. రాజ్యసభలో పార్టీ ఎలాంటి విప్ జారీ చేయడం లేదని పేర్కొంది.బీజేడీ ఎంపీ ముజిబుల్లా ఖాన్ రాజ్యసభలో ముస్లిం సమాజానికి ప్రాతినిధ్యం వహిస్తారని, బిల్లుకు సంబంధించిన అంశాలపై పార్టీ ఆందోళనలను వెల్లడిస్తారని అంతుకు ముందు పేర్కొంది. కానీ ఇప్పుడు ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంది. ఒడిషాలో బీజేపీకి ప్రధాన ప్రత్యర్థిగా బీజేడీ ఉన్నప్పటికీ.. గతంలో పలు సందర్భాల్లో ఎన్డీయే పార్టీకి పార్లమెంటులో మద్దతు ఇచ్చింది. జమ్ము కశ్మీర్ రీఆర్గనైజేషన్ బిల్లు, ముస్లిం హహిళల వివాహ హక్కుల రక్షణ బిల్లు, ఉపా చట్టం, ఆర్టీఐ చట్టం సవరణల బిల్లులకు బీజేడీ మద్దతు పలికింది.

## శాటిలైట్ స్పెక్ట్రమ్‌ను వేలం వేయలేము..
## కేంద్ర మంత్రి జ్యోతిరాథిత్య సింధియా



**విశ్వంభర, నేషనల్ బ్యూరో:** టెస్లా సీఈఓ ఎలన్ మస్క్ కు చెందిన ఇంటర్నెట్ స్టార్ లింక్ సేవలు భారత్‌లోకి ప్రవేశించడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్న విషయం తెలిసిందే. దీనికి ఇంకా ప్రభుత్వం ఆమోదం లభించనప్పటికీ ఇది త్వరలోనే అందుబాటులోకి రానున్నట్టు తెలుస్తోంది. జియో, ఎయిర్‌టెల్‌తో పాటు, ఎలన్ మస్క్ కంపెనీ స్టార్‌లింక్ అలాగే అమెజాన్ కైపర్ కూడా భారతదేశంలో శాటిలైట్ ద్వారా ఇంటర్నెట్ సేవలను అందించడానికి పోటీ పడుతున్నాయి. ఈ సేవలు అందుబాటులోకి వస్తే స్టార్ లింక్ ఆధిపత్యం చెలాయిస్తుందని, కాబట్టి దీనిని వేలం వేయాలని రిలయన్స్ సహా పలు సంస్థలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర కమ్యునికేషన్స్ మంత్రి జ్యోతిరాథిత్య సింధియా కీలక వ్యాఖ్యలు చేశారు. శాటిలైట్ స్పెక్ట్రం కేటాయింపు పరిపాలనా పరంగానే జరుగుతుందని, తమ నియంత్రణలో లేని ఆస్తిని వేలం వేయలేమని స్పష్టం చేశారు. కాబట్టి శాటిలైట్ ఇంటర్నెట్ సేవలను వేలం వేయలేమని తేల్చి చెప్పారు. ప్రపంచంలోని ప్రతి దేశానికీ ఇది వర్తిస్తుందన్నారు. రాజ్యసభలో ప్రశ్నోత్తరాల సమయంలో కాంగ్రెస్ నాయకుడు రణదీప్ సింగ్ సుర్జేవాలా అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు. వేలం ద్వారా కాకుండా పరిపాలనా పద్ధతుల ద్వారానే శాటిలైట్ స్పెక్ట్రమ్ కేటాయిస్తామని తెలిపారు. ప్రస్తుతం ప్రపంచంలో ఏ దేశమూ శాటిలైట్ స్పెక్ట్రమ్‌ను వేలం వేయడం లేదని తెలిపారు. అమెరికా ఆర్బిట్ చట్టంలో ఉపగ్రహ వేలంపై నిషేధం ఉందన్నారు. అలాగే యూరప్, ఫ్రాన్స్, జర్మనీ వంటి దేశాల్లో శాటిలైట్‌స్‌ను అడ్మినిస్ట్రేషన్ పరంగానే కేటాయించారని గుర్తు చేశారు. ప్రపంచ ప్రమాణాలనే భారత్ అనుసరిస్తుందని నొక్కి చెప్పారు.

## అవినాష్‌రెడ్డి సాక్షులను బెదిరిస్తున్నారు: వైఎస్ షర్మిల



**విశ్వంభర, విజయవాడ:** మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య కేసుపై ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కేసులో నిందితుడిగా ఉన్న ఎంపీ అవినాష్‌రెడ్డి బెయిల్‌పై ఉంటూ సాక్షులను బెదిరిస్తున్నారని ఆరోపించారు. వివేకా హత్య కేసులోని సాక్షులు ఒక్కొక్కరిగా ప్రాణాలు కోల్పోతున్నారని చెప్పారు.గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. ''వివేకా కుమార్తె సునీతకు ఇద్దరు పిల్లలున్నారు. ఆమె ప్రాణాలకు రక్షణ లేదు. ఈ కేసులో నిందితులుగా ఉన్నవారు సునీతను ఏమైనా చేస్తారనే భయం ఉంది. ఇటీవల నాకు తెలిసిన విషయాలు నన్ను ఆలోచింపజేస్తున్నాయి. అవినాష్ బెయిల్ రద్దు పిటిషన్‌పై ప్రభుత్వ అఫిడవిట్‌లో పలు అంశాలు ఉన్నాయి. విచారణ అధికారులను ఆయన పిలిపించుకొని బెదిరించారని అఫిడవిట్‌లో ఉంది. తప్పుడు రిపోర్టుపై అధికారులతో అవినాష్ సంతకాలు చేయించినట్లుగా ఉంది. అవినాష్ బెయిల్‌పై ఉన్నందునే సునీతకు న్యాయం జరగడం లేదు. సాక్షులను బెదిరించి ఒత్తిడి తెస్తున్నా.. బెయిల్ రద్దు చేయట్లేదు. వివేకాను సునీత, ఆమె భర్త చంపించారని తప్పుడు రిపోర్టు ఇచ్చారు. హత్య జరిగిన సమయంలో ఘటనాస్థలిలో ఉన్నది అవినాష్ రెడ్డే'' అని వైఎస్ షర్మిల అన్నారు.

## కర్నూలు, అనంతపురంలో భారీ వర్షం.. పిడుగులు పడి ఇద్దరు మృతి



**విశ్వంభర, అమరావతి:** ఏపీలో పలు చోట్ల భారీ వర్షం కురిసింది. ఉరుములు, మెరుపులతో కూడిన వాన పడింది. వర్షాలకు తోడు పలు చోట్ల ప్రజలను పిడుగులు సైతం భయపెట్టాయి. కర్నూలు, అనంతపురం జిల్లాలో పిడుగులు పడ్డాయి. ఈ ఘటనల్లో బాలుడితో సహా మహిళ మృతి చెందారు. మృతుడు కర్నూలు జిల్లా కందనదికి చెందిన బాలుడిగా గుర్తించారు. మృతురాలు అనంతపురం జిల్లా కదిరిపల్లిగా చెందిన మహిళగా గుర్తించారు. ఇద్దరు మృతదేహాలను పోస్టుమార్టంకు తరలించారు. వర్షం పడుతున్న సమయంలో బాలుడు, మహిళ వేర్వేరు చోట్ల చెట్టుకిందకు వెళ్లారని, ఆ సమయంలో పిడుగులు పడటంతో మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.

## తిరిగి రైల్వే శాఖకు వాసుదేవరెడ్డి.. ఆదేశాలు జారీ చేసిన ప్రభుత్వం




**విశ్వంభర, అమరావతి:** ఏపీ లిక్కర్ స్కాంలో నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న వాసుదేవరెడ్డి ని ప్రభుత్వం రిలీవ్ చేసింది. అంతేకాదు రైల్వే శాఖకు పంపింది. 2019 ఆగస్టులో ఆయన డిప్యుటేషన్‌పై రాష్ట్రానికి వచ్చారు. గత ఏడాది ఆగస్టు 25తో ఆయన డిప్యుటేషన్ ముగిసింది. మద్యం కుంభకోణంలో అవకతవకల ఆరోపణలు రావడంతో వాసుదేవరెడ్డి డిప్యుటేషన్‌ను ఏడాది పొడిగించాలని కేంద్రాన్ని ప్రభుత్వం కోరింది. దీంతో ఈ సంవత్సరం ఫిబ్రవరి 25 వరకు డిప్యుటేషన్ పొడిగించింది. అయితే డిప్యుటేషన్ ముగియడంతో తిరిగి వాసుదేవరెడ్డి రైల్వేకు పంపింది.

## పోలవరం ప్రాజెక్టులో మరో ముందడుగు..



**విశ్వంభర, పోలవరం:** పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో మరో కీలక ఘట్టానికి తెరలేచింది. సీఎం చంద్రబాబు గత నెల 27న పర్యటించి వెళ్ళాక ప్రాజెక్టు పనుల్లో వేగవంతంగా పనులు మొదలయ్యాయి. ప్రాజెక్ట్‌లో కీలకమైన గ్యాప్-1 రాక్-ఫిల్ డ్యామ్ పనులకు గురువారం శ్రీకారం చుట్టారు. జలవనరుల శాఖ, పోలవరం ప్రాజెక్టు అథారిటీ(పీ పీ ఏ), మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ (ఎంఈఐఎల్) అధికారులు ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతంలో పూజాలు నిర్వహించారు. గ్యాప్-1 రాక్‌ఫిల్ డ్యామ్ ను సుమారు 25 మీటర్ల ఎత్తుతో 540 మీటర్ల పొడవున నిర్మిస్తారు.ఈ సందర్భంగా జలవనరుల శాఖ, పీపీఏ అధికారులు, ఎంఏఐఎల్ ప్రతినిధులు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నిర్దేశాల మేరకు నిర్ణీత గడువులోగా ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు ప్రణాళిక బద్ధంగా పనులు చేస్తున్నట్లు తెలిపారు. అన్ని విభాగాలను సమన్వయం చేసుకుంటూ పనులు వేగవంతం చేసి ప్రాజెక్టును గడువులోగా పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. పూజా కార్యక్రమంలో పోలవరం ప్రాజెక్టు సీఈ కే నరసింహమూర్తి, ఎస్ఈ రెడ్డి రామచంద్రరావు, ఈఈ కే బాలకృష్ణ, పీపీఏసీఈ రమేష్ కుమార్, ఎంఈఐఎల్ జాయింట్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సతీష్ బాబు అంగర, జీ ఎం గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ పోలీసుల ముఠా అరెస్ట్



విశ్వంభర, ఏలూరు: పోలీసులమని చెప్పి జాతీయ రహదారిలో రాత్రివేళ వ్యాపారం చేసుకునే వారి నుంచి సొమ్ము దోచుకుంటున్న నలుగురు నకిలీ పోలీస్ ముఠాను ద్వారకాతిరుమల పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ వివరాలను ఏలూరు లోని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో గురువారం జరిగిన మీడియా సమావేశంలో జిల్లా అదనపు ఎస్‌పి నక్కా సూర్యచంద్రరావు వెల్లడించారు. భీమడోలు ఉంగుటూరు మండలాలకు చెందిన బుంగా ప్రశాంత్ కుమార్, పెరికె సురేంద్ర కుమార్, గొల్లా సురేష్ కుమార్, కోరపాటి రోహిత్ ముఠాగా ఏర్పడి పోలీసు డ్రెస్ వేసుకుని జాతీయ రహదారుల్లో దుకాణదారులను అర్ధరాత్రి వేళ బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్నారని సమాచారం వచ్చిందన్నారు.లక్ష్మీ నగర్ హైవే పక్కనే టీ కొట్టు నడుపుకునే ద్వారకాతిరుమల మండలం పావులవారిగూడెం గ్రామానికి చెందిన మాంద్రు డేవిడ్ అనే వ్యక్తి ని ఈ నెల ఒకటోతేదీ రాత్రి 11.30 గంటలసమయంలో నిందితులు పోలీస్ యూనిఫారమ్‌లో వెళ్ళి బెదిరించారని అదనపు ఎస్పీ చెప్పారు. అతని నుంచి రూ.1000 సొమ్ము తీసుకున్నారని వివరించారు. ఈ లోపు చుట్టుపక్కల దుకాణదారులు, హైవే పెట్రోలింగ్ అటురావడంతో కారులో నిందితులు పరారయ్యారని చెప్పారు. ఈ మేరకు ద్వారకాతిరుమల పోలీస్ స్టేషన్‌లో బాధితుడు డేవిడ్ ఫిర్యాదు చేశాడు. దీంతో ఏలూరు డీఎస్పీ డి.శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో, భీమడోలు సర్కిల్ ఇన్స్పెక్టర్ యుజె. విల్సన్, ద్వారకాతిరుమల ఎస్ఐటి సుదీర్ సిబ్బందితో కలసి దర్యాప్తు జరిపారు. నలుగురు నిందితులను గురువారం ఉదయం భీమడోలు జంక్షన్ వద్ద అరెస్టు చేశారని అదనపు ఎస్పీ వివరించారు. నిందితులు వ్యసనాలకు బానిసలై సులువుగా డబ్బులను సంపాదించేందుకు నకిలీ పోలీసులు అవతారం ఎత్తినట్లు విచారణలో తేలిందన్నారు. వారి నుండి ఒక సుజికి స్విఫ్ట్ డిజైర్ కారు, ఎపి పోలీస్ లోగోతో ఉన్న యూనిఫారం షర్ట్, నలుపురంగు హెడ్ కానిస్టేబుల్ విజిల్ గార్డు, పోలీస్ యూనిఫాం ఫ్యాంటు. ఎస్ అక్షరంతో వున్న నలుపు రంగు పోలీస్ వెబ్ బెల్ట్, ఒక లాఠీ స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఈ కేసులో నకిలీ పోలీసులను అరెస్ట్ చేసిన భీమడోలు సిఐ విల్సన్ , ద్వారకాతిరుమల ఎస్ఐ టీ సుదీర్ , సిబ్బంది ఎస్ శ్రీనివాస్, ఎస్‌కె బాజీ, ఎం వెంకటేశ్వరరావు,విజె.ప్రకాష్ బాబు, లను అదనపు ఎస్పీ అభినందించారు.

## అసమర్ధత కాంగ్రెస్ సర్కార్ పై ఇక సమరమే

- **స్థానిక సమస్యలపై ప్రజా ఉద్యమాలు నిర్మించాలి**
- **బిజెపి రాష్ట్ర కార్యదర్శి కొల్లి మాధవి**
- **ఆరు గ్యారెంటీలు, 420 హామీల అమలులో వైఫల్యాలను ఎండగట్టాలి**
- **బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్**
- **జిల్లా పదాధికారుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు దిశానిర్దేశం**



**విశ్వంభర, హనుమకొండ:** వరంగల్ జిల్లా ధర్మారంలోని బిజెపి కార్యాలయంలో గురువారం జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ అధ్యక్షతన బిజెపి జిల్లా స్థాయి పదాధికారుల సమావేశానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యదర్శి కొల్లి మాధవి పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేలా ఉద్యమ కార్యచరణ రూపొందించి ముందుకు వెళ్లాలని బిజెపి నిర్ణయించి, రైతు వ్యవసాయ కూలీలు, మహిళలు, నిరుద్యోగ, యువత అన్ని వర్గాల ప్రజల సమస్యలపై పోరాడాలని తీర్మానించింది. రాబోవు రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అడుగడుగున నిలదీసి ఒత్తిడి తీసుకువచ్చేలా ఆయా అంశాలపై ఆందోళన, నిరసనలకు సిద్ధం కావాలని తీర్మానించారు. కోట్లాది మంది భారతీయుల ఆకాంక్షలను నెరవేరుస్తూ, అనుక్షణం విలువలతో కూడిన రాజకీయాలు చేస్తూ.. ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా అవతరించిన బీజేపీ పార్టీ అని గుర్తుకు చేస్తూ... ఏప్రిల్ 6 తేదీన బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం సంస్థాగతంగా చేయవలసిన కార్యక్రమాలపై, భారత రాజకీయాల్లో బిజెపి తీసుకొచ్చిన సంస్కరణలు, ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో గత 10 సంవత్సరాల కాలంలో వికసిత్ భారత్ దిశగా ప్రయనిస్తున్న విధానాన్ని వివరించడం జరిగింది. రాబోయి కార్యక్రమాలు పైఏప్రిల్ 6 బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం. ఏప్రిల్ 11 జ్యోతిరావు పూలే జయంతి, ఏప్రిల్ 14 భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా విగ్రహాల వద్ద స్వచ్ఛతా కార్యక్రమాలు నిర్వహించాలి. మండలాల, డివిజనుల వారిగా క్రియాశీలక కార్యకర్తల సమావేశాలు, గావ్ చలో, బస్తి చలో అభియాన్ వంటి కార్యక్రమాలు నిర్వహించాలి. ఇతర విషయాలపై తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, రత్నం సతీష్, వన్నాల వెంకటరమణ, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రామచందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శిలు బాకం హరి శంకర్, మల్లాడి తిరుపతిరెడ్డి, డాక్టర్ గోగుల రాణా ప్రతాపరెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు పోలేపాక మార్టిన్ లూథర్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బైరి నాగరాజు, జిల్లా బీజేవైఎం అధ్యక్షులు ఎర్రగొల్ల భరత్ వీర్, జిల్లా, మండల పదాధికారులు, మండల అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, వివిధ మోర్చా ప్రధాన కార్యదర్శిలు పాల్గొన్నారు.

## ఘనంగా దొడ్డి కొమురయ్య 98 జయంతి వేడుకలు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**విశ్వంభర, మహేశ్వరం:** మహేశ్వరం మండల కేంద్రంలో దొడ్డి కొమురయ్య జయంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతంగ పోరాటంలో భాగంగా కొందరి చేతిలో ఉన్న వేలాది ఎకరాల భూమిని వారి చేతిలో నుంచి విముక్తి కల్పించి పేదలకు పంచిన పోరాటయోధుడు దొడ్డి కొమురయ్య అని కొనియాడారు. భూమి కోసం భుక్తి కోసం బానిస బతుకుల విముక్తి కోసం సాయుధ పోరాటం చేసి అమరుడైన దొడ్డి కొమురయ్య ఆశయాలను ముందుకు తీసుకొని పోవాలని అందుకోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఆయన చేసిన సేవలు చిరస్థాయిగా నిలుస్తాయని అన్నారు. దొడ్డి కొమురయ్య త్యాగం చిరస్మరణీయం, సాయుధ పోరాట కాలపు తొలి అమరుడు దొడ్డి కొమురయ్య త్యాగం చిరస్మరణీయమని మాజీమంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య జయంతిని పురస్కరించుకుని మాజీ మంత్రి సబిత ఇంద్రారెడ్డి వారి త్యాగాలను స్మరించుకున్నారు దొడ్డి కొమురయ్య అమరత్వం అందించిన చైతన్య స్ఫూర్తి మలి దశ తెలంగాణ ఉద్యమంలోనూ కొనసాగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం అధ్యక్షుడు పోల్కం బాలయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు సదానందం కురుమ, పెంటల రాయప్ప కురుమ, గుత్తి పాండు కురుమ, కుండె వెంకటేష్ కురుమ, పి అంజయ్య యాదవ్, కే చంద్రయ్య ముదిరాజ్, భాస్కర్ కురుమ, గుత్తి సురేష్ కురుమ, మిదింటి యాదగిరి కురుమ, ఎం బాలరాజ్ కురుమ, పోల్కం కిష్టయ్య కురుమ, పోల్కం రవి కురుమ సంఘం కమిటీ సభ్యులు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి ఆదర్శం



**విశ్వంభర, మీర్ పెట్:** తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, తొలి అమరుడు దొడ్డి కొమరయ్య జయంతి సందర్భంగా మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ చందనచెరువు కట్టపై దొడ్డి కొమరయ్య విగ్రహానికి పెద్ద కురుమ సిద్దాల భరత్, చెలువోజి బొడ్డు ధనరాజ్ ల ఆధ్వర్యంలో కురుమ సంఘం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి విగ్రహ దాతలు, మాజీ కార్పొరేటర్లు సిద్దాల లావణ్య బీరప్ప , సిద్దాల పద్మ అంజయ్య, సిద్దాల లార్డ్ బీరప్ప కురుమ, సిద్దాల మౌనిక శ్రీశైలం కురుమలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటానికి తొలి అమరత్వం ఇచ్చినవారే దొడ్డి కొమరయ్య అన్నారు. భూ సమస్యలపై దేశవ్యాప్తంగా చర్చ జరిగే విధంగా చేసిన వ్యక్తి దొడ్డి కొమరయ్య అని అన్నారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ కురుమ సంఘం మాజీ అధ్యక్షుడు సిద్దాల మహేష్, జిల్లెల్ గూడా మాజీ వార్డ్ సభ్యులు జంగయ్య, బొడ్డు సత్తయ్య కురుమ, సిద్దాల శ్రీనివాస్ కురుమ, అచ్చిన అంజయ్య కురుమ, అచ్చిన జగదీష్ కురుమ, చినిగి రమేష్, బాలప్ప కురుమ, సురేష్ సిద్దాల కృష్ణ పాల్గొన్నారు.

## మానవసేవయే.. మాధవసేవ - చండూరు సిఐ ఆదిరెడ్డి

- **ఏ ఆసరా లేని నిరుపేదలను ఆదుకోవడమే గాంధీజీ ఫౌండేషన్ ఆశయం**
- **ఆర్ధికంగా ఉన్నవారు నిరుపేదలను ఆదుకోండి.**

**విశ్వంభర, చండూర్** : మానవసేవయే మాధవ సేవ అని నిరుపేదలకు సేవ చేస్తే భగవంతునికి సేవ చేసినట్లు అని చండూర్ సీఐ ఆదిరెడ్డి అన్నారు. గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ కార్యక్రమంలో చండూర్ సిఐ , ఎస్సై లు ముఖ్య అతిధులుగా పాల్గొని నిరుపేద వృద్దులకు గాంధీజీ విద్యా సంస్థల్లో వారి చేతుల మీదుగా పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు తలపెట్టిన ఈ మహోత్తరమైన కార్యక్రమం ద్వారా నిరుపేద వృద్ధులను ఆదుకోవడం అంటే గొప్ప విషయమని అన్నారు. గాంధీజీ ఫౌండేషన్ ఇంకా ఎక్కువ మందికి సేవ చేసే శక్తిని భగవంతుడు ప్రసాదించాలని, రాబోయే రోజుల్లో గాంధీజీ ఫౌండేషన్ ద్వారా మరిన్ని సేవలు పేద ప్రజలకు అందాలని ఆశించారు. కోడి శ్రీనివాసులును ఆదర్శంగా తీసుకొని సమాజంలో మరికొంతమంది ముందుకు వచ్చి నిరుపేదలను ఆదుకోవాలని సూచించారు. నాలుగు పైసలు సంపాదిస్తే అయినవారిని మర్చిపోతున్న నేటి రోజుల్లో తన కండ్ల ముందు పేదరికంతో అల్లాడుతున్న వారికి ఆసరాగా ఉండాలన్న ధ్యేయంతో డాక్టర్ కోడి శ్రీనివాసులు స్థాపించిన గాంధీజీ ఫౌండేషన్ సేవలు అభినందనీయమని అన్నారు. రెండు సంవత్సరములు వరకు ప్రతినెల 30 మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల విలువ చేసే నిత్యావసర సరుకుల పంపిణీ చేయాలనే లక్ష్యంతో




ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు గత సంవత్సరం జనవరి నెల ఒకటో తేదీన ప్రారంభించిన గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో "నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ" కార్యక్రమం గురువారం నాడు స్థానిక గాంధీజీ విద్యాసంస్థల యందు 16వ నెల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు, గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్స్ సత్యనారాయణమూర్తి, పులిపాటి రాధిక, బుషిపాక యాదగిరి, బోడ విజయ్, గోపి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పథకం పేదింటి గృహాల్లో సంతోషం

**విశ్వంభర, చేవెళ్ల:** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ లో భాగంగా మొయినాబాద్ మండలం సురంగల్ గ్రామంలో సన్న బియ్యాన్ని చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య తో కలిసి రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వాలు చేయని పనిని రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తుందని ఆయన తెలిపారు. సన్నబియ్యంతో ఇవ్వడంతో పేద ప్రజలు సంతోషపడతారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఖాళీ బిందెలతో రోడ్డెక్కిన మహిళలు



**విశ్వంభర, రామచంద్రపురం:** కాజులూరు మండలం శీల గ్రామంలో దాహర్తితో జనం అల్లాడిపోతున్నారు. దాదాపు ఐదు సంవత్సరాల నుంచి ఇక్కడి ప్రజలు తాగునీటి సమస్యలు ఎదుర్కొంటున్నారు. నాటి వైసీపీ పాలకులు పట్టించుకోలేదు. కనీసం కూటమి ప్రభుత్వం అయినా స్పందించాలని కోరుతున్నారు. వివరాల్లోకి వెళితే.. గ్రామంలో కోరంగి కాల్వ పక్కన బోరు తవ్వారు. ఆయా బోరు నుంచి నీరు రావాలంటే పక్కనే విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాల్సి ఉంది.ఆయా ట్రాన్స్ఫార్మర్ ద్వారా నీరు కుళాయి లోకి వస్తాయి. కానీ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయడానికి అధికారులు మీన మేషాలు లెక్కిస్తున్నారు. గ్రామస్తులు విషయం అనేక సార్లు అడిగినా వారు పట్టించుకోవడం లేదు. ఓ పక్క వేసవి ముదురుతున్న నేపథ్యంలో దాహం తీర్చుకోవడానికి అల్లాడిపోతున్నారు. ఈ మేరకు సర్పంచ్ కోమలి వెంకట రమణ మాట్లాడుతూ అధికారులు తక్షణమే స్పందించాలని లేని పక్షం లో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని అంటున్నారు.

## ఏసీబీకి చిక్కిన శ్రీకాకుళం డీఎంహెచ్‌వో



**విశ్వంభర, శ్రీకాకుళం:** అవినీతి అధికారి ఏసీబీ వలకు చిక్కారు. ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ లంచం డబ్బులకోసం కక్కుర్తిపడ్డారు. బల్లకింద చేయి పెట్టి అడ్డంగా బుక్కయ్యారు. ఈ ఘటన శ్రీకాకుళంలో జరిగింది. పేదలకు వైద్యం అందించి ప్రాణాలు కాపాడాల్సిన డీఎంహెచ్‌వో లంచాల సొమ్ముకు అలవాటు పడ్డారు. ఎప్పుడూ మాదిరి అవినీతి తంతు సాజావుగానే జరిగిపోతుందిలే అని అనుకున్నారు. కానీ ఏసీబీ అధికారులు వదిలిపెట్టలేదు. పథకం ప్రకారం అదుపులోకి తీసుకున్నారు. శ్రీకాకుళం డీఎంహెచ్‌వో బాలమురళికృష్ణను స్థానిక ఉద్యోగి కలిశారు. తనకు రీపోస్టింగ్ ఇవ్వాలని కోరారు.అయితే ఇందుకు రూ.20 వేలు ఇవ్వాలని బాలమురళికృష్ణ డిమాండ్ చేశారు. లంచం ఇచ్చుకోలేని సదరు ఉద్యోగి ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. దీంతో లంచం తీసుకుంటుండగా బాలమురళికృష్ణను రెడ్ హ్యాండెండ్‌గా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. శాఖా పర్యమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోవాలి.

### వరంగల్ జిల్లా నిరుద్యోగ యువతీ, యువకులకు కలెక్టర్ సత్య శారద విజ్ఞప్తి



**విశ్వంభర, వరంగల్ :** తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రత్యేక చొరవ తీసుకొని ఏప్రిల్ 11న వరంగల్ జిల్లా నిరుద్యోగ యువతీ, యువకులకు టాస్క్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేస్తున్న మెగా జాబ్ మేళా సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సత్య శారద సూచించారు. జాబ్ మేళాకు సంబంధించిన సన్నాహాక సమావేశం గురువారం వరంగల్ లోని ఎంకే నాయుడు ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి పలు కంపెనీల ప్రతినిధులు, బీసీ, ఎస్సీ కార్పొరేషన్ అధికారులు... డిఆర్డిఓ జిఎం, జడ్పీ సీఈవో, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ రామేశ్వర్, మెప్మా ప్రతినిధులు సుమారు 200 మంది వరకు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరంగల్ జిల్లా యువతీ యువకులందరూ మెగా జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొని, తమ పేరును నమోదు చేసుకొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవల్సిందిగా కోరారు.నిర్వాహకులు విడుదల చేసిన పోస్టర్ లో ఉన్న క్యూఆర్ కోడ్ ద్వారా నిరుద్యోగ యువతీ యువకులు ఎన్ రోల్ చేసుకోని ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలన్నారు. ఏప్రిల్ 11వ తేదీన ఉదయం 9:30 గంటల నుండి ప్రారంభం అవుతుందని కలెక్టర్ గుర్తు చేశారు.

## భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలి చిలుక ఉపేందర్ రెడ్డి



**విశ్వంభర, ఎల్బీనగర్:** భక్తులకు ఎలాంటి అసౌకర్యకుండా చూడాల్సిన బాధ్యత నూతన కార్యవర్గంపై ఉన్నదని కాంగ్రెస్ పార్టీ యువజన రాష్ట్ర నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి అన్నారు. గురువారం ఆర్కె పురం డివిజన్ పరిధిలోని సౌభాగ్య పురం కాలనీలోని అలివేలు మంగ పద్మావతీ గోదా సమేత వేంకటేశ్వర స్వామి దేవస్థానం నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఛైర్మన్ చంద్ర శేఖర్, వైస్ ఛైర్మన్ కె. వి. రమణయ్య, కార్యదర్శి వెంకట్ రెడ్డి, కోశాధికారి రామకృష్ణ మూర్తి లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం సెక్రటరీ నరసింహా రెడ్డి, దేవాలయ మాజీ ఛైర్మెన్ సుధాకర్ గుప్తా, కృష్ణమూర్తి, కరుణ, అనిల్ చంద్రకాంత్, రఘు, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## వాసవి బిజినెస్ గ్రూప్ (వీబిజీ) కో ఫౌండర్ గా కొమురవెల్లి మారుతి

**విశ్వంభర, ఎల్బీనగర్:** వ్యాపార నెట్వర్కింగ్ గ్రూపు లలో అగ్రగామిగా ఉన్న వాసవి బిజినెస్ గ్రూప్ (వీబిజీ) కో ఫౌండర్ గా, గ్లోబల్ ప్రెసిడెంట్ గా కొమురవెల్లి మారుతిని నియమించారు. గురువారం సికింద్రాబాద్ లోని క్లాసిక్ గార్డెన్ లో జరిగిన విబీజీ ఆరో వార్షికోత్సవం లో ఈమేరకు వీబీజీ ఫౌండర్ టీఎస్వీ ప్రసాద్, ఫౌండర్ మడిపడి రాజు ప్రకటించారు. కో ఫౌండర్స్ గ్లోబల్ వైస్ ప్రెసిడెంట్ గా ఊక సతీష్, సెక్రటరీ గా సంతోష్, ట్రెజరర్ గా సుమన్ ను నియమించారు. ఈ సందర్భంగా వీరిని పలువురు అభినందించారు.

# కోల్‌కతా చేతిలో చిత్తైన హైదరాబాద్



**కోల్‌కతా:** ఐపీఎల్ 18 లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు హ్యాట్రిక్ ఓటమి. కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఎస్‌ఆర్‌హెచ్ 80 పరుగుల తేడాతో చిత్తుగా ఓడింది. 201 పరుగుల భారీ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన హైదరాబాద్ 16.4 ఓవర్లలో 120 పరుగులకే కుప్పకూలింది. క్లాసెన్ (33: 21 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సులు) టాప్ స్కోరర్. మెండిస్ (27: 20 బంతుల్లో 1 ఫోర్లు, 2 సిక్సులు) పరుగులు చేశాడు. మిగతావారు దారుణంగా విఫలమయ్యారు. కోల్‌కతా బౌలర్లలో వైభవ్ అరోరా 3/29, వరుణ్ చక్రవర్తి 3/22, రస్సెల్ 2/21, హర్షిత్ రాణా 1/15, సునీల్ నరైన్ 1/30 వికెట్లు తీశారు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ వైభవ్ అరోరాకు వచ్చింది.

### పెవిలియన్‌కు క్యూ కట్టిన బ్యాటర్లు..

201 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన హైదరాబాద్ ఏ దశలోనూ విజయం దిశగా పయనించలేదు. తొలి ఓవర్ రెండో బంతికే వికెట్ కోల్పోయింది. వైభవ్ అరోరా బౌలింగ్‌లో ట్రావిస్ హెడ్ (4) క్యాచ్ ఔటయ్యాడు. రెండో ఓవర్‌లో మరో ఓపెనర్ అభిషేక్ శర్మ (2) పెవిలియన్ చేరాడు. మూడో ఓవర్ తొలి బంతికి ఇషాన్ కిషన్ (2)ను వైభవ్ అరోరా ఇంటికి పంపించాడు. దీంతో ఆ జట్టు 9 పరుగులకే మూడు కీలక వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. అయితే ఐదో ఓవర్లో నితీశ్ రెడ్డి రెండు ఫోర్లు, ఒక సిక్స్ కొట్టగా, మరో బ్యాటర్ మెండిస్ ఏడో ఓవర్లో వరుసగా సిక్స్, ఫోర్ కొట్టడంతో హైదరాబాద్ ఇన్నింగ్స్‌లో ఒక్కసారిగా ఊపువచ్చింది. అయితే అదే ఓవర్ నాలుగో బంతికి రస్సెల్ బౌలింగ్‌లో నితీశ్ రెడ్డి (19: 15 బంతుల్లో 2 ఫోర్లు, ఒక సిక్స్) ఔటయ్యాడు. దీంతో తీవ్రమైన ఒత్తిడికి లోనైన ఎస్‌ఆర్‌హెచ్‌కు పరుగులు రాబట్టడం గగనమైంది. నరైన్ బౌలింగ్‌లో మెండిస్ ఔటయ్యాడు. పది ఓవర్లకు హైదరాబాద్ స్కోర్ 72/5. ఓవైపు లక్ష్యం ఎక్కువే ఉన్నప్పటికీ.. క్రీజులో హిట్టర్ క్లాసెన్, కమిన్స్ ఉండడంతో అభిమానుల్లో ఆశలు మిగిలేఉన్నాయి. ఈ దశలో 14వ ఓవర్లో వరుసగా రెండు సిక్సులు బాదిన క్లాసెన్.. ఆ తర్వాతి ఓవర్లో అరోరాకు చిక్కాడు. భారీ షాట్ ఆడే క్రమంలో అలీ క్యాచ్ పట్టడంతో పెవిలియన్ చేరాడు. దీంతో హైదరాబాద్ ఓటమి ఖరారైంది. ఇక 16 ఓవర్లో వరుణ్ చక్రవర్తి తొలి రెండు బంతులకు కమిన్స్, సిమర్జిత్ సింగ్‌ను ఔట్ చేశాడు. చివరి వికెట్‌ను రస్సెల్ తీశాడు. దీంతో 16.4 ఓవర్లలోనే ఎస్‌ఆర్‌హెచ్ కథ ముగిసింది. తొలుత టాస్ ఓడి బ్యాటింగ్ చేసిన కేకేఆర్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 200 పరుగులు చేసింది. వెంకటేశ్ అయ్యర్ (60; 29 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్సులు), రఘువంశీ (50; 32 బంతుల్లో 2 సిక్సులు, 5 ఫోర్లు) చెలరేగారు. కెప్టెన్ అజింక్య రహానే (38; 27 బంతుల్లో 4 సిక్సులు, ఒక ఫోర్), రింకుసింగ్ (32*; 17 బంతుల్లో ఒక సిక్స్, నాలుగు ఫోర్లు) ఫర్వాలేదనిపించారు. చివరి బంతికి రస్సెల్ (1) రనౌటయ్యాడు. డికాక్ (1), నరైన్ (7)లు నిరాశపర్చారు. సన్‌రైజర్స్ బౌలర్లలో షమీ, కమిన్స్, జీషన్ అన్సారీ, హర్షల్ పటేల్, కమిందు మెండిస్ తలో వికెట్ తీశారు.

## ఆ ముగ్గురు భారత క్రికెట్‌కు బంగారు నిధులు : నితీశ్ రెడ్డి



**విశ్వంభర, స్పోర్ట్స్ :** భారత స్టార్ క్రికెటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, జస్ప్రిత్ బుమ్రా భారత క్రికెట్‌కు బంగారు నిధులు లాంటి వారని టీమిండియా, సన్‌రైజర్స్ హైదరాబాద్ యువ బ్యాటర్ నితీశ్ కుమార్ రెడ్డి తెలిపాడు. తాజాగా జియోహాట్‌స్టార్‌తో నితీశ్ మాట్లాడుతూ.. దిగ్గజ క్రికెటర్లపై ప్రశంసలు కురిపించాడు. ఈ తరం భారత క్రికెట్‌ను కోహ్లీ, రోహిత్, బుమ్రాలతోపాటు ఇతర క్రికెటర్లు నిర్మించారని చెప్పాడు. వారు భారత క్రికెట్‌ను ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లారని, మేము వారి వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్తామన్నాడు. 'ధోనీ వంటి నాయకత్వ లక్షణాల కలిగి ఉండాలని కోరుకుంటాను. కోహ్లీ దూకుడు, ఆటపై అభిరుచిని ఇష్టపడతాను. ఇక, రోహిత్ ఆడే పుల్ షాట్‌ను నేర్చుకోవాలనుకుంటున్నా.' అని చెప్పుకొచ్చాడు. బుమ్రాను ఎదుర్కోవడం సవాల్‌తో కూడుకున్నదని, అతన్ని ఎదుర్కోవడం ఉత్సాహంగా ఉంటుందన్నాడు. అతని బౌలింగ్‌లో కొన్ని పరుగులు సాధించినా ఆనందపడతానని చెప్పుకొచ్చాడు.

## ఆసియా క్రికెట్ కౌన్సిల్ చైర్మన్‌గా మొహ్సిన్ నఖ్వీ



**విశ్వంభర, స్పోర్ట్స్ :** పాకిస్తాన్ క్రికెట్ బోర్డు(పీసీబీ) ప్రెసిడెంట్ మొహ్సిన్ నఖ్వీ ఏసియన్ క్రికెట్ కౌన్సిల్(ఏసీసీ) కొత్త చైర్మన్‌గా నియామకం అయ్యాడు. గురువారం వర్చువల్‌గా జరిగిన ఏసీసీ వార్షిక సాధారణ సమావేశంలో కొత్త చెర్మన్ నియామకం జరిగింది. గురువారం నుంచే నఖ్వీ బాధ్యతలు చేపడతాడని ఏసీసీ తెలిపింది. శ్రీలంక క్రికెట్ హెడ్ షమ్మీ సిల్వా నుంచి నఖ్వీ పగ్గాలు అందుకున్నాడు. ఏసీసీ చైర్మన్ పదవిలో రెండేళ్లపాటు కొనసాగుతాడు. 'వరల్డ్ క్రికెట్‌కు ఆసియా హార్ట్ బీట్ లాంటిది. క్రికెట్ అభివృద్ధికి బోర్డు సభ్యులతో కలిసి పని చేయడానికి నేను కట్టుబడి ఉన్నాను. ఆసియా క్రికెట్‌ను ఉన్నత శిఖరాలకు తీసుకెళ్తాం.' అని నఖ్వీ తెలిపారు. ఈ ఏడాది సెప్టెంబర్‌లో జరిగే ఆసియా కప్ నఖ్వీకి అతిపెద్ద సవాల్ కానుంది. ఆ టోర్నీకి భారత్ ఆతిథ్యమిస్తుండగా.. పాక్ మ్యాచ్‌లు తటస్థ వేదికపై జరగనున్నాయి. తటస్థ వేదికపై నఖ్వీ నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

## స్వదేశానికి బౌలర్ కగిసో రబాడ



**న్యూఢిల్లీ:** గుజరాత్ టైటాన్స్ స్టార్ బౌలర్ కగిసో రబాడ స్వదేశం దక్షిణాఫ్రికాకు బయల్దేరి వెళ్లాడు. వ్యక్తిగత కారణాలతో అతను వెళ్లినట్లు గుజరాత్ టైటాన్స్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొంది. అయితే ఈ అత్యవసర ప్రయాణానికి గల కారణాలు ఏంటో ఫ్రాంచైజీ వెల్లడించలేదు. బుధవారం రాయల్ చాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ)తో మ్యాచ్‌లోనూ రబాడను తుది జట్టులోకి తీసుకోలేదు. రబాడ స్థానంలో యువ బౌలర్ అర్షద్‌ఖాన్‌కు అవకాశం కల్పించారు.

# అయోధ్య రాముడి సన్నిధిలో ముంబై క్రికెటర్లు



**ముంబయి :** ఐపీఎల్ 18వ సీజన్‌లో ముంబై ఇండియన్స్ తమ సొంత మైదానంలో బోణీ కొట్టి పాయింట్ల ఖాతా తెరిచింది. తదుపరి మ్యాచ్‌లో లక్నోసూపర్ జెయింట్స్‌తో తలపడనుంది ముంబై. ఈ మ్యాచ్ కోసం ఉత్తరప్రదేశ్ చేరుకున్నారు ఇరుజట్ల ఆటగాళ్లు. కీలకమైన ఈ మ్యాచ్‌కు ముందు ముంబై స్టార్ ఆటగాడు సూర్యకుమార్ యాదవ్ అయోధ్య రాముడిని దర్శించుకున్నాడు. భార్య దేవిశ యాదవ్‌తో కలిసి బాల రాముడికి పూజలు చేసి.. ఆశీర్వాదం తీసుకున్నాడు సూర్య. అతడితో పాటు ముంబై ఆటగాళ్లు తిలక్ వర్మ, పేసర్ దీపక్ చాహర్, కరణ్ శర్మ అయోధ్య మందిరాన్ని సందర్శించారు. గత 13 సీజన్లుగా తొలి మ్యాచ్‌లో ఓడిపోతూ వస్తున్న ముంబై ఇండియన్స్ సొంత మైదానంలో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో 27 పరుగులతో నాటౌట్‌గా నిలిచిన సూర్య కుమార్ యాదవ్ తమ జట్టు బోణీ కొట్టడంలో కీలక పాత్ర పోషించాడు. కోల్‌కతాను 116 పరుగులకే కట్టడి చేసిన ముంబై.. స్వల్ప లక్ష్యాన్ని 16.2 ఓవర్లలోనే ఊదేసింది.

# పాకిస్థాన్ జట్టుకు భారీ జరిమానా

**విశ్వంభర, క్రిడావిభాగం :** పాకిస్థాన్ క్రికెట్ జట్టుకు న్యూజిలాండ్ పర్యటన చాలా దారుణంగా సాగుతోంది. ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ లో ఆ జట్టు 41 తేడాతో ఘోర పరాజయాన్ని చవిచూసింది. ఆ తర్వాత పాకిస్థాన్ జట్టు మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ ను కూడా కోల్పోయింది. ఈ సిరీస్‌లో తొలి రెండు మ్యాచ్‌లలో పాకిస్థాన్ న్యూజిలాండ్ చేతిలో ఓడిపోయింది. రెండో మ్యాచ్‌లో ఓటమితో పాటు మొత్తం పాకిస్థాన్ జట్టుకు కూడా ప్రత్యేక శిక్ష పడింది. న్యూజిలాండ్‌తో జరిగిన రెండో వన్డేలో ఘోర పరాజయం పాలైన తర్వాత పాకిస్థాన్ క్రికెట్ జట్టుకు మ్యాచ్ రిఫరీ జరిమానా విధించారు. రెండో వన్డేలో పాకిస్థాన్ జట్టు స్లో ఓవర్ రేట్ కారణంగా తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వచ్చింది. దీని కారణంగా మొత్తం జట్టుకు మ్యాచ్ ఫీజులో 5 శాతం జరిమానా విధించారు. ఐసీసీ ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.22 ప్రకారం.. పాకిస్థాన్ జట్టు నిర్ణీత సమయం కంటే ఒక ఓవర్ వెనుకబడి ఉంది. దీని కారణంగా మ్యాచ్ రిఫరీ ఈ శిక్ష విధించాడు. జట్టులోని అందరు ఆటగాళ్లు ఈ శిక్షను అనుభవించాల్సి ఉంటుంది. పాకిస్థాన్‌కు వరుసగా రెండో సారి జరిమానా.

న్యూజిలాండ్‌తో జరిగిన వన్డే సిరీస్ లో పాకిస్థాన్ క్రికెట్ జట్టుకు వరుసగా రెండోసారి జరిమానా విధించబడింది. తొలి వన్డే మ్యాచ్‌లో కూడా పాకిస్థాన్ జట్టు తన ఓవర్లను సకాలంలో పూర్తి చేయలేకపోయింది. రెండో మ్యాచ్ లో కూడా అదే జరిగింది. పాకిస్థాన్ కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్ తన తప్పును మ్యాచ్ రిఫరీ ముందు అంగీకరించాడు. దీని కారణంగా ఎటువంటి విచారణ జరగలేదు. ఈ సిరీస్ లో పాకిస్థాన్ క్రికెట్ జట్టు ప్రదర్శన గురించి మాట్లాడుకుంటే.. పాకిస్థాన్ మొదటి వన్డేను 73 పరుగుల తేడాతో కోల్పోయింది. కాగా రెండో వన్డేలో న్యూజిలాండ్ పాకిస్థాన్‌ను 84 పరుగుల తేడాతో ఓడించింది. ఈ రెండు వన్డే మ్యాచ్ లలో పాకిస్థాన్ క్రికెట్ జట్టు బ్యాటింగ్ అంతగా బాగా లేదు. ఇప్పుడు సిరీస్ లోని మూడో మ్యాచ్ ఏప్రిల్ 5న బే ఓవల్ మైదానంలో జరుగుతుంది.

## ముంబయిని వదిలేసి.. సూర్యకుమార్ కూడా గోవా వెళ్తున్నాడా?



**ముంబయి :** టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కూడా ముంబై జట్టును వీడనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ముంబైని వదిలేసి అతను దేశవాళీ క్రికెట్‌లో గోవా జట్టు తరపున ఆడనున్నట్లు రూమర్స్ వ్యాపిస్తున్నాయి. ముంబై జట్టుకు చెందిన మరో క్రికెటర్ జైస్వాల్.. వచ్చే సీజన్ గోవా జట్టుకు ఆడనున్న విషయం తెలిసిందే. జైస్వాల్ తరహాలోనే సూర్యకుమార్ యాదవ్ కూడా వెళ్తున్నట్లు ఊహాగానాలు వినిపించాయి. అయితే ఆ వార్తలకు ముంబై క్రికెట్ సంఘం చెక్ పెట్టేసింది. ముంబై జట్టుకే ఆడేందుకు సూర్య కట్టుబడి ఉన్నట్లు ఎంసీఏ స్పష్టం చేసింది. సూర్యకుమార్ గురించి సోషల్ మీడియాలో వ్యాపిస్తున్న రూమర్స్ గురించి తెలుసు అని ఎంసీఏ చెప్పింది. ఆ వార్తల్లో వాస్తవం లేదని ఎంసీఏ కార్యదర్శి అభయ్ హదాప్ పేర్కొన్నారు. సూర్యకుమార్‌తో గురువారం ఉదయం ఎంసీఏ అధికారులు ఈ అంశం గురించి చర్చించారు. గోవాకు సూర్య వెళ్తున్నట్లు వస్తున్న వార్తలు నిరాధారమైనవని పేర్కొన్నారు. తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయవద్దు అని ఎంసీఏ అధికారులు కోరారు. ప్లేయర్లకు సపోర్టు ఇవ్వాలని కోరారు. ప్రస్తుతం ఐపీఎల్‌లో ముంబై జట్టుకు ఆడుతున్న సూర్యకుమార్ ఇవాళ అయోధ్య రామాలయాన్ని విజిట్ చేశారు.

## పీపీఎఫ్ ఖాతాల నామినీ అప్‌డేట్ కోసం ఎటువంటి ఛార్జీలు ఉండవు: ఆర్థిక మంత్రి



**విశ్వంభర, బిజినెస్ బ్యూరో:** చిన్న మొత్తాల పొదుపు పథకం పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్(పీపీఎఫ్) అకౌంట్లకు సంబంధించి ఆర్థిక శాఖ కీలక నోటిఫికేషన్ విడుదల చేసింది. పీపీఎఫ్ అకౌంట్ల నామినీ అప్‌డేట్ లేదా మార్పునకు ఇకమీదట ఎలాంటి ఛార్జీలు ఉండవని వెల్లడించింది. ఈ మేరకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఎక్స్‌లో పోస్ట్ చేశార్. పీపీఎఫ్ అకౌంట్ల విషయంలో నామీనీ వివరాలను మార్చడానికి పలు ఆర్థిక సంస్థలు ఫీజులు వసూలు చేస్తున్నట్టు తమ దృష్టికి వచ్చింది. అటువంటి ఛార్జీలను తొలగించడానికి జీఓ తీసుకొచ్చాం. ఇటీవల ప్రభుత్వ సేవింగ్స్ ప్రమోషన్ జనరల్ రూల్స్ 2018లో అవసరమైన మార్పులు చేశాం. పీపీఎఫ్ ఖాతాల కోసం నామినీల అప్‌డేషన్‌పై ఏవైనా ఛార్జీలను తొలగించడానికి గెజిట్ నోటిఫికేషన్ ద్వారా ప్రభుత్వ సేవింగ్స్ ప్రమోషన్ జనరల్ రూల్స్ 2018లో అవసరమైన మార్పులు జరిగాయి. ఇటీవల ఆమోదించిన బ్యాంకింగ్ సవరణ బిల్లు 2025 ప్రకారం, నాలుగు నామినీలను ఇచ్చేందుకు అనుమతి ఉందని ఆమె తెలిపారు. సాధారణంగా పొదుపు పథకాలకు నామినీగా ఎవరినైనా చేర్చడం తప్పనిసరి. ఖాతాదారు మరణించిన సమయంలో నామినీగా ఉన్న వ్యక్తికి నిధులు బదిలీ చేస్తారు. అయితే, ఈ వివరాల సేకరణ కోసం ఇప్పటివరకు రూ. 50 ఛార్జీ వసూలు చేశారు. దీన్ని రద్దు చేస్తూ, ఇకపై ఎటువంటి ఛార్జీలు అవసరంలేదని కేంద్రం స్పష్టం చేసింది. ఈ నిర్ణయం ఏప్రిల్ 2 నుంచే అమల్లోకి వచ్చింది.

## ప్రపంచ మార్కెట్లను షేక్ చేసిన ట్రంప్ టారిఫ్

**వాషింగ్టన్ :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దెబ్బకు అమెరికా సహా ఆసియా మార్కెట్లన్నీ అతలాకుతలం అయ్యాయి. ఆసియా మార్కెట్లే కాదు అమెరికా మార్కెట్లు కూడా చుక్కలు చూస్తున్నాయి. అమెరికా విమోచనదినం పేరుతో భారత కాలమానం ప్రకారం రాత్రి 2గంటల ప్రాంతంలో ట్రంప్ నిర్వహించిన మీడియా సమావేశంలో ప్రపంచ దేశాలపై టారిఫ్ బాంబులు పేల్చారు. మొదట్నుంచీ ట్రంప్ చెబుతున్నట్లుగానే ఏ దేశం మీద ఎంత టారిఫ్ విధిస్తోందీ అనేది లెక్కలతో సహా ప్రకటించారు. దీంతో అమెరికా మార్కెట్లు ఒక్కసారి కుదేలయ్యాయి. ప్రపంచ మార్కెట్లు కూడా నష్టాలను చవిచూస్తున్నాయి. ప్రపంచ దేశాలపై అమెరికా వాణిజ్య యుద్ధ ఫలితాలు క్షణాల్లో కనిపిస్తున్నాయి.ఇక అమెరికా అధ్యక్షుడు తెరతీసిన వాణిజ్య యుద్ధంపై ప్రతీకారం తీర్చుకుంటానని కెనడా ప్రధాని ప్రతిజ్ఞ చేయడం దీనికి అద్దం పడుతోంది. ట్రంప్ దెబ్బకు ఆసియా మార్కెట్లు కుదేలవుతున్నాయి. జపాన్ లీడింగ్ స్టాక్ ఇండెక్స్ నిక్కీ 3.5శాతం అంటే భారీగా దాదాపు 1135 పాయింట్ల మేర పడిపోయింది. మరోవైపు అమెరికా స్వంత మార్కెట్ కూడా బాగా ప్రభావితం అవుతోంది.బుధవారం అమెరికా మిగతా మార్కెట్ ఇండెక్స్ లైన్ అమెరికా టెక్ 100, డౌజోన్స్, ఎస్ అండ్ పి సూచీలు లాభాల్లోనే ముగిశాయి. ట్రంప్ ఎఫెక్ట్ కారణంగా గోల్డ్ ప్రైస్ అమాంతం పెరిగిపోతోంది. భారతదేశంపై 26శాతం సుంకాలు విధించనున్నట్లు అమెరికా ప్రకటించింది. ఈ నేపథ్యంలో నేడు భారత స్టాక్ మార్కెట్లో ఎలాంటి పరిణామాలు చోటుచేసుకుంటాయన్న ఉత్కంఠ నెలకొంది. ఇక నిఫ్టీ ఉదయం ప్రారంభం అవ్వగానే భారీగా 390 పాయింట్ల నష్టపోయింది. తర్వాత మెల్లిగా కోలుకుంటూ ఒక దశలో 140 పాయింట్ల దగ్గర కదలాడుతోంది.

# ట్రంప్ టారిఫ్ బాంబ్.. భారత్‌లో ఈ రంగాలపై ఎఫెక్ట్



**ముంబయి:** అంచనాలను మించి భారత్‌పై టారిఫ్‌ల బాంబు వేశారు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. న్యూ దిల్లీ తమకు వాణిజ్య భాగస్వామి అని చెబుతూనే.. సుంకాల మోత మోగించారు. అమెరికా ఉత్పత్తులపై ఇతర దేశాలు విధిస్తున్న టారిఫ్‌లతో పోలిస్తే.. తాము సగం మేర మాత్రమే వసూలు చేయనున్నట్లు తెలిపారు. భారత్ తమ ఉత్పత్తులపై సగటున 52% సుంకం విధిస్తున్నందున, తాము 27% సుంకం విధిస్తున్నట్లు వెల్లడించారు. అయితే, ట్రంప్ నిర్ణయంతో మన దేశంలోకి కొన్ని రంగాలపై కీలక ప్రభావం పడనుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ముఖ్యంగా వ్యవసాయ అనుబంధ, ఫార్మా ఉత్పత్తులపై ఎఫెక్ట్ ఉండనున్నట్లు పేర్కొంటున్నారు. మరి ఆ రంగాలు ఏంటంటే..?

వ్యవసాయం, డెయిరీ, సీఫుడ్..

గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనిషియేటివ్ విశ్లేషణ ప్రకారం.. ట్రంప్ టారిఫ్‌ల వల్ల వ్యవసాయ రంగ సంబంధిత ఎగుమతులపై అత్యధిక ప్రభావం ఉండనున్నట్లు తెలుస్తోంది. భారత రొయ్యలు, ఇతర సీఫుడ్ ఉత్పత్తులకు యూఎస్ ప్రధాన దిగుమతిదారుగా ఉంది. 2024లో అమెరికాకు చేపలు, ఇతర ప్రాసెస్డ్ సీఫుడ్ ఎగుమతుల విలువ 2.58 బిలియన్ డాలర్లుగా ఉంది. ఇప్పుడు తాజా సుంకాల వల్ల అగ్రరాజ్య మార్కెట్లో వీటి ధరలు పెరుగుతాయి. దీంతో గిరాకీ ఆశించిన మేర ఉండకపోవచ్చని నిపుణుల అభిప్రాయం.రంగాల వారీగా ఉత్పత్తులపై సుంకాలు భిన్నంగా ఉంటాయి. ట్రంప్ తాజా నిర్ణయంతో మన డెయిరీ ఉత్పత్తులపై టారిఫ్‌లు 38.23 శాతానికి చేరనున్నాయి. దీంతో అగ్రరాజ్యంలో మన వెన్న, నెయ్యి, పాలపొడి ధరలు కూడా పెరుగుతాయి. భారత్ నుంచి అమెరికాకు 181.49 మిలియన్ డాలర్ల డెయిరీ ఎగుమతులు జరుగుతున్నాయి. దీంతో పాటు ప్రాసెస్డ్ ఫుడ్, చక్కెర, కోకో ఎగుమతులపై ప్రభావం పడనుంది.

టెక్స్‌టైల్స్, బంగారం..

భారత్ నుంచి ఏటా 11.88 బిలియన్ డాలర్ల విలువైన బంగారం, వెండి, వజ్రాభరణాలు అగ్రరాజ్యానికి ఎగుమతి అవుతున్నాయి. తాజా పెంపుతో వీటిపై సుంకం 13.32 శాతానికి చేరనుంది. దీంతో అమెరికాలో ఆభరణాల ధరలు పెరగనున్నాయి. ఇక, జౌళి పరిశ్రమ పైనా అధిక ప్రభావమే పడనుంది. 202324 ఆర్థిక సంవత్సరంలో మన దేశం నుంచి 9.6 బిలియన్ డాలర్ల విలువైన దుస్తులు, ఇతర టెక్స్‌టైల్ ఫ్యాబ్రిక్స్ ఎగుమతి అవుతున్నాయి. మనం చేసే మొత్తం టెక్స్‌టైల్ ఎగుమతుల్లో 28 శాతం అమెరికాకే వెళ్తున్నాయి.

చెప్పులపైనా..

పాదరక్షల పరిశ్రమ పైనా సుంకాల ప్రభావం ఉండనుంది. మన దేశం నుంచి 457.66 మిలియన్ డాలర్ల విలువైన ఫుట్‌వేర్ ఉత్పత్తులు యూఎస్‌కు ఎగుమతి అవుతున్నాయి. వీటిపై అమెరికాభారత్ మధ్య సుంకాల వ్యత్యాసం 15.56 శాతంగా ఉంది. దీంతో అగ్రరాజ్య మార్కెట్లో మన చెప్పుల ధరలు మరింత ప్రియం కానున్నాయి. దీంతో కస్టమర్లు ఇతర దేశాల ఉత్పత్తులను ప్రత్యామ్నాయంగా ఎంచుకునే అవకాశం ఉంది.

ఎలక్ట్రానిక్స్..

ఎలక్ట్రానిక్స్, టెలికాం రంగాన్ని చూస్తే.. 2024లో 14.39 బిలియన్ డాలర్ల విలువైన ఉత్పత్తులు మన దేశం నుంచి అమెరికాకు ఎగుమతి అయ్యాయి. ఇప్పుడు సుంకాల పెంపుతో యూఎస్ మార్కెట్‌లో భారత ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల ధరలు పెరగనున్నాయి. ఇక, బాయిలర్లు, టర్బైన్స్, కంప్యూటర్ల వంటి ధరలు కూడా ప్రియమవుతాయి.

# మారుతీ సుజుకి కస్టమర్లకు బిగ్ షాక్..

**ఏప్రిల్ 8 నుంచి కార్ల ధరల్లో భారీ పెరుగుదల**



**విశ్వంభర, బిజినెస్ :** మారుతి సుజుకి ఏప్రిల్ 8, 2025 నుండి కార్ల ధరలను పెంచబోతోంది. కంపెనీ తన మోడళ్ల ధరను రూ.62,000 వరకు పెంచనుంది. దీనికి సంబంధించి వివరాలను వివరంగా తెలుసుకుందాం. దేశంలోని అతిపెద్ద కార్ల తయారీ సంస్థ మారుతి సుజుకి ఇండియా తన వినియోగదారులకు షాక్ ఇచ్చింది . ఆ కంపెనీ తన వివిధ మోడళ్ల ధరలను ఏప్రిల్ 8, 2025 నుండి పెంచబోతోంది. మారుతి సుజుకి తన కార్ల ధరను రూ.2,500 నుంచి రూ.62,000 వరకు పెంచబోతోంది. పెరుగుతున్న ఇన్‌పుట్ ఖర్చులు, నిర్వహణ ఖర్చులు, నియంత్రణ మార్పులు , ఫీచర్ చేర్పుల కారణంగా, కార్ కంపెనీలు వాహనాల ధరలను పెంచాల్సి వచ్చింది. దేశంలోని అతిపెద్ద కార్ల సంస్థ మారుతి కూడా తన వాహనాల ధరలను పెంచింది. మీరు మారుతి సుజుకి గ్రాండ్ విటారా కొనబోతున్నట్లయితే మరింత ఎక్కువగా డబ్బు చెల్లించాల్సి ఉంటుంది.భారతదేశంలో మారుతి సుజుకి కార్ల ధరలు 4% పెరిగాయి. గ్రాండ్ విటారా అతిపెద్ద ధరల పెరుగుదలను చూసింది. ఈ కారు ధర రూ.62,000 పెరిగింది. మారుతి సుజుకి 3 నెలల్లో మూడోసారి ధరలను పెంచింది. ఈ ఏడాది జనవరి, మార్చి నెలల్లో కంపెనీ కార్ల ధరలను 4% వరకు పెంచింది. ఇప్పుడు ఏప్రిల్‌లో కార్లు మరోసారి ఖరీదైనవిగా మారాయి. 3 నెలల్లో కార్ల ధరలు 12% పెరిగాయి. ధర గురించి మాట్లాడుకుంటే, ఢిల్లీలో గ్రాండ్ విటారా ఎక్స్‌షోరూమ్ ధర రూ. 11.19 లక్షల నుండి ప్రారంభమవుతుంది. గ్రాండ్ విటారా 26 సెప్టెంబర్ 2022న దేశంలో ప్రారంభించింది. దీనిలో ఇన్‌స్టాల్ చేసిన హైబ్రిడ్ టెక్నాలజీ దాని ప్లస్ పాయింట్. ఇది 1462 cc, 1490 cc రెండు ఇంజన్ ఎంపికలతో వస్తుంది. ఇవి 102bhp శక్తిని, 137Nm టార్క్‌ను ఉత్పత్తి చేస్తాయి. ఈ ఇంజన్లు 20.58, 27.97 kmpl వరకు మైలేజీని అందిస్తాయి.భద్రత కోసం, మారుతి గ్రాండ్ వితారాలో 6ఎయిర్‌బ్యాగ్‌లు, EBDతో కూడిన ABS, హిల్ హోల్డ్ అసిస్ట్, స్పీడ్ అలర్ట్, పార్కింగ్ సెన్సార్ , 360 డిగ్రీ కెమెరా వంటి ఫీచర్లు ఉన్నాయి. దీనితో పాటు, సౌకర్యవంతమైన ప్రయాణం కోసం, డిజిటల్ ఇన్స్ట్రుమెంట్ క్లస్టర్, ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్, వెంటిలేటెడ్ ఫ్రంట్ సీట్లు, వైర్‌లెస్ ఛార్జింగ్, సర్దుబాటు చేయగల డ్రైవర్ సీటు, కనెక్ట్ చేసిన కార్ టెక్నాలజీ వంటి ప్రామాణిక లక్షణాలు కారులో అందుబాటులో ఉంటాయి. ఇందులో 5 మంది ప్రయాణించవచ్చు.

### ఏ మోడల్స్ ఖరీదైనవి?

మారుతి సుజుకి కాంపాక్ట్ ఎస్‌యూవీ ఫ్రంట్‌ఎక్స్ ధరను రూ.2,500, డిజైర్ టూర్ ఎస్ ధరను రూ.3,000, ఎక్స్‌ఎల్6, ఎర్టిగా ధరను రూ.12,500 పెంచనున్నట్లు తెలిపింది. కంపెనీ తన కాంపాక్ట్ మోడల్ వ్యాగన్‌ఆర్ ధరను రూ.14,000, ఎకో వ్యాన్ ధరను రూ.22,500 పెంచాలని కూడా యోచిస్తోంది. దీనితో పాటు, ఏప్రిల్ 8 నుండి SUV గ్రాండ్ విటారా ధర రూ.62,000 పెరుగుతుందని మారుతి సుజుకి తెలిపింది. మారుతి సుజుకి దేశీయ మార్కెట్లో ఎంట్రీ లెవల్ ఆల్టో K10 నుండి ఇన్విక్టో వరకు మోడళ్లను విక్రయిస్తుంది.

విశ్వంభర V3 NEWS



# తక్కువ సినిమాలు చేయడానికి కారణమిదే: బొమ్మరిల్లు భాస్కర్



సిద్ధూ జొన్నలగడ్డ ప్రధాన పాత్రలో బొమ్మరిల్లు భాస్కర్ తెరకెక్కిస్తోన్న చిత్రం 'జాక్' . వైష్ణవి చైతన్య కథానాయిక. ఈ రొమాంటిక్ కామెడీ చిత్రం ఏప్రిల్ 10న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈనేపథ్యంలో మూవీ టీమ్ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించింది. ఈ విశేషాలు మీకోసం..

**జాక్ పాత్ర గురించి ఆడియన్స్‌కు చెప్పండి?**

**సిద్ధూ:** టిల్లును ఆదరించినట్లే జాక్‌ను కూడా ఆదరిస్తారనే నమ్మకం ఉంది. ఇందులో నా శైలిలో చాలా డైలాగులు చెప్పాను. టిల్లుని మర్చిపోతారని చెప్పలేను. కానీ.. జాక్ మాత్రం ఎప్పటికీ గుర్తుండిపోతాడు. కొన్ని సన్నివేశాలు హాలీవుడ్ రేంజ్‌లో ఉంటాయి.

**బేబీలో మీ పాత్ర బాగా కనెక్ట్ అయింది.. ఇందులో ఎలా ఉంటుంది?**

**వైష్ణవి:** ఆసక్తిగా ఉంటుంది. బేబీలో ఉన్నట్లు హీరోను ఏడిపించే పాత్ర కాదు.

**మీ సినిమాల్లో జీవితానికి సంబంధించిన ఓ లైన్ ఉంటుంది? ఇందులో కూడా ఏమైనా చెప్పారా?**

**భాస్కర్:** కచ్చితంగా ఉంటుంది. ఎంటర్‌టైన్‌మెంట్‌తో పాటు లైఫ్‌కు సంబంధించిన డైలాగులు కూడా ఉంటాయి. ఈ స్క్రిప్ట్‌లో సిద్ధూ కూడా భాగమయ్యారు.

**సిద్ధూతో వర్క్ చేయడం ఎలా అనిపించింది?**

**భాస్కర్:** ఆయనతో వర్క్ చేయడం ఏ దర్శకుడికైనా చాలా సులభం. త్వరగా అర్థం చేసుకుంటాడు. మల్టీ టాలెంటెడ్ హీరో.

**ట్రైలర్‌లో చూస్తే సినిమాలో అసభ్య పదాలు ఉన్నాయనిపి-స్తోంది.. ఉన్నాయా?**

**సిద్ధూ:** డైలాగులకు అవసరం కాబట్టి వాడాం. హీరోకు బాగా కోపం వచ్చినప్పుడు చెప్పే డైలాగుల్లో కొన్ని పదాలు వాడాం.

**ఈ సినిమాకు ముగ్గురు మ్యూజిక్ డైరెక్టర్స్‌తో ఎందుకు వర్క్ చేశారు?**

**భాస్కర్:** నాకు సంగీతం అంటే ఇష్టం. ప్రతి సినిమాకు సంగీత దర్శకుడిని మారుస్తాను. అందరితో చేయాలనిపిస్తుంది. అందుకే ఈ సినిమాకు ముగ్గురితో వర్క్ చేశాను.

**సిద్ధూతో వర్క్ చేయడానికి కష్టపడ్డారా?**

**వైష్ణవి:** జాక్‌లో అవకాశం రాగానే భయపడ్డాను. సిద్ధూ ఎనర్జీతో పోటీ పడడానికి చాలా కష్టపడ్డాను.

**ఫ్యామిలీతో కలిసి ఈ సినిమా చూడొచ్చా?**

**భాస్కర్:** ఒకటి, రెండు పదాలు మినహాయిస్తే పూర్తి వినోదాత్మక చిత్రమిది. ప్రతిఒక్కరిలో జాక్ ఉంటాడు. అందుకే ఇది అందరికీ కనెక్ట్ అవుతుంది.

**ఆరెంజ్ సినిమా సమయానికి ఇప్పటికీ సిద్ధూలో ఏమైనా మార్పులు వచ్చాయా?**

**భాస్కర్:** ఆయన టాలెంట్ 'ఆరెంజ్' సమయంలోనే అర్థమైంది. భవిష్యత్తులో ఇంకా ఉన్నత స్థానానికి వెళ్తాడు.

**ఇండస్ట్రీకి వచ్చి 20 ఏళ్లు అవుతోంది. చాలా తక్కువ సినిమాలు చేయ-డానికి కారణం?**

**భాస్కర్:** నేను రైటింగ్‌కు ఎక్కువ సమయం తీసుకుంటాను. అందుకే ఆలస్యం అవుతుంది.

**దీనికి సీక్వెల్ వస్తుందా?**

**భాస్కర్:** కంటెంట్ అయితే సిద్ధంగా ఉంది.

# మణిరత్నం ఆఫీస్‌కు మాధవన్..

## లోపలికి వెళ్లకుండా ఆపేసిన సెక్యూరిటీ!



వైవిధ్యమైన పాత్రలు, కథలతో అలరించే నటుడు మాధవన్. మణిరత్నం చిత్రం 'సఖి'తో వెండితెరకు పరి-చయమైన అనంతరం భిన్నమైన పాత్రలకే ఓటు వేస్తూ వచ్చారు. అలాంటి వాటిలో 'అయుత ఎళుతు'లో ఇన్బా శేఖర్ ఒకటి. తెలుగు, హిందీలో 'యువ'గా వచ్చిన ఈ మూవీ అప్ప-ట్లో ఒక ట్రెండ్ సెట్టర్‌గా నిలిచింది. అప్పటివరకూ లవర్‌బాయ్‌గా కనిపించిన మాధవన్ ఈ మూవీలో సరికొత్త అవతారం, ప్రతినాయకుడి ఛాయలున్న పాత్రలో కనిపించారు. తాజాగా 'యువ' వెనుక జరిగిన ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. సిద్ధార్థ్ నటించిన అర్జున్ పాత్ర కోసం తొలుత మాధవన్‌ను అనుకున్నారట. అయితే, అందుకు మ్యాడీ నో చెప్పారట. "మణిరత్నం కథ మొత్తం నాకు చెప్పారు. వెంటనే ఇన్బా పాత్ర చేస్తానని అన్నాను. ఆ పాత్రనే ఎందుకు ఎంచుకున్నావని అడిగితే, ఈ స్టోరీలో అదే బెస్ట్ రోల్ అని చెప్పా. మిగిలిన పాత్రలను ప్రేక్షకులు మర్చిపోతారని అన్నాను. నా అభిప్రాయంపై మణిరత్నం సంతృప్తి చెందలేదు. దీంతో కొంత సమయం ఇవ్వమని అడిగా. గుండు చే-యించుకున్నా. సన్‌స్క్రీన్ లేకుండా కొన్నిరోజులు గోల్ఫ్ ఆడా. దీంతో చర్మం రంగు తగ్గింది. సడెన్‌గా చూస్తే గుర్తు పట్టలేనంతగా మారిపోయా. ఆ తర్వాత మణిగారి ఆఫీస్‌కు వెళ్లా. గేటు వద్ద ఉన్న సెక్యూ-రిటీ నన్ను గుర్తుపట్టలేదు. దీంతో లోపలికి వెళ్లకుండా అడ్డుకున్నారు. 'మిమ్మల్ని కలవటానికి ఎవరో వచ్చారు' అని మణిగారికి చెప్పారు. ముందుగా చెప్పకుండా ఎవరో వచ్చారనుకుని ఆయన అసం-తృప్తి వ్యక్తం చేస్తూనే బయటకు వచ్చారు. దూరం నుంచి చూసి 'ఎవరీ వ్యక్తి' అన్న అనుమానంతో నావైపు రావడం మొదలు పెట్టారు. దగ్గరకు వచ్చేసరికి నవ్వటం మొదలు పెట్టగానే గుర్తు పట్టారు. 'ఏంటి ఇప్పుడు నన్ను తీసుకుంటారా' అని అడిగి, ఇన్బా పాత్ర గురించి పూర్తిగా చెప్పమని అడిగాను" అని మాధవన్ ఆనాటి రోజులను గుర్తు చేసుకున్నారు.

ఈ పాత్రను ఆకళింపు చేసుకోవడానికి నేషనల్ జియోగ్రాఫిక్ ఛానల్‌లో తాను చూసిన సన్నివేశమే స్ఫూర్తి అని మాధవన్ చెప్పారు. 'జింకను వేటడానికి సింహాల గుంపు పరిగెడుతూ, దూకుతూ వెళ్లి దాని గొంతు పట్టుకుని ముక్కలు చేస్తాయి. ఈ క్రమంలో సింహాలు ఎక్కడా కోపాన్ని ప్రదర్శించవు. ఎందుకంటే అది వాటికి ఆహారం మాత్రమే. ఇన్బా పాత్రలో మణి సర్ కోరుకున్నది అదే' అని మాధవన్ అన్నారు. 'గురు' తర్వాత కొన్నాళ్లు ఇద్దరూ కలిసి సినిమా చేయకూడదని అనుకున్నట్లు మాధవన్ తెలిపారు. మణిరత్నం ప్రోత్సాహమే తన సినిమాల విజయానికి కారణమని తెలిపారు.

# నటిగా రీఎంట్రీ ఇవ్వనున్న కేంద్ర మాజీ మంత్రి..?



రాజకీయాల్లోకి రాకముందు సినీ, సీరియల్ నటిగా ప్రేక్షకులకు వినోదాన్ని పంచారు కేంద్ర మాజీ మంత్రి స్మృతి ఇరానీ. రాజకీయాల్లోకి అడుగుపెట్టిన నాటి నుంచి ఆమె యాక్టింగ్‌కు దూరంగా ఉంటోన్న విషయం తెలిసిందే. తాజా సమాచారం ప్రకారం ఆమె తిరిగి నటిగా రాణించేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. త్వరలోనే ఆమె ఒక సిరీస్ కోసం వర్క్ చేయనున్నారంటూ ప్రచారం జరుగుతోంది. ఈ మేరకు జాతీయ మీడియాలో కథనాలు ప్రచురితమవుతున్నాయి.బుల్లితెర వేదికగా ప్రసారమైన పలు ధారావాహికల కోసం గతంలో స్మృతి ఇరానీ వర్క్ చేశారు. ఏక్తా కపూర్ రూపొందించిన 'క్యోంకీ సాస్ భీ కభీ బహు థీ' అనే సీరియల్ ఆమెకు నటిగా ఎంతగానో గుర్తింపు తెచ్చి పెట్టింది. 2000 నుంచి 2008 వరకూ ఈ ధారావాహిక విజయవంతంగా కొనసాగింది. ఇందులో స్మృతి.. తులసి అనే గృహిణి పాత్రలో నటించి ప్రేక్షకుల మనసు గెలుచుకున్నారు. కాగా, ఇప్పుడీ సీరియల్‌ను సిరీస్‌గా సిద్ధం చేయాలని ఏక్తా కపూర్ భావిస్తున్నారట. ఎక్కువ ఎపిసోడ్స్ లేకుండా పరిమితమైన ఎపిసోడ్స్‌తో దీనిని మరోసారి ప్రేక్షకులకు అందించాలని ఆమె ప్లాన్ చేస్తున్నారని కథనాలు వెలువడుతున్నాయి.సీరియల్‌లో ప్రధాన పాత్రలు పోషించిన స్మృతి ఇరానీ, అమర్ ఉపాధ్యాయ్‌నే సిరీస్ కోసం తీసుకోవాలనే ఆలోచనలో ఆమె ఉన్నట్లు.. ఈ విషయమై ఇప్పటికే వారిని సంప్రదించినట్లు ఆంగ్ల వెబ్‌సైట్స్‌లో వార్తలు వస్తున్నాయి. ఏక్తాకపూర్ కోరిక మేరకు మరోసారి కెమెరా ముందు యాక్టింగ్ చేసేందుకు స్మృతి అంగీకారం తెలిపారని.. తులసి పాత్ర కోసం ఆమె సన్నద్ధం అవుతున్నారనే ప్రచారం జోరందుకుంది. మీడియాలో వైరల్‌గా మారిన ఈ కథనాలపై ఏక్తా కపూర్ టీమ్ నుంచి ఎలాంటి స్పందన లేదు. మరోవైపు, స్మృతి ఇరానీ కూడా ఈ వార్తలపై స్పందించలేదు.

# చిన్నప్పటి లవ్‌స్టోరీలు గుర్తుకొచ్చాయి: రాజీవ్ కనకాల



హైదరాబాద్: రాజీవ్ కనకాల, ఝాన్సీ ప్రధాన పాత్రల్లో నటించిన వెబ్ సిరీస్ 'హోం టౌన్' . మనసుని హత్తుకునే కుటుంబ కథతో రూపొందిన ఈ సిరీస్‌కు శ్రీకాంత్ దర్శకత్వం వహించారు. ఆహా వేదికగా శుక్రవారం నుంచి ఇది స్ట్రీమింగ్ కానుంది. ఈ నేపథ్యంలోనే గురువారం మీడియా వాళ్ల కోసం ప్రత్యేకంగా సిరీస్‌ను ప్రదర్శించారు. ఈ సందర్భంగా రాజీవ్ కనకాల మాట్లాడారు. ఇది తప్పకుండా ప్రేక్షకులకు నచ్చుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. సిరీస్ చూసిన తర్వాత ప్రేక్షకులకు చిన్ననాటి రోజులు గుర్తుకు వస్తాయన్నారు.''మేము కూడా ఇప్పుడే ఈ సిరీస్‌ను పూర్తిగా చూశాం. కొన్ని ఎపిసోడ్స్ చూస్తుంటే 35 సంవత్సరాలు వెనక్కి వెళ్లిపోయాను. నా చిన్ననాటి లవ్‌స్టోరీలు, స్నేహితులతో చేసిన అల్లరి అన్నీ గుర్తుకువస్తున్నాయి. నటీనటులందరూ చక్కగా యాక్ట్ చేశారు. శ్రీకాంత్ దీనిని ఎంతో హృద్యంగా రూపొందించారు. మాతోపాటు సిరీస్ చూసిన వారి రియాక్షన్స్ చూసి ఆనందంగా అనిపించింది. సిరీస్‌ను రూపొందించడంలో నిర్మాత మాకెంతో సపోర్ట్‌గా నిలిచారు'' అని రాజీవ్ తెలిపారు.అనంతరం నిర్మాత నవీన్ మాట్లాడుతూ.. ''#90's తర్వాత సంస్థ నుంచి వస్తోన్న వెబ్ సిరీస్ ఇది. అందులో యాక్ట్ చేసిన ముగ్గురు పిల్లలు ఓవర్ నైట్‌లో స్టార్స్ అయ్యారు. అదే ఇప్పుడు రిపీట్ కావాలని కోరుకుంటున్నా. ఈ సిరీస్‌లో రాజీవ్ గారి పాత్ర.. మొదటి నుంచి లాస్ట్ వరకూ ఉంటుంది. ఆ సిరీస్‌కు ఎంతటి పాపులారిటీ వచ్చిందో ఈ సిరీస్‌కూ వస్తుందని భావిస్తున్నా'' అని అన్నారు.

# సీ ఫాంటసీ అడ్వెంచర్ 'కింగ్‌స్టన్': ఓటీటీ రిలీజ్ డేట్ ఫిక్స్




జీవీ ప్రకాశ్‌కుమార్ హీరోగా తెరకెక్కిన సీ ఫాంటసీ అడ్వెంచర్ మూవీ 'కింగ్‌స్టన్' . దివ్య భారతి హీరోయిన్. మార్చిలో థియేటర్లలో విడుదలైన ఈ సినిమా ఇప్పుడు ఓటీటీలోకి రానుంది. ఛానల్‌లోనూ సందడి చేయనుంది. ఏప్రిల్ 13 నుంచి 'జీ 5' లో స్ట్రీమింగ్ కానున్న ఈ సినిమా అదే రోజు 'జీ తమిళ్' ఛానల్‌లో ప్రసారం కానుంది. ఈ వివరాలను 'జీ 5' సంస్థ సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది.

ఇదీ కథ: తమిళనాడు సముద్ర తీర గ్రామంలోని తూవత్తూర్‌లో జరిగే కథ ఇది. 1982లో చోటుచేసుకున్న ఓ సంఘటన ఆ ఊరి స్థితిగతుల్నే మార్చేస్తుంది. మత్స్యకారులైన ఊరి ప్రజలు సముద్రంలోకి వెళితే చాలు.. శవాలై తిరిగొస్తుంటారు. అందుకు ఆత్మలే కారణమని ఆ ఊరంతా నమ్ముతుంది. దాంతో, సముద్రంలోకి వెళ్లడానికి ఎవరూ సాహసం చేయరు. తీరం మూసేయడంతో క్రమంగా ఊరి ప్రజలు ఉపాధిని కోల్పోతారు. ఇదే అదనుగా చేసుకున్న ఓ ముఠా తాము చేస్తున్న అసాంఘిక కార్యకలాపాల్లోకి.. ఉపాధి పేరుతో తూవత్తూర్ యువకుల్ని లాగుతుంది. కింగ్‌స్టన్ అలియాస్ కింగ్ (జీవీ ప్రకాశ్‌కుమార్) సహా కొద్దిమంది యువకులు అలా ఆ ముఠాలో చేరి పని చేస్తుంటారు. ఈ క్రమంలోనే ఓ యువకుడు ప్రాణాలు కోల్పోవడంతో ఆ ముఠా చేస్తున్న అక్రమ వ్యవహారాలు బయటికొస్తాయి. దాంతో, కింగ్‌స్టన్ ఆ ముఠాని ఎదిరించి తిరిగి ఊరికొస్తాడు. తన తాత వారించినా వినకుండా స్నేహితులతో కలిసి సముద్రంలోకి బయలుదేరతాడు. వెళ్లాక ఏం జరిగింది? కింగ్‌స్టన్ బృందాన్ని సముద్రంలోని ఆత్మలు ఏం చేశాయి? ఇంతకీ ఆ ఆత్మల కథేంటి? తదితర అంశాలతో దర్శకుడు కమల్ ప్రకాశ్ ఈ చిత్రాన్ని తెరకెక్కించారు.

# శ్రీలీల కెరీర్ ట్రాక్ తప్పడానికి కారణం అదేనా..?

శ్రీలీల కెరీర్‌కి సరైన గైడెన్స్ లేదా..? వరసగా సినిమాలు చేస్తే చాలు అనుకుంటున్నారా..? కథ విషయంలో అస్సలు పట్టించుకోవట్లేదా..? కాంబినేషన్ బాగుండి.. రెమ్యునరేషన్ ఇస్తే చాలా..?ఈ మధ్య కాలంలో శ్రీలీల ఓకే చేసిన సినిమాలు చూస్తే ఈ డౌట్స్ ఎవరికైనా వస్తాయి. అసలు ఎందుకు కథల విషయంలో శ్రీలీల అస్సలు కేర్ తీసుకోవట్లేదు..?

జంగానే ఈ పాట శ్రీలీల కెరీర్‌కు బాగా సూట్ అవుతుందిప్పుడు. ఆమె సినిమాలను చూసాక ఫ్యాన్స్ కూడా ఇదే అడుగుతున్నారు.. మీ కెరీర్‌కు వాట్స్ హ్యాపెనింగ్ అని..! అదేదో రెమ్యునరేషన్ కోసమే సినిమాలు చేస్తున్నారేమో అనిపిస్తుంది ఈ మధ్య శ్రీలీల కెరీర్ చూస్తుంటే..! భగవంత్ కేసరి మినహాయిస్తే.. ఒక్కటంటే ఒక్క సినిమాలోనూ ఇంపార్టెన్స్ ఉన్న పాత్ర చేయలేదు ఈ బ్యూటీ. శ్రీలీల సినిమాలో ఉన్నారంటే.. మూడు పాటలు.. అందులో డాన్స్ అన్నట్లు మారిపోయింది పరిస్థితి. కేవలం డాన్స్ కోసమే ఆమెను తీసుకుంటున్నారేమో అనిపిస్తుంది. స్కంద, ఆదికేశవ, ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్.. తాజాగా రాబిన్ హుడ్.. వీటిలో ఏ సినిమా కూడా శ్రీలీల కెరీర్‌కు ఉపయోగపడలేదు.పైగా ఎందుకిలాంటి రోల్స్ అనే క్వశ్చన్ కూడా వస్తుంది. చేసిన 8 సినిమాల్లో.. పెళ్లి సందడి, ధమాకా, భగవంత్ కేసరి మాత్రమే హిట్టు.. గుంటూరు కారం పర్లేదనిపించింది. మిగిలినవన్నీ ఫ్లాపే.గ్యాప్ తీసుకున్నా పర్లేదు గానీ మంచి సినిమాలు చేయమంటున్నారు ఫ్యాన్స్. ప్రస్తుతం తెలుగులో ఉస్తాద్, మాస్ జాతర, NC24, అఖిల్ 6 సినిమాలతో బిజీగా ఉన్నారు శ్రీలీల. శివకార్తికేయన్ హీరోగా సుధా కొంగర తెరకెక్కిస్తున్న పరాశక్తి. సినిమాతో తమిళంలోకి ఎంట్రీ ఇస్తున్నారు శ్రీలీల. ఈ సినిమాపై అంచనాలు బాగానే ఉన్నాయి. అలాగే హిందీలో కార్తిక్ ఆర్యన్ సినిమాలో నటిస్తున్నారు. ఈ రెండు సినిమాలు హిట్టైతే.. శ్రీలీల పక్క ఇండస్ట్రీల్లోనూ పాగా వేయడం ఖాయం. కానీ ఇప్పటికైనా కథల విషయంలో కేర్ తీసుకుంటేనే.. కెరీర్ గాడిన పడుతుంది.

# గృహ హింస కేసులో హైకోర్టును ఆశ్రయించిన హన్సిక



తనపై నమోదైన గృహ హింస కేసును కొట్టివేయాలంటూ నటి హన్సిక బాంబే హైకోర్టును ఆశ్రయించారు. క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. సోదరుడి భార్య ఫిర్యాదుతో హన్సికతో సహా ఆమె తల్లిపై గతంలో కేసు నమోదైన సంగతి తెలిసిందే. జస్టిస్ సారంగ్ కోత్వాల్, జస్టిస్ ఎస్.ఎం. మోదక్‌లతో కూడిన ధర్మాసనం హన్సిక సోదరుడి భార్యకు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను జులై 3కు వాయిదా వేసింది. హన్సిక సోదరుడు ప్రశాంత్ మోత్వానీ.. టీవీ నటి ముస్కాన్ జేమ్స్‌ను 2020లో వివాహం చేసుకున్నారు. కొన్ని కారణాల వల్ల 2022లో విడిపోవాలని నిర్ణయించుకున్నారు. అదే సమయంలో హన్సిక సహా సోదరుడు ప్రశాంత్, తల్లి జ్యోతిలపై ముస్కాన్ గృహ హింస చట్టం కింద ఫిర్యాదు చేయడంతో కేసు నమోదైంది. ఈ క్రమంలో 2025 ఫిబ్రవరిలో హన్సిక, జ్యోతిలకు ముంబయి సెషన్స్ కోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. తమపై నమోదైన కేసును కొట్టివేయాలని కోరుతూ హన్సిక, ఆమె తల్లి బాంబే హైకోర్టును ఆశ్రయించారు.

# ఉదయాన్నే ఖాళీ కడుపుతో మునగాకు నీరు తాగండి..

ఊహించని ప్రయోజనాలు పొందండి!



ఆయుర్వేదంలో మునగను సూపర్ ఫుడ్‌గా పిలుస్తారు.. ఎందుకంటే శరీరానికి అవసరమైన అన్ని పోషకవిలువలు ఇందులో పుష్కలంగా లభిస్తాయి. మునగ చెట్ల ఆకులు, కాయలు, పూలు, మరియు వేర్లు ఇలా అన్ని భాగాలూ ఉపయోగకారమే. వీటిలో శరీరానికి ఎంతో అవసరమైన విటమిన్స్ ఏ, సి, ఈ, తోపాటు పొటాషియం, కాల్షియం పుష్కలంగా ఉంటాయి. కాల్షియం ఎముకల దృఢత్వానికి అత్యంత కీలకం. అయితే, ఉదయాన్నే ఖాళీ కడుపుతో మునగాకు నీటిని తీసుకోవటం వల్ల కలిగే మరిన్ని ఆరోగ్య ప్రయోజనాలేంటో ఇక్కడ తెలుసుకుందాం..

మునగాకు పోషకాల ఖజానగా పిలుస్తారు. మునగ ఆకులకి ఆయుర్వేదంలో కూడా ప్రత్యేక స్థానం ఉంది. ఆయుర్వేదంలో చెప్పిన విధంగా వాత, కఫ, పీత వంటి రోగాలను నయం చెయ్యగల లక్షణం మునగ ఆకులకు ఉంది. పరగడుపున మునగ ఆకుల నీటిని తాగడం వలన, శరీరంలో ఉండే మలినాలు శుభ్రం చేస్తుంది. అంతే కాకుండా రక్తంలో చెక్కర స్థాయిని నియంత్రణలో ఉంచడంలోనూ తోడ్పడుతుంది. దీనితో పాటు శరీరానికి అవసరమైన శక్తిని కూడా అందుతుంది.మునగాకులో యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండటంతో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. మునగాకు రసం శరీరంలో కొవ్వును కరిగించి, బరువు తగ్గడంలో సహాయపడుతుంది. ఫైబర్ అధికంగా ఉండటం వల్ల జీర్ణ వ్యవస్థకు మేలు చేస్తుంది.మునగలోని గుణాలు దీర్ఘకాలిక వ్యాధులైన గుండె, మధుమేహాన్ని నియంత్రించడంలో తోడ్పడతాయి. మునగ ఆకుల నీటిని ప్రతిరోజు తాగడం వల్ల ఇలాంటి వ్యాధులు దరి చేరకుండా కాపాడుతుంది. కీళ్లనొప్పులతో బాధపడేవారు మునగాకుల నీటిని తీసుకోవడం వల్ల శరీరంలో ఇంఫ్లమేషన్ తగ్గి, కీళ్ల నొప్పులు దూరమవుతాయి.ప్రతి రోజూ ఉదయం పరగడుపున మునగాకు నీటిని తాగడం వల్ల శరీరంలో రోగ నిరోధక శక్తి అనేది పెరుగుతుంది. విటమిన్ సి తెల్ల రక్త కణాల ఉత్పత్తిని పెంచుతుంది. రోగ నిరోధక వ్యవస్థను బల పరుస్తుంది. దీంతో పలు రకాల ఇన్ఫెక్షన్లు, రోగాలతో పోరాడే శక్తి లభిస్తుంది. డయాబెటిస్ రోగులకు మునగాకు రసం చాలా ప్రయోజనకరం. శరీరంలోని విష తత్వాలను తొలగించడానికి మునగాకు రసం సహాయపడుతుంది. ఉదయాన్నే మునగాకు రసం తాగడం ద్వారా ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. అయితే మితంగా తీసుకోవడం మంచిది.

రిపోర్టర్లు కావలెను
V3 NEWS "విశ్వంభర" తెలుగు దిన పత్రిక VISHVAMBHARA TV
ప్రముఖ టీవీ ఛానల్స్, తెలుగు దినపత్రికల్లో
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లాలు, మండలాల వారిగా
రిపోర్టర్లు, కెమెరామెన్స్, సబ్-ఎడిటర్లు, కెమెరామెన్స్,
PCR ఆపరేటర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్
పని చేయుటకు అనుభవం, ఆసక్తి గలవారు కావలెను.
సంప్రదించవలసిన చిరునామా
ఫ్లాట్ నెం. 204, 2వ అంతస్తు, బాదం కాంప్లెక్స్,
మెట్రో పిల్లర్ నెం. 1560 ఎదురుగా, చైతన్యపురి × రోడ్స్,
దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్ - 500 060. తెలంగాణ.
సెల్: 9441222429, 8885402108

Edited, Printed, Published & Owned by Dr. KACHAM SATYANARAYANA. Printed at DVM Multi Colour Offset Printers, Dilsukhnagar, Hyderabad - 500060. Telangana. Published at #204, 2nd Floor, Badam Complex, Opp. Metro Pillar No. 1560, Chaitanyapuri X Road, Hyderabad - 500060. Telangana.EDITOR: Dr. KACHAM SATYANARAYANA. Cell: 9441222429 | Email: vishwambhara.daily@gmail.com